RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 20.01.2024 | సంపుటి : 10 సంచిక : 190 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఆంగ్లమే ప్రామాణికం అనుకోవడం అజ్ఞానమే.. ఇ+

'అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు.. సకిలించు ఆంధ్రుడా! చావ వెందుకురా!?' అన్నారు మహాకవి కాళోజీ. అన్ని భాషలూ నేర్చుకో కానీ మాతృభాషను మాత్రం మరవద్దని హితవు పలికారాయన. మాతృభాష రాకపోతేనే నేరమని ఉద్ఘాటించారు. భాష కేవలం భావ వ్యక్తీకరణ కోసమే..! ఆంగ్ల భాష రానంత మాత్రాన ఉన్నత పదవులకు అర్హులు కాదన్నట్టు, పుట్టిన గడ్డ ఔన్నత్యమే తరిగిపోతున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి విషయంలో ఇంగితజ్ఞానం లేనోళ్లే రాద్ధాంతానికి దిగుతున్నారు. ప్రపంచంలో ఎంతోమంది దేశాధినేతలకు ఆంగ్లం రాదన్న కనీస విషయాన్ని గుర్తెరగ'నోళ్లే' కుప్పిగంతలకు పాల్పడుతున్నారు. ప్రధాని మోడీతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి పదవుల్లో ఉన్న ఎంతోమంది విదేశీ భాష మాట్లాడలేరనే విచక్షణను మరిచి వెగటు పోస్టులు పెడుతూ వికటాట్టహాసం పొందుతున్నారు. వారి వెకిలి పోస్టులకు మద్దతు కాదు కదా.. అసలు ఆంగ్లమే ప్రామాణికం అనుకుంటున్నవారు అజ్ఞానులేనన్న చర్చ ఊపందుకుంది.

రష్యా, చైనా, జపాన్, ఫ్రాన్స్ అధినేతలకు కూడా ఆంగ్లము రాదు

ప్రధాని మోడీ, అమిత్‌షాలకూ అంతంత మాత్రమే..

ఇంగితం లేనోళ్లే సీఎం రేవంత్‌రెడ్డి ఇంగ్లీష్‌పై రాద్ధాంతం

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) :

చైనా, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాలు వారివారి మాతృభాషలోనే విద్యాబోధన చేస్తున్నప్పటికీ ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఆ దేశాలు ఎదిగాయి. అభివృద్ధిల్లో ఎన్నో రేట్లు ముందుంటున్నాయి. రష్యా అధ్యక్షుడు, జపాన్ ప్రధాని, చైనా అధ్యక్షుడు కూడా విదేశీ పర్యటనల్లో ఇంగ్లీషులో మాట్లాడరు. అయినప్పటికీ ప్రపంచాన్ని శాసించే స్థాయిలో వాళ్ల నాయకత్వ పటిమ కొనసాగుతోంది. ఆంగ్ల వాక్చాతుర్యం ఉన్నవారే దేశాధినేతలు అయిపోతే ఇప్పటికే కేవీ పాల్ ఎప్పుడో పీఎం, సీఎం అయ్యేవారని పలువురిలో చర్చ మొదలైంది. ఎన్నో అంతర్జాతీయ సదస్సుల్లో కూడా వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు తమ మాతృభాషలోనే సంబోధి స్తున్నారు. వాటిని అనువాదకులు తర్జుమా చేసి వినిపిస్తున్నారు.

దావోస్‌లో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఓ వార్తా ఛానెల్‌తో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

మారుమూల పల్లె నుంచి మెట్రో నగరాల్లో పుట్టిపెరిగిన వారు కూడా ఆంగ్లంలో మాట్లాడలేకపోయినా అంతర్జాతీయ సదస్సులూ, సభలూ అనువాద విధానంలో విజయవంతం అవుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు సందర్భంగా మాట్లాడిన తీరుపై మాత్రం కొందరు సోషల్ మీడియాలో దాడిపెంచడం జుగుప్సాకరంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ గతంలో పలు వేదికలపై మాట్లాడిన ఇంగ్లీష్ వీడియోలతో పోలుస్తూ పోస్టులు పెడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ట దిగజారిందని మరికొందరు గగ్గోలు పెడుతున్న పరిస్థితి మాతృభాషా ప్రేమికులను, మేధావులను విస్మయానికి గురిచేస్తోంది. ఇంగ్లీష్ రాకపోతే ఇక అంతేనన్న భావనను తీసుకొస్తుండటం ఒకరకమైన ఆందోళనకూ దారితీస్తోంది.

మిగతా 2లో..

మూసీ ప్రక్షాళనపై సర్కారు దృష్టి

లండన్ థేమ్స్ తరహాలో ఆధునికీకరణ

థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటి

హైదరాబాద్,జనవరి19(జనంసాక్షి): మూసీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగనుంది. లండన్ లోని థేమ్స్ నదిని తలపించేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు శుక్రవారం థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో లండన్ లో ఆయన సమావేశమయ్యారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో థేమ్స్ నది పరిరక్షణ, అభివృద్ధిలో ఏర్పడ్డ హార్డిల్స్‌పై అడిగి తెలుసుకున్నారు. దావోస్ నుంచి లండన్ చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పర్యటించారు. మూసీ నదిపై హైదరాబాదు నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానా పూల్ అత్యంత పురాతనమైనది. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశస్తుడైన ఇబ్రహీం కుతుబ్ షా 1578 లో నిర్మించాడు. ఈ వంతెన ఇప్పటికీ వాడుకలో ఉంది. నయా పూల్ వంతెన హైకోర్టు సమీపంలో అప్జల్ గంజ్ వద్ద ఉంది. ఇవికాక దబీర్‌పూరా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్

మిగతా 2లో..

ఎన్నికల వేళ..

ఎస్సీ వర్గీకరణపై ఆశలు

ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు

కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వం

కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,జనవరి19(జనంసాక్షి): ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీకి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా నేతృత్వం వహిస్తారు. కమిటీలో ఐదుగురు సభ్యులు ఉంటారు. హోం, న్యాయ, గిరిజ, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులు సభ్యులుగా వ్యవహరిస్తారు. వర్గీకరణపై ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలోనే సుప్రీంకోర్టు అంగీకరించిన సంగతి తెలిసిందే. కమిటీ ఈ నెల 22న

మిగతా 2లో..

ఒకే దేశం.. ఒకే ఎన్నిక కుదరదు

- రాజ్యాంగ మౌళిక సూత్రాలకు వ్యతిరేకం
- కమిటీని రద్దు చేయండి : కాంగ్రెస్

దిల్లీ(జనంసాక్షి): 'ఒకే దేశం– ఒకే ఎన్నిక ఆలోచనను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, సమాఖ్య హామీలకు ఇది విరుద్ధంగా ఉందని పేర్కొంది. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈమేరకు లేఖ రాశారు. దేశంలో పటిష్ఠమైన ప్రజాస్వామ్యాన్ని కొనసాగించాలంటే.. ఈ ఆలోచనను విరమించుకోవాలన్నారు. దీనికోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీని రద్దు చేయాలని కోరా రు."రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా.. కమిటీ ఛైర్మన్ తన

మిగతా 2లో..

ప్రాజెక్టుల పేరుతో.. భ్రమలు కల్పించారు

రీడిజైన్‌లపేరుతో సాగునీటి శాఖను ధ్వంసం చేశారు

సీతారామలోనూ భారీ కుంభకోణం

అంచనాలు పెంచి మోసం చేశారు

ఒక్క ఎకరాకూ నీళ్లివ్వని దుస్థితి

రాష్ట్ర ప్రాజెక్టులపై మంత్రుల సమీక్ష

హైదరాబాద్,జనవరి19((జనంసాక్షి): సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిని ఇచ్చే ప్రాజెక్టులను వదిలి కాళేశ్వరంతో వృధా చేశారని అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి పారుదల ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు భట్టీ విక్రమార్క, పొగులేటీ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణానికి పాల్పడినట్లు చెప్పారు. స్వతంత్ర భారతంలో ఇంత పెద్ద తప్పిదం ఎప్పుడూ జరగలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ఖర్చు భారీగా పెంచారని తెలిపారు. 2014 లో మరో 14వందల కోట్లు ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజెక్టు పదేళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. 7వేల ఐదు వందల కోట్ల రూపాయలు అదనంగా కర్చు చేశారని తెలిపారు. 3లక్షలకు పైగా ఆయకట్టుకు నీళ్ళు అప్పుడే వచ్చేదని...కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు మొత్తం 18వేల కోట్లకు అంచనా వ్యయాన్ని పెంచారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే నీళ్ల కోసమని.. కానీ, గత

మిగతా 2లో..



నిద్రాణ స్థితిలోనూ విక్రమ్ సేవలు

'లొకేషన్ మార్కర్'గా ల్యాండర్

బెంగళూరు(జనంసాక్షి): జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టి.. సరికొత్త చరిత్ర సృష్టించిన భారత్.. ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోంది. నిర్దేశించిన లక్ష్యాలకు మించి పని చేసిన చంద్రయాన్–3 లోని విక్రమ్ ల్యాండర్ నిద్రాణ స్థితిలోనూ సేవలందిస్తున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తాజాగా వెల్లడించింది. ల్యాండర్‌లోని 'ది లేజర్ రెస్ట్రో రిఫ్లెక్టర్ ఎరే' (ఎల్ఆర్ఏ) పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంపై 'లొకేషన్ మార్కర్'గా పని చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది.

మిగతా 2లో..

హామీలు అమలు చేయాల్సిందే

- వదిలేది లేదు: కేటీఆర్
- తెలంగాణ గుల్ల అంటూ అబద్దాలు ప్రచారం
- శ్వేతపత్రాలకు ధీటుగా స్వేదపత్రాలు ఇచ్చాం
- కేసీఆర్ వుండివుంటే అదానీ వచ్చేవారా
- పాలమూరుకు జాతీయహోదా సాధించలేకపోయారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శలు

హైదరాబాద్,జనవరి19(జనంసాక్షి): తెలంగాణ గుల్ల అయ్యిందని గవర్నర్ తమిళిసైతో అబద్దాలు చెప్పించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందుకే రాష్ట్ర అభివృద్ధిపై గణాంకాలు, ఆధారాలతో స్వేదపత్రం విడదల చేశామన్నారు. శుక్రవారం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారని, రుణాలు వసూలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారని దుయ్యబట్టారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామన్నారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు జాతీయ హోదా రాదని స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేదాకా విడిచి పెట్టేదేలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్–బిజెపి నాయకుల అసలు రంగు బయట పడుతోందని కెటిఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని తిడితే సిఎం రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని ఆయన చురకలంటించారు. కెసిఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

ఆదివారంలోగా లొంగిపోండి

బిల్కిస్ బానో కేసు దోషులకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జనవరి19(జనంసాక్షి): తమకు లొంగిపోవడానికి మరింత సమయం కావాలంటూ పిటిషన్లు వేసిన బిల్కిస్ బానో కేసు దోషులకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. వారి పిటిషన్లను తిరస్కరిస్తూ.. ఆదివారం నాటికి వాళ్లంతా జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు శుక్రవారం తీర్పునిచ్చింది. ఫ్యామిలీ వెడ్డింగ్స్‌కు హాజరు కావడం దగ్గర నుంచి పంట కాలం వరకు.. తమకు కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, కాబట్టి లొంగిపోయేందుకు సమయం ఇవ్వాలని కోరుతూ దోషులు వేసిన పిటిషన్లు విచారణకు అర్హత లేనివని సుప్రీం ధర్మాసనం

మిగతా 2లో..

ఆదివాసీలంటే ప్రధానికి చిన్నచూపు: రాహుల్

గువాహటి(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆ పార్టీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర అస్సాంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ భాజపా సర్కారుపై విమర్శలు గుప్పించారు. ఆదివాసీలను అడవులకే పరిమితం చేయాలని భాజపా

మిగతా 10లో..

చిన్నతనంలో నాకూ సొంతింటి కల ఉండేది

ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగం

షోలాపూర్(జనంసాక్షి): చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఓ ఇల్లు కావాలని ఆలోచించా..కానీ అవకాశం రాలేదు... అంటూ ప్రధాని మోడీ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

మిగతా 10లో..

ప్రాజెక్టుల పేరుతో భ్రమలు కల్పించారు

బీఆర్ఎస్ సర్కార్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా.. అక్కరకు రానీ కాళేశ్వరాన్ని కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టుపేరు చెప్పి రూ.18 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారని.. కొత్త ఆయకట్టు కింద ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. సీతమ్మ బ్యారేజీకి నీటిని అందించేందుకు రూ.3వేలకు కోట్లకు పైగా ప్రాజెక్టు ఖర్చు అంచనా వేశారని... కానీ ఖర్చు చేసింది మాత్రం రూ.4వేల కోట్లే అని తెలిపారు . రీడిజైన్ పేరుతో ఒక్క ఎకరానికి నీరు అందివ్వలేదన్నారు. మొదటి మూడు సంవత్సరాల్లో సంవత్సరానికి 500 కోట్లు ఖర్చు చేస్తే వేల ఎకరాలకు నీరు వచ్చేదని..కానీ కేసీఆర్ ప్రభుత్వం అలా చేయలదని మంత్రి భట్టి చెప్పారు.

హామీలు అమలు చేయాల్సిందే

మన బలం, మన గళం, గులాబీ జెండా పార్లమెంట్‌లో ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన ఈ రోజు జరగనుంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాలు సిద్దిపేట, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, దుబ్బాక, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతో సమీక్షించారు. ఆరు అసెంబ్లీ సీట్లలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. పార్టీ అభ్యర్థుల విజయంలో మాజీమంత్రి హరీశ్ రావు కీలకపాత్ర పోషించారు.దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. దీంతో మెదక్ లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మెదక్ లోక్ సభ సీటును గెలుచుకుంటామని బీఆర్ఎస్ పార్టీ ధీమాతో ఉంది. పార్లమెంట్ పరిధిలో ఆరు అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు విజయం సాధించారని చెబుతుంది. మెదక్ లోక్ సభ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కేసీఆర్ బరిలోకి దిగకుంటే టికెట్ కోసం నేతలు ప్రయత్నిస్తున్నారు. వంటేరు ప్రతాప్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, శివకుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. సమీక్షలో మాజీమంత్రి హరీశ్ రావు, పార్టీ జనరల్ సెక్రటరీ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

నిద్రాణ స్థితిలోనూ విక్రమ్ సేవలు

ఎల్ఆర్ఏ నుంచి గతేడాది డిసెంబర్ 12న అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కి చెందిన లూనార్ రికనైసెన్స్ ఆర్బిటర్ (ఎల్ఆర్ఓ) సంకేతాలను గుర్తించినట్లు ఇస్రో పేర్కొంది.అంతర్జాతీయ సహకార ఒప్పందంలో భాగంగా నాసాకి చెందిన ఎల్ఆర్ఏను విక్రమ్ ల్యాండర్‌లో పొందుపరిచారు. ఇందులో అర్ధగోళాకార ఆకృతిలో 8 కార్నర్ క్యూబ్ రిఫ్లెక్టర్లు ఉంటాయి. ఏదైనా అంతరిక్ష నౌక ద్వారా విడుదలైన లేజర్ కిరణాలను రిఫ్లెక్ట్ చేయడం ద్వారా ఉనికిని తెలియజేసేందుకు ఇవి సహకరిస్తాయి. దీని బరువు 20 గ్రాములు. దశాబ్దాల పాటు సేవలు అందించేలా దీనిని రూపొందించారు.చంద్ర యాన్-3 ప్రాజెక్టులో భాగంగా ఇస్రో రూపొందించిన విక్రమ్ ల్యాండర్ ఆగస్టు 23, 2023న చంద్రుడి దక్షిణధ్రువంపై విజయవంతంగా దిగిన సంగతి తెలిసిందే. ప్రజ్ఞాన్ రోవర్‌తో కలిసి 14 రోజుల పాటు విస్తృత పరిశోధనలు చేసిన విక్రమ్.. కీలక సమాచారాన్ని భూమికి చేరవేసింది. అంతరిక్ష రంగంలో ప్రబల శక్తులుగా పేరున్న అమెరికా, రష్యా, చైనా సైతం అసాధ్యమని భావించిన దాన్ని సుసాధ్యం చేసి చూపించింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా అవతరించింది.

ఒకే దేశం.. ఒకే ఎన్నిక కుదరదు

వ్యక్తిత్వాన్ని, మాజీ రాష్ట్రపతి కార్యాలయాన్ని దుర్వినియోగం చేసేందుకు కేంద్రాన్ని అనుమతించవద్దు. పార్టీ, దేశ ప్రజల తరపున ఈమేరకు అభ్యర్థిస్తున్నా" అని ఖర్గే పేర్కొన్నారు. ఏకకాలంలో ఎన్నికల వంటి అప్రజాస్వామిక ఆలోచనల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించకుండా.. వారి ఆదేశాన్ని గౌరవించేలా ప్రభుత్వం, పార్లమెంట్, ఎన్నికల సంఘం కలిసి పని చేయాలన్నారు. మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ సైతం ఇటీవల 'జమిలి' భావనతో ఏకీభవించడం లేదని స్పష్టం చేసింది.'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై అధ్యయనం కోసం గతేడాది సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటినుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించింది. ఈ అంశంపై మాజీ ఎన్నికల ప్రధానాధికారులు, హైకోర్టుల మాజీ చీఫ్ జస్టిస్‌లతో కమిటీ ఛైర్మన్ రామ్‌నాథ్ కోవింద్ తాజాగా చర్చలు ప్రారంభించారు

రష్యా, చైనా నౌకలపై దాడులు చేయం:హౌతీ రెబల్స్

జనంసాక్షి:ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతల వేళ హౌతీ రెబల్స్ కీలక ప్రకటన చేశారు. చైనా, రష్యాకు చెందిన వాణిజ్య నౌకలపై దాడులు చేయబోమని, అవి సురక్షితంగా ప్రయాణించేందుకు సహకరిస్తామని వెల్లడించారు .గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ కొద్ది రోజులుగా ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వీటికి ప్రతిగా అమెరికా, బ్రిటన్ దళాలు యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై విరుచుకుపడ్డాయి."రష్యా, చైనా సహా ఇజ్రాయెల్‌తో సంబంధం లేని వాణిజ్య నౌకలపై దాడులు చేయం. ఎర్ర సముద్రంలో వారి నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చు. మా ఆదేశాలను నిర్లక్ష్యం చేసిన వారినే టార్గెట్ చేస్తాం. సాధారణ నౌకలను దెబ్బతీయాలన్నది మా ఉద్దేశం కాదు. గాజాలో మారణహోమాన్ని ఆపేందుకు ఆర్థికంగా ఇజ్రాయెల్‌ను కుంగదీయడమే మా అంతిమ లక్ష్యం" అని హౌతీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అల్-బుఖైతీ వెల్లడించారు.

ఆంగ్లమే ప్రామాణికం అనుకోవడం అజ్ఞానమే..!!

ప్రధాని మోడీకి విదేశీ భాష వచ్చునా?

గుజరాత్‌లో పుట్టిపెరిగిన ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాల పర్యటనకు వెళ్లిన సందర్భంగా ఏ భాష మాట్లాడుతున్నారు? హిందీలో మినహా ఆయన ఆంగ్ల భాష మాట్లాడలేరు. అలాగని ప్రధానమంత్రికి ఆయన అర్హుడు కాదనే విమర్శలు ఎక్కడా ఎవరూ వ్యక్తం చేయలేదు. విధానపరమైన, ప్రజావ్యతిరేక అంశాలపై మాత్రమే ప్రతిపక్ష పార్టీలు ఆయనను నిలదీస్తుండటం చూస్తున్నాం.. కానీ మరీ దిగజారిపోయి భాష రాదనే హేళనకు ఏనాడూ పాల్పడలేదు. 200 పైచిలుకు దేశాలున్న ఈ ప్రపంచంలో ఎంతోమంది దేశాధిపతులు ఇంగ్లీష్‌లో ప్రసంగించలేరు. ఎన్నో వేదికలపై తమ మాతృభాషలోనే చెప్పాలనుకున్నది చెప్పేస్తున్నారు. దానిని అనువాదం చేసి, అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారు. గతేడాది ఆంగ్లం మీద వ్యామోహం తగ్గించాలనే ఉద్దేశంతో ఇటలీ ప్రభుత్వం కూడా కొత్త బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ప్రభుత్వ పదవుల్లో ఉన్న ఎవరైనా ఇటాలియన్ భాషనే వాడాలని, మాట్లాడేటప్పుడు, రాసేటప్పుడు ఆంగ్లం, ఇతర ఏ భాషనైనా ఉపయోగిస్తే 4 లక్షల నుంచి 82 లక్షల వరకు జరిమానా విధిస్తామని ప్రకటించింది. ఆ దేశ ప్రధాని కూడా మద్దతునివ్వడం మాతృభాష పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేసింది. మరి ఆంగ్లంలో మాట్లాడితేనే దేశాలు, రాష్ట్రాల ప్రాముఖ్యత పెరుగుతుందని భావిస్తుండటం ట్రోలర్ల అవివేకమే అవుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు మీడియంతో పాటు ఇతర రాష్ట్రాల్లో తమ భాషలో చదువుకున్న ఎంతోమంది విద్యావంతులు నేడు అంతర్జాతీయ వేదికలపై రాణిస్తున్న విషయాన్ని గుర్తెరగాలని సూచిస్తున్నారు.

సీఎంకు మద్దతుగా నెటిజన్లు

రాష్ట్రంలోనే ప్రముఖంగా పేరొందిన నారాయణ విద్యా సంస్థల చైర్మన్ ఇంగ్లీషు ప్రసంగించడంలో చాలా వీక్. కానీ ఆయన స్కూల్స్‌లో పనిచేసే మార్కెటింగ్ సిబ్బంది, రిసెప్షనిస్టులూ ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడతారు. అందంగా కనిపించడం, ఇంగ్లీషు బాగా మాట్లాడడమే గొప్పయితే ఆంగ్ల న్యూస్ చానెళ్ల యాంకర్లు, స్టార్ హోటల్స్ రిసెప్షనిస్టులు, ఎయిర్ హోస్టెస్‌లు సీఎంలో, పీఎంలో, కనీసం మంత్రులైనా అయ్యుండాలి. మారు మూల పల్లెలో జన్మించిన సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం కిందిస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. విదేశాలతో పనిలేకుండా పుట్టిపెరిగిన గడ్డపైనే వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏ పార్టీలో ఉన్నా యువతలో, పార్టీ కార్యకర్తల్లో క్రేజ్ పెంచుకున్నారు. ప్రజల ఆమోదమూ ఆయనకు సంపూర్ణంగా లభించింది. యువ నేతగా ఉన్న రేవంత్‌రెడ్డి 'ప్రజాపాలన'లో ముందుకు సాగడమే తరువాయి. కాలం గడుస్తున్న కొద్దీ సర్కారు నిర్ణయాలపై సమీక్షలు అనివార్యమే. అయితే, దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఎలాంటి బెరుకూలేకుండా ప్రసంగించడం, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడం విశేషం. ఈ నేపథ్యంలో ఆయన ఆంగ్ల భాషపై ప్రతిపక్షాలు చేస్తున్న ట్రోల్‌లను మేధావులు, విశ్లేషకులు సైతం తప్పుబడుతున్నారు. ఆంగ్ల భాష చుట్టూ చర్చ పెడుతున్నవారిని తిప్పికొడుతూ రేవంత్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. భాషే ప్రధానం కాదు, భావాన్ని వ్యక్తీకరించడమూ ముఖ్యమేనని నొక్కివక్కాణిస్తున్నారు.

మూసీ ప్రక్షాళనపై సర్కారు దృష్టి

వద్ద కూడా వంతెనలు ఉన్నాయి. హైదరాబాదు నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను నాలాల్లో వదలడం, గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలో మురికినీరును మూసీనదిలోకి వదలడంతో మూసీ ఒక మురికి కాలువగా మారింది. ప్రతిరోజూ జంటనగరాల నుంచి వెలువడుతున్న 350 మిలియన్ లీటర్ల మురికినీరు, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు నదిలో కలుస్తున్నవని అంచనా. లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో మూసీ నదిని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయడం ద్వారా నగర సుందరీకరణతో పాటు కాలుష్యం కోరల నుంచి హైదరాబాద్ ను బయట పడేయొచ్చని భావిస్తుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాము మూసీ అభివృద్ధి కోసం సహకరిస్తామని వారు తెలిపారు. ఇదిలావుంటే దావోస్ పర్యటనతో పెట్టుబడులను ఆకర్షించడంలో సిఎం రేవంత్ విజయం సాధించారు. పెట్టుబడులను ఆకర్షించటంలో తెలంగాణ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దేశంలోనే మొట్టమొదటి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ వేదికపై ప్రత్యేకతను చాటుకుంది. దావోస్ లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ భారీగా పెట్టుబడులకు తమ ఆసక్తి ప్రదర్శించాయి. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా తెలంగాణకు భారీ పెట్టుబడుల వరద వెల్లువెత్తింది. దాదాపు రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దావోస్ లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వేదికగా 2020లో రూ.500 కోట్లు, 2022 లో రూ.4,200 కోట్లు, 2023లో రూ.21వేల కోట్ల పెట్టుబడులు రాగా.. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల వ్యవధిలోనే అంతకు రెట్టించిన పెట్టుబడులు (దాదాపు రూ.40 వేల కోట్లు) రాష్ట్రానికి తరలివచ్చాయి. వీటితో 35 వేలకు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. టాటా గ్రూప్, అదానీ, జిందాల్, గోడి ఇండియా, వెబ్ వెర్క్స్, ఆరాజెన్ లైఫ్ సైన్సెస్, గోద్రెజ్ ఇండియా, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, ఊబర్, క్యూ సెంట్రియో, ఓ9 సొల్యూషన్స్ లాంటి దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణలో వివిధ రంగాల్లో తమ ప్రాజెక్టుల స్థాపన, విస్తరణకు ముందుకు వచ్చాయి.

ఎన్నికల వేళ.. ఎస్సీ వర్గీకరణపై ఆశలు

తొలిసారిగా భేటీ కానుంది. ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ మేరకు అడుగులు పడ్డాయి. కమిటీ వర్గీకరణపై సమగ్ర పరిశీలన జరుపనుంది.

మూడు దశబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాటం

ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయనుంది. దీంతో దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని మందకృష్ణ మాదిగా అన్నారు. ఈ మేరకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీ నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లకు ఇప్పుడు కమిటీ ఏర్పాటు అయింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం పోరాడుతోంది. దీన్ని మందక్రిష్ణ మాదిగ ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని హైదరాబాద్ సభలో మోదీ హామీ ఇచ్చారు. ఈ పక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. మాదిగలు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోంది.రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం అందులో పలు కీలకమైన శాఖలకు స్థానం కల్పించింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన శాఖ కార్యదర్శులను భాగం చేసింది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ఆదేశాల మేరకు త్వరగా రిపోర్టు ఇవ్వడానికి సమాయత్తమైన కమిటీ.. ఈ నెల 22న తొలిసారిగా సమావేశం కానుంది. ప్రభుత్వానికి త్వరగా రిపోర్ట్ ఇవ్వడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో సబ్-కేటగిరైజేషన్ పక్రియలో భాగంగా ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని నవంబరు 24నే కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు.

ఆదివారంలోగా లొంగిపోండి

పేర్కొంది.ఆదివారంలోపు లొంగిపోవాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. ఊగా.. 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు దారుణంగా హత్య చేశారు. ఆ ఏడుగురిలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉంది. అలాగే.. ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో మొత్తం 11 మంది దుండుగులు దోషులుగా తేలారు. వాళ్లు 15 ఏళ్లపాటు జైలుజీవితం గడిపారు. అయితే.. 2022లో ఈ దోషులకు గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో.. అదే ఏడాదిలో ఆగస్టు 15వ తేదీన వాళ్లు జైలు నుంచి విడుదల అయ్యారు. వీరి విడుదలని సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. జనవరి 8వ తేదీన వారి విడుదల చెల్లదని, రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. తాజాగా గడువు కావాలంటూ దోషులు వేసిన పిటిషన్‌ని తిరస్కరిస్తూ.. పైవిధంగా తీర్పునిచ్చింది. ఇదిలావుండగా 2022 ఆగస్టు 15వ తేదీన దోషులు జైలు నుంచి విడుదల అయ్యారు.

ప్రేమించాలంటూ మైనర్ బాలుడి దాడి

కత్తిదాడిలో గాయపడ్డ ఇద్దరు అమ్మాయిలు

ఆపై భయంతో బాలుడు కూడా ఆత్మహత్య

హైదరాబాద్,జనవరి19(జనంసాక్షి): ప్రేమించాలంటూ అమ్మాయిలను యువకులు వేధింపులకు గురిచేసిన ఘటనలు ఇంకా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కొందరు తాము ప్రేమించామని చెప్పుకుంటూ.. అందుకు నిరాకరించిన అమ్మాయిలపై దాడి చేయడమే కాకుండా.. ఆపై తమ ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నగరంలో చోటు చేసుకుంది. అంబర్‌పేటలో దారుణం జరిగింది. మైనర్ అమ్మాయిపై ఓ బాలుడు కత్తితో దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. అంతేకాకుండా బాలుడు కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమించాలని మైనర్ అమ్మాయిపై బాలుడు కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన మరొక అమ్మాయిపై కూడా బాలుడు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. మైనర్ అమ్మాయిలపై దాడి తర్వాత తీవ్ర భయాందోళనకు గురైన సదరు బాలుడు ఆపై బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యానగర్ రైల్వే ట్రాక్‌పై పడుకుని బాలుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన అమ్మాయిలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే కుట్ర

అడ్డుకోకుంటే అసలుకే మోసం వస్తుంది • తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం

ప్రాజెక్టులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదే • తెలంగాణ ఉద్యమం జరిగిందే నీటి కోసం: ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,జనవరి19(జనంసాక్షి):తెలంగాణ ఉద్యమం జరిగింది నీటి కోసమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఉమ్మడి ప్రాజెక్టులను కెఆర్ ఎంబికి అప్పగించే కుట్ర జరుగుతోందని దుయ్యబట్టారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగిస్తే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. జాతీయ ప్రాజెక్టు తెస్తామని ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఉన్న ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు.నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని సూచించారు. కెఆర్ఎంబికి అప్పగించాలన్న నిర్ణయాన్ని గతంలో తాము వ్యతిరేకించామన్నారు. కెఆర్ఎంబితో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని తాము వాదించామని, అపెక్స్ కమిటీకి అప్పగించాలని తాము గట్టిగా చెప్పామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేసే సమయంలోనే ప్రణాళిక సంఘం కొన్ని షరతులు పెట్టిందని, శ్రీశైలంలో 830 అడుగుల నీటిమట్టం నిర్వహించాలని సూచించింద న్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై గతంలో తమ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టిందని హరీష్ రావు వివరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. నెలలోగా ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణా రివర్ మేనెజ్ మెంట్ బోర్డు పరిధిలోకి వెళతాయనే వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. లేదంటే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు.తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసం అని మాజీ మంత్రి హరీశ్

రావు పేర్కొన్నారు. కేఆర్ఎంబీకి సంబంధించి గతంలో తమపై కూడా ఒత్తిడి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. 264 మెగా వాట్స్ విద్యుత్ శ్రీశైలంలో ఉత్పత్తి చేసి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని తాము కోరామని వివరించారు. ఆ సూచనలు పాటించకుంటే ప్రాజెక్టులు విలీనం చేయమని తేల్చి చెప్పామని వివరించారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగిస్తే రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుందని హరీశ్ రావు అంటున్నారు. హైడల్ పవర్ జనరేషన్‌లో స్వయం ప్రతిపత్తిని కోల్పోతామని వివరించారు. సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని వివరించారు. పాలమూరు రంగారెడ్డి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల కోసం అడగాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ గతంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఏడు మండలాలు ఏపీలో కలిపి సీలేరు ప్రాజెక్టును పక్క రాష్ట్రానికి అప్పగించారని ధ్వజమెత్తారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాయని విరుచుకుపడ్డారు. పోతిరెడ్డిపాడు ద్వారా గోదావరి డెల్టాకు నీటిని తరలిస్తే సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. ప్రాజెక్టులు ఐఖీఓ చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి ఇప్పుడు కూడా నీరు తెచ్చుకోవచ్చని హరీశ్ రావు సూచించారు. గోదావరిలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఆ నీటిని లిఫ్ట్ చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాళేశ్వరం పంప్ హౌజుల్లో మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో నడుపుతున్నారని తెలిపారు. దీని వల్ల మోటార్లు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని మోటార్లు నడపాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్ట్ తీసుకొస్తామని ఢిల్లీ వెళ్లి, ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

అసోంలో రాహుల్ న్యాయయాత్ర

యాత్ర మార్గాలను మళ్లించారని కేసు

గౌహతి,జనవరి19(జనంసాక్షి):కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై అస్సాంలో కేసు నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి యాత్ర రూట్స్‌లో మార్పులు చేయడంతో పోలీసులు.. యాత్ర నిర్వాహకుడు కేబీ బైజుపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం రాహుల్ యాత్ర అస్సాంలోని జోర్హాట్ పట్టణంలో కొనసాగుతోంది. అయితే తాము ముందుగా నిర్దేశిరచిన మార్గంలో కాకుండా వేరే మార్గంలోకి యాత్రను మళ్లించినట్లు అస్సాం పోలీసులు తెలిపారు. చార్ట్‌లో చూపించని మార్గాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు. రూట్‌ను అకస్మాత్తుగా మార్చడం అంతరాయాలకు దారితీసినట్లు తెలిపారు. యాత్ర నిర్వాహకులు, సహ నిర్వాహకులు ట్రాఫిక్ బారికేడ్‌లను బద్దలు కొట్టేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారని ఆరోపించారు. ఈ క్రమంలో అక్కడ డ్యూటీలో ఉన్న పోలీసు అధికారిపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. కాగా, 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'పై కేసు నమోదు చేయడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. యాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్ని

అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

- కోటి విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం
- నలుగురు నిందితుల అరెస్టు
- పరారీలో ఇద్దరు

మల్కాజిగిరి, జనవరి 19 (జనంసాక్షి) : రాజస్తాన్ నుండి హైదరాబాదుకు నిషేధిత మారకద్రవ్యాలను తీసుకువచ్చి అమ్ముతున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసుల సహకారంతో మీర్ పేట్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు.రాజస్థాన్ నుండి ప్రైవేట్ బస్సు,లారీలలో నిషేధిత మారకద్రవ్యాలను తీసుకువచ్చి హైదరాబాదులో అమ్ముతున్నారన్న విశ్వాసనీయ సమాచారముతో ఆ ప్రాంతాలలో నిఘా పెట్టామని మీర్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్షిని ఫంక్షన్ హాల్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న రాజస్థాన్ కు చెందిన నరేంద్ర భిష్ నోయి,ప్రవీణ్ భిష్ నోయి,హేమా రామ్,పక్కా రామ్ దేసాయి లను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి దగ్గర150.3 గ్రా హెరాయిన్,ఎండి ఎంఎ డ్రగ్ 32.1గ్రా, రెండు ద్విచక్ర వాహనాలు,6 సెల్ ఫోన్లు,2500 నగదు,పాలిథిన్ కవర్లు స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ కోటి రూపాయలు ఉంటుందని తెలిపారు. నిందితులను తమదైన శైలిలో విచారించగా నిందితులు డ్రగ్స్ కు అలవాటు పడి రాజస్థాన్ లో డ్రగ్ వ్యాపారి దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో 1గ్రాము 20వేల వరకు విక్రయిస్తున్నరు. హైదరాబాదులో డెలివరీ ఏజెన్సీల ద్వారా అవసరమైన వారికి రహస్యంగా సరఫరా చేస్తున్నారని విచారణలో తెలిపారు.మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్లు వివరించారు.డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా రాచకొండ పోలీసులు డ్రగ్స్ ముఠాలపై నిఘా పెట్టి అండర్ కవర్ ఆపరేషన్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ప్రత్యేక ఆపరేషన్ లను చేపట్టి వారి స్థావరాలను ధ్వంసం చేసి ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు.

టెక్నికల్ ఫెస్ట్‌ల వల్ల ఒకరి నుంచి ఒకరు నేర్చుకునే అవకాశం

- ప్రొఫెసర్ వీ.టి సోమశేఖర్

వరంగల్ ఈస్ట్, జనవరి 19 (జనంసాక్షి) : వరంగల్ నగరంలోని ఎన్ఐటిలో శుక్రవారం సాయంత్రం టెక్నోసియాన్ ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ హరిప్రసాద్ రెడ్డి సమక్షంలో ప్రొఫెసర్ వి.టి. సోమశేఖర్ ,డీన్ రీసెర్చ్, కన్సల్టెన్సీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రొఫెసర్ వి.టి. సోమశేఖర్ ,డీన్ రీసెర్చ్ , కన్సల్టెన్సీ, ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేసిన విద్యార్థి నిర్వాహకులను అభినందించారు. టెక్నోజియాన్ గ్రాండ్ సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి టెక్నికల్ ఫెస్ట్‌ల వల్ల ఒకరి నుంచి ఒకరు నేర్చుకునే అవకాశం ఉంటుందని, రానున్న రెండు రోజుల్లో టెక్నోజియాన్ ఒక ముఖ్యమైన లెర్నింగ్ ప్లేస్‌గా మారాలని ఆకాంక్షించారు. అనివార్య కారణాల వల్ల సిక్తా పట్నాయక్ హన్మకొండ కలెక్టర్ ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రాలేకపోయారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం అవాలని ఆమె ఆకాంక్షించారని డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి కార్యదర్శులు, నిర్వాహకులు సమన్వయం చేశారు.

కంటి వ్యాధులను అధ్యయనం చేయడమే లక్ష్యం

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : కంటి వ్యాధులను అధ్యయనం చేయడమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కల్లం అంజిరెడ్డి క్యాంపస్‌లో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ని ఇటీవల ప్రారంభించారు. ఈ సెంటర్ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేశారు. దివంగత డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ మాజీ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ప్రముఖ సర్జన్. ఆయన గౌరవార్థం ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటైంది. భారతదేశంలోని నేత్ర ఔషధ పరిశోధనను విప్లవాత్మకంగా మార్చడానికి ఈ కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ కేంద్రం కంటి వ్యాధుల సమస్యలను లోతుగా పరిశోధన చేయనుంది. వ్యాధి కారకాలతో ఔషధ పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం (వ్యాధులు కలిగించే సూక్ష్మజీవులు), వ్యక్తిగత కంటి సంరక్షణ చికిత్సలో మార్గదర్శకత్వం వహించనుంది. ఈ సందర్భంగా ఎల్వీప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఓక్యులర్ ఫార్మకాలజీ రీసెర్చ్ హెడ్ డాక్టర్ సంహిత రాయ్ మాట్లాడుతూ ఓక్యులర్ ఫార్మాకోలాజికల్ రీసెర్చ్‌లో పురోగతిని వేగవంతం చేయడంలో ఈ కేంద్రం సహాయపడుతుందని చెప్పారు. చికిత్సా ప్రభావాలను అర్థం చేసుకోవడం, శుద్ధి చేయడం, కొత్త ఔషధాలను రూపొందించడం ఈ కేంద్రం లక్ష్యాలు అన్నారు. రేపటి తరం శాస్త్రవేత్తలకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు విద్య, శిక్షణ ఇవ్వడానికి దోహదం చేస్తుందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను విస్తరించండి

- వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజనర్సింహకు వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ వినతి...

శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిసహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మరింతగా విస్తరించడంతోపాటు మెరుగైన సౌకర్యాలను కల్పించాల్సిందిగా కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని, ఇందులో భాగంగానే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల అవసరాలను గుర్తించేందుకై దరఖాస్తు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీల పథకాలను తూచా తప్పకుండా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కసరత్తులు ప్రారంభించిందని, త్వరలోనే ప్రజల సమస్యలు పోలిక వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎంతో ఆదరించారని, ప్రజల అభ్యున్నతి, సమగ్ర సంక్షేమధ్యయంగా ప్రభుత్వం సహకారం అందించాలని జగదీశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగదీశ్వర్ గౌడ్ అభిమానులు పాల్గొన్నారు.

ముజీవ్‌కు స్వామి వివేకానంద సేవ పురస్కార్ 2024

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : నేషనల్ యూత్ డే, స్వామి వివేకానంద జయంతి ముగింపు వేడుకల సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)ని స్వామి వివేకానంద సేవ పురస్కార్ 2024తో ముఖ్య అతిథులు డాక్టర్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ జ్యోతి వెలిగించారు. బొగ్గరపు దయానంద్ ఎమ్మెల్సీ,తెలంగాణ కౌన్సిల్, విశిష్ట అతిథి డాక్టర్ బాబు మోహన్, సినీ కళాకారుడు, మాజీ మంత్రివర్యులు, అధ్యక్షులు రాజ్ నారాయణ, తెలంగాణ ఇంటలెక్చువల్ ఫారం సమక్షంలో బిరుదు ప్రదానం చేయబడింది. స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా తనకు బిరుదు ఇవ్వడం తన తల్లిదండ్రులకు, తనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, తన కుటుంబ సభ్యులకు, ఈనాటి ముఖ్య అతిథులకు శిరసు వంచి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల ఛైర్మన్‌గా బస్వరాజు శంకర్

శామీర్‌పేట్, జనవరి 19 (జనంసాక్షి) : శామీర్‌పేట్‌లో జరిగిన రజక సంఘం సమావేశంలో రజక సంఘాల ఛైర్మన్‌గా బస్వరాజు శంకర్‌ను పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బస్వరాజు శంకర్ మాట్లాడుతూ రజక సంఘం హక్కుల కోసం, అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఛైర్మన్ ఆకరాజ్ శ్రీనివాస్, కొన్నే సంపత్, బర్ల పాటి జయరాం, కోట్ల శ్రీనివాస్, దుబ్బాక రమేష్, కుమారస్వామి, కనకయ్య, జూపల్లి సాయిలు, జూపల్లి రవి, పంజాగారి ఆంజనేయులు, పోతురాజ్ రాములు, పూసల సంపత్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన

భైంసా, జనవరి 19 (జనం సాక్షి) : భైంసా పట్టణం లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందర దళిత బందు పతకం ఎలక్షన్ కోడ్ వల్ల ఫ్రిస్ చేశారు. ప్రభుత్వం వెంటనే లబ్ది దారుల ఖాతా లో డబ్బులు జమ చేయాలని కోరుతు లబ్ది దారుడు శంకర్ అర్ధనగ్న దీక్ష చేయడం జరిగింది.దీనికి మద్దతుగా జన సేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు పాల్గొని దీక్ష శిబరాన్ని ప్రారంభించి మాట్లాడటం జరిగింది.గత ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చేయకుండా అర్హులైన వారికి పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు.

9 కోట్ల మంది మహిళలు బస్సులో జీరో టికెట్‌తో ప్రయాణం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) : రాష్ట్రంలో 9 కోట్ల మంది మహిళలు బస్సులలో జీరో టికెట్ తో ప్రయాణం చేస్తున్నారని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవ పేట మండలం కొల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ చింతలపూరి మఠం ముఖ ద్వారం ప్రారంభోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని , వారి హయాంలో ఎమ్మెల్యేలు , పార్టీ నాయకులు ల్యాండ్ , శాండ్ మాఫియాలుగా మారారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే 6 గ్యారంటీల్లోని రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసి చూపించామని ఆయన పేర్కొన్నారు . త్వరలోనే మిగతా నాలుగు గ్యారెంటీ పథకాలను కూడా ప్రజలకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు . గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని , మా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని ఆయన చెప్పారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే పైపై మెరుగులు దిద్దడం కాదని , అభివృద్ధి అంటే ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేసి చూపిస్తామన్నారు. దేవాలయాలకు , మఠాలకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి , వీర్లపల్లి శంకర్ , జి. మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో పోషకాహార లోపాన్ని తరిమికొట్టండి

- కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న

వరంగల్, జనవరి 19 (జనంసాక్షి) : రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకంతో పోషకాహార లోపాన్ని అరికట్టడమే కాకుండా అదనపు ఆదాయం లభిస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న తెలిపారు. శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, చిన్న గుంటూరుపల్లి గ్రామంలోని రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన ఆరు వారాల 2000 రాజశ్రీ కోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలతో ఉన్న ఆహారమే తీసుకోవడం మూలంగా వాళ్ళల్లో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుంది అదేవిధంగా గర్భిణీలుకు అవసరమైనటువంటి ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం, ఎనీమియా (తక్కువ రక్త కణాల సంఖ్య) కూడా ఉండడం జరుగుతుంది. అందుకని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణంలో పెంచుకొనడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఈ రాజశ్రీ కోళ్లు మామునూరు కెవికె లో ఆరువారాలపాటుగా పెంచి వాటికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలను అన్ని ఇచ్చిన తర్వాత ఈ రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిల్లో శరీరం మధ్యస్థ పరిమాణంలో ఉండి, కాళ్లు పొడవుగా ఉంటాయి. వీటి ద్వారా వచ్చినటువంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని కూడా పెంచుకోవచ్చు. పొదిగించగా వచ్చినటువంటి కోడి పిల్లలను సుమారుగా ఒక పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి బల్బ్ ను ఉంచినట్లయితే వాటికి కావలసినటువంటి ఉష్ణోగ్రత అందుతుంది కాబట్టి అవి తొందరగా పెరగడానికి అస్కారం ఉంటుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవాలని మరియు పోషకాలు గల మాంసాన్ని పొందాలని కోరారు. స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ నవత మాట్లాడుతూ కోళ్ల లో కొక్కెర తెగులు రాకుండా ఉండడానికి టీకాలు ఉచితంగా ఇవ్వడం జరగుతుంది మరియు కృషి విజ్ఞాన కేంద్రం వారు ములుగు జిల్లాలోని రైతులకు పెద్దమొత్తంలో కోళ్ల ను పంపిణీ చేయడం జరిగిదన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎన్ రాజన్న, శాస్త్రవేత్తలు డాక్టర్ జె శశాంక్, డాక్టర్ జె సాయి కిరణ్, వెటర్నరీ డాక్టర్ ప్రియాంక, అభ్యుదయ రైతు అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై దొంగతనాలు

- ఐదు లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ముగ్గురు యువకుల అరెస్ట్

నర్సంపేట, జనవరి 19 (జనం సాక్షి) : మద్యానికి బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను నర్సంపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయమై నర్సంపేట పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు డిసిపి రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ నర్సంపేట ఖానాపూర్ గ్రామాలలో తాళాలు వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్న ముగ్గురుని ఖానాపూర్ పోలీస్ సిబ్బంది శుక్రవారం రోజున అరెస్టు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నేరస్తుల వివరాలను వెల్లడించారు.. ఖానాపూర్ మండలంనికి మాది పెద్ది వినయ్ , నర్సంపేట ప్రాంతానికి చెందిన బాదం సాయికుమార్, ఖానాపూర్ మండ లనికి చెందిన గొటుకుల నవీన్ ముగ్గురు కలిసి జల్సాలకు తాగుడుకు అలవాటు పడి తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే కుసుమ రాజమ్మ ఖానాపూర్ నివాసితురాలు, ములుగురి నాగేందర్ నివాసం టీచర్స్ కాలనీ నర్సంపేట, ఇమ్మడి వెంకటేశ్వర్లు నివాసం టీచర్ కాలనీ నర్సంపేట వారి ఇండ్లలో ఎవరు లేని సమయాన్ని చూసుకొని ఆ ఇండ్లను టార్గెట్ చేసి ఐదు లక్షల రూపాయల నగదును దొంగతనం చేసినట్లు వెల్లడించారు. వాటితో పాటుగా ఇండ్లలో ఉన్నటు వంటి వెండి , బంగారు వస్తువులను దొంగలించి వాటిని బంగారు షాపులో అమ్మి వచ్చిన నగదును ముగ్గురు కలిసి సమానంగా పంచుకున్నారని తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం ముగ్గురు నేరస్తులు కలిసి రెండు బండ్లపై దొంగతనం చేసిన నగదును తీసుకొని వరంగల్ వెళ్ళుటకు బయలుదేరి చుండగా ఖానాపూర్ శివారు పాకాల వాగు బ్రిడ్జి వద్ద పక్కా సమాచారంతో పోలీస్ సిబ్బంది నేరస్తులను పట్టుకొని వారి వద్ద నుంచి అపహరణకు గురైన మొత్తం నగదును రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రాంతంలో మద్యం గంజాయికి అలవాటు పాడుతున్న కొంతమంది యువతను గుర్తించామని అలాంటివారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ నర్సంపేట ఏసీపీ తిరుమల్ రావు లు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేదించినందుకు గాను నర్సంపేట సీఐ ఎస్ రవికుమార్, దుగ్గొండి సిఐ పి. కిషన్, నర్సంపేట ఎస్సై ఎస్. రవి, సిహెచ్ రాజు, ఖానాపూర్ ఎస్సై బి. మాధవ్, పోలీస్ సిబ్బంది పి.సుమన్, వి. రవీందర్, పి. సీతారామరాజు, ఎర్రయ్య, ఖానాపూర్ పోలీస్ సిబ్బంది కె. రవి కానిస్టేబుల్ కే. సునీల్ లను ప్రత్యేకంగా అభినందించి రివార్డు అందజేశారు.

'ఆదిలాబాద్'లో విజయమే లక్ష్యంగా

కాంగ్రెస్ పావులు

ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నది. కొత్త నాయకత్వాన్ని తెరపైకి తీసుకొచ్చి విజయతీరాలకు చేరాలని భావిస్తున్నది. ఇటీవల ఢిల్లీలో జరిగిన 'కాంగ్రెస్ మీటింగ్' లో ఈ విషయాన్ని పార్లమెంట్ ఇన్ చార్జిగా ఉన్న మంత్రి సీతక్క అధిష్టానానికి చెప్పినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ కు చెందిన ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్ ను నిర్మల్ లోని ఆయన ఇంట్లో కలిసినట్లు సమాచారం. పాలిటిక్స్ లో ఎంట్రీ ఇవ్వడానికి ఐఆర్ఎస్ ఆఫీసర్ కూడా ఇంట్రెస్ట్ చూపుతుండడంతో.. దాదాపుగా ఆయనకే టికెట్ కన్ఫామ్ చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఫిబ్రవరిలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశమున్నది.



ఆదిలాబాద్ పర్యటనలో ఉన్న సమయంలో జనవరి 10వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్ చార్జి మంత్రి సీతక్క, ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్ ఇంటికి వెళ్లారు. ఈ భేటీలో ప్రధానంగా పార్లమెంట్ టికెట్ పైనే చర్చ జరిగినట్లు తెలిసింది. కొత్త నాయకత్వాన్ని తెరపైకి తీసుకొస్తే.. విజయతీరాలకు చేరవచ్చని కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని జనవరి 11న ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ ఇన్ చార్జీల సమావేశంలో సీతక్క స్పష్టం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్ లో కొత్త నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఏఐసీసీకి సమాచారం అందజేస్తామని చెప్పడం గమనార్హం.

కీలకంగా వ్యవహరిస్తున్న సీతక్క, కంది..

ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో విజయం సాధించేందుకు మంత్రి సీతక్క తోపాటు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ కు పట్టు లేదనే మచ్చను తొలగించుకోవాలని భావిస్తున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో ఏడు నియోజకవర్గాలు ఉండగా, నాలుగింటిలో బీజేపీ విజయం సాధించింది. రెండింటిలో బీఆర్ఎస్ నెగ్గగా.. కాంగ్రెస్ ఒక్క ఖానాపూర్ స్థానానికే పరిమితమైంది. ఓట్ల పరంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఓట్ల తేడా లక్షల్లోనే ఉన్నది. దీంతో ఈ స్థానంలో విజయం సాధించడం కాంగ్రెస్ సవాలుగా తీసుకున్నట్లు తెలిసింది. ఉమ్మడి ఆదిలాబాద్ లో కీలక నేతగా ఎదుగుతున్న కంది శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క సహకారంతో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు పార్టీ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీల్లో వీలైనంత ఎక్కువ మందికి లబ్ధి చేకూరేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం.

అనేక మంది ఆశావహులున్నా..

అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ టికెట్ కోసం పోటీ ఎక్కువగానే ఉన్నది. ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాంనాయక్, 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన నరేశ్ జాదవ్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి సభావత్ శ్రీనివాస్ నాయక్ తోపాటు మరికొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కు చెందిన ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన చేరిక ఆగిపోగా.. ఎంపీ టికెట్ కోసమే ఆయన హస్తం కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. బీజేపీలో ఆధిపత్య పోరు వల్ల తనకు టికెట్ దక్కని పక్షం లో.. ప్రస్తుత ఎంపీ సోయం బాపురావు కూడా కాంగ్రెస్ టికెట్ పైనే ఆశలు పెంచుకున్నారు. అయితే వీరందరినీ పక్కన పెట్టి ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్ వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

- ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్ట్
9640466464

క్యా.. మోడీజీ కా జాదూ చలేగా?

దేశంలో రానున్న మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి. మన పీఎం నరేంద్ర మోడీ ఇప్పుడు దేశంలో అతి పెద్ద ప్రజా ఆకర్షిత మాంత్రికుడు అయిపోయారు. ఆయన తన మంత్ర, తంత్రం లాంటి మాటలు చేతల తో ఉద్యోగాలు లేని కోట్ల మంది యువతను కూడ తన దారి లో పెట్టుకొనున్నారా? 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన జాదూ పని చేస్తుందా? కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర లో ఆయన ఎత్తు తున్న విషయాలు ఎలా, ఏంత మేరకు యువతను జాగృతం చేయనున్నాయి? కాంగ్రెస్ తో కూడిన విపక్ష ఇండియా కూటమి వ్యూహలేమిటి? వీటన్నింటి మీద దృష్టి సంగతి అలా ఉంటే,త్వరలో 10 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు పీఎం నరేంద్ర మోదీ ట్విట్ చే సి జమానా అయ్యింది.అనంతరం అయన ప్రకటన కూడ వచ్చింది అనుకోండి..ఎందుకంటే పీఎం మోదీ తన పది ఏండ్ల పాలనలో ఎన్నడూ ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టలేదు.బహుశా ఈయన దేశానికీ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టని మొట్ట మొదటి ప్రధాని అనుకుంటాను.విషయం పక్కన పెడితే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి తన 2014ఎన్నికల మ్యానుఫ్యాస్టో లో ప్రకటించించింది.ఆ లెక్కన పీఎం నరేంద్ర మోదీ ఎనిమిది ఏండ్ల పాలనలో ఇప్పటికీ 16కోట్ల ఉద్యోగాల భర్తీ చేయాలి,కాని 8 ఏండ్లలో 8 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.2021లో పార్లమెంట్ లో 8 లక్షల 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని ప్రభుత్వం చెప్పింది. 2020 లోనూ ఇదే చెప్పింది.2022 లో ఇదే ముచ్చట,2023 లో ఇదే ముచ్చట, అప్పట్లో రిక్రూట్మెంట్ ఏమైందని అప్పుడు మాజీ కేంద్ర మంత్రి చిదంబరం ప్రశ్నించడం జరిగింది.అయినా స్పందన లేదు.ఇప్పుడు ఆకాస్మాత్తుగా పీఎం పది లక్షల ఉద్యోగాల ప్రకటన చేసారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు మాదిరి ఇది కూడా అయన భాషలో 'జుములా' అంటే సామెత అయితే కాదు కదా..అనే అనుమానాలు లేకపోలేదు పీఎం మోదీ నల్లదనం బయటకు తీసి ప్రతీ ఒక పౌరుని అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తామని అన్నారు..రైల్వే తో తనకు ఎంతో విడరాని అనుబంధం ఉందని నేను రైల్వే ను ప్రైవేట్ పరం చేస్తానా? అని అన్నారు.ఆ తర్వాత నల్ల ధనం రాలేదు,ఎవరికీ 15 లక్షలు రాలేదు,రైల్వే ను దశల వారిగా ప్రైవేట్ పరం చేస్తూనే ఉన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి ఇచ్చిన బోలెడు హామీలు అమలుకు నోచుకోలేదు..ఇక అగ్నివీర్ పేరిట సైన్యంలో 17 నుంచి 21 సంవత్సరాల యువతి,యువకులను భర్తీ చేయనున్నారు.వీళ్ళ సర్వీస్ నాలుగు సంవత్సరాలు మాత్రమే,జీత,భత్యాలు వగైరా వేరు,75 మందికి రిటైర్మెంట్ ఇస్తారు.25 శాతం మందిని కంటిన్యూ చేస్తారు..వీరిని అగ్నివీర్ అని పిలుస్తారు..ఈ అగ్నివీర్ లకు పెన్షన్లు ఉండవు.2014 కు ముందు ప్రతీ ఏడు 80 వేలమందికి తగ్గ కుండా సైన్యం లో భర్తీ లు ఉండేవి.అవి 2014 నుంచి తగ్గుతూ వస్తున్నాయి.2016 లో 72 వేల మందిని భర్తీ చేసారు..ఇప్పుడు 44,339 కి తగ్గింది..2019-20 లో 80,572 మందిని రిక్రూట్ చేసారు.మొత్తంగా ఎనిమిది ఏండ్ల బిజెపి పాలనలో 3,94,714 మందిని భర్తీ చేసారు. రెండు ఏండ్లుగా భర్తీలు లేవు.ఏమన్నా అంటే గతంలో టెక్నాలెజీ మీద దృష్టి పెట్టలేదు..మేము పెడుతున్నమంటారు..ఇదీ పరిస్థితి..17 ఏండ్లు ఉన్నోళ్లు 21 ఏండ్ల వయస్సు లో,21 ఏండ్లు ఉన్నోండ్లు 25 ఏండ్లకు రిటైర్డ్ అయి ఎటు పోతారు?వారికి ఏమిచ్చినా,ఎంత ఇచ్చినా యువతే కాబట్టి మరో ఉద్యోగం చూసుకోవాల్సిం దే కదా. దేశంలో పిఎస్యూ లలో,ఇతర డిపార్ట్మెంట్ లలో,కేంద్రం,రాష్ట్ర లలో ఒక కోటి 60 లక్షల ఖాళీ లు ఉన్నాయి.2014 నుంచి 2021 దాకా భర్తీ చేసినవి 6లక్షలు కూడా దాట లేదు.ఇప్పటిదాకా స్టాఫ్ సెలక్షన్ బోర్డు ద్వారా 2 లక్షల 14,601 ఉద్యోగాలు,రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 2 లక్షల 494 ఉద్యోగాలు,2016 లో యూపీఎస్సి ద్వారా 25,262 ఉద్యోగాలు ఇచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం లో శాంక్షన్డ్ ప్రభుత్వ ఉద్యోగాలు 40 లక్షల 4 వేల 941 ఉండగా 31 లక్షల 32,658 మంది పని చేస్తున్నారు,ఖాళీలు 8,72,000 ఉన్నాయి.ఇది 2020 లో ప్రభుత్వ లెక్క..నిజానికి ఖాళీలు మొత్తము పిఎస్యూ లతో కలుపు కుంటే పదిహేనుయింతలు ఉంటాయి...2023 నవంబర్ నాటికి పీఎం మోదీ చెప్పినట్లు 10 లక్షల మందిని రిక్రూట్ చేయాలి.అప్పటి దాకా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తి అయి 2024 లో పార్లమెంట్ ఎన్నికలకు అందరూ సిద్ధం అవుతారు.ఇదంతా ఎన్నికల కోసమే చేస్తున్నారని,ఇట్టే తెలివి గల్లోళ్లకు,బుద్ధి జీవులకు అర్థమ్ అయిపోయే విషయమే...అయితే ఇక్కడ నిజాన్ని జీర్ణించుకోలేని వారు వాట్సాప్ యూనివర్సిటీ నుంచి యువతను తప్పు దారి పట్టిస్తున్నారు..ఇంకా పాలకుల సమర్తనకు రంగంలో గుడ్డిగా 80-20 రాజకీయ క్షేత్రం లో కొందరు దిగి పోయే పరిస్థితి చూస్తున్నాము.బుల్ డోజర్ ల ద్వారా పేదల,ఒక వర్గం వారి ఇండ్ల కూల్చి వేతను అమాన వీయంగా సమర్తించే కాడికి పరిస్థితి వచ్చింది...దేశాన్ని హామీల సామెతలు చెప్పే,,సుద్దులు చెప్పే అబద్దాల రాజకీయ పార్టీల,నేతల కేంద్రం గా మార్చొద్దు..జుంలే బాజి ఆప్ కే పాస్ హి..ఆప్ కే సాత్ హి రక్ నా...జూట్ మత్ బోలో..ఖుదాకే పాస్ జానా హై..జరా కాలే కవ్వే సే తో దర్యే....బుద్ధి జీవులారా బీ అలర్ట్..2013 లో 27 కోట్ల మంది దరిద్ర రేఖ కిందకు రాగా ఇప్పుడు 40 కోట్ల మంది వచ్చారు అంటే దేశం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు!పీఎం నరేంద్ర మోడీకి అధికారం యావ తప్పితే ఏదీ అవసరమే లేదు!రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట అందరికీ అవసరమే! అయితే మొత్తం కాషాయమయం చేసి రాముడి తో, మందిరం తో పాటు అన్నీ తన వల్లే, అనే విధంగా ప్రచారం చేయడం, రామ మందిరం, రాముడు, తన ఫోటో తో పీఎం మోడీ హోర్డింగ్ లు, దేశం అంతా పెట్టించడం వెనుక అంతర్యం కేవలం రేపు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే, అనే వాదనను ఎవరు అయినా కాదనగలరా? కులం, మతం, మందిరం,మస్జిద్, చర్చ్,ఇవేనే? ఉద్యోగం, ఆకలి, పేదరికం, విద్యా, వైద్యంలాంటివి,అవసరం లేదా?మోడీజీ చెప్పండి! మీ పది ఏండ్ల పాలనలో ప్రగతి మీద ఓటు అడగండి! ప్రజల్లో మీరు దేశానికీ, దేశం లోని నిరుద్యోగుల కు, పేదలకు చేసింది ఏమిటో? నిజాలు చెప్పలేక పోతున్నారు? అలా కాకుండా ఇలా?

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవాలను బహిష్కరించండి!

హిందూ మతోన్మాద పునాదిపై, దేశంలో సామాజిక విభజన ద్వారా సుదీర్ఘ కాలం పాటు అధికారంలో కొనసాగుతూ భారత్ ను హిందూ దేశంగా మార్చాలనే తమ లక్ష్యాన్ని వీలయినంత త్వరగా సాధించడం కొరకు ఆర్ఎస్ఎస్-బీజేపీ అనేక కుటిల ఎత్తుగడలను అమలు చేస్తున్నాయి. కోట్లాది మైనారిటీ ముఖ్యంగా ముస్లిం మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీస్తూ బాబ్రీ మసీదును కూల్చడమూ, దాని స్థానంలో రామ మందిరాన్ని నిర్మించడమూ ఆ ఎత్తుగడల్లో భాగమే. ఇప్పుడు రాబోయే జనవరి 22న రామ మందిర ప్రారంభోత్సవాలను జరుపబోతున్నారు. అయోధ్యలో మందిర నిర్మాణమూ, నగర అలంకరణ, మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాలకు గాను వేల కోట్ల ప్రజల సొమ్ము నీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. ఇది దేశంలోని పదుల కోట్ల పేద, పీడిత, తాడిత, వంచిత ప్రజలను క్రూరంగా అపహాస్యం చేయడమే.

దేశ ప్రజలందరికీ అయోధ్య రామ మందిర దర్శనం చేయించడం కోసం, దాని నమూనను దేశమంతా ఊరేగిస్తామని ప్రధాని మంత్రి మోదీ చెప్పడం నిందనీయం. ఈ చర్యను మనం గట్టిగా వ్యతిరేకించాలి. నిజానికి బీజేపీ ఒకవైపు దేశంలో మెజారిటీలైన హిందువులను గుడ్డి భక్తిలో ముంచెత్తుతూ, వాళ్లలో మత మైనారిటీల పట్ల ద్వేషాన్ని పెంపొందిస్తూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో గెలువాలని కోరుకుంటున్నది. మరొకవైపు దేశంలోని పేదలూ, పీడిత ప్రజలూ ముఖ్యంగా కార్మికులూ, రైతులూ, యువత, విద్యార్థులను తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాడకుండా దారితప్పించాలని చూస్తున్నది.

పై నేపథ్యంలో 22 జనవరిన తలపెట్టిన అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాలను బహిష్కరించాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), కేంద్ర కమిటీ దేశ ప్రజలకు ముఖ్యంగా పీడిత వర్గాలకు, ప్రత్యేక సామాజిక సెక్షన్లయిన దళితులూ, ఆదివాసులూ, క్రిష్టియన్లూ, బౌద్ధులూ ప్రత్యేకించి ముస్లిం తదితర మత మైనారిటీలకు పిలుపునిస్తున్నది. ఆర్ఎస్ఎస్ - బీజేపీ సాధారణ హిందువుల మత విశ్వాసాలతో చెలగాటం ఆడుతూ, వాళ్లను తమ దుష్ట లక్ష్య సాధనకు వాడుకుంటున్నది. ఈ కుట్రను అర్థం చేసుకోవాల్సింది మా కేంద్ర కమిటీ ప్రజలను కోరుతున్నది.

గతితార్కిక భౌతికవాద దృక్పథాన్ని అవలంబించే మా పార్టీ ఏ మతమైనా కష్టజీవులను శ్రమదోపిడీకి గురి చేస్తుందని చాటిచెప్తుంది. అయినప్పటికీ మా పార్టీ మత విశ్వాసాలు బొత్తిగా ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయమని వాదిస్తుంది. ఎవరైనా ఏ మత ఆచార వ్యవహారాలనైనా పాటించాలనుకుంటే వాళ్లు వ్యక్తిగతంగా పాటించవచ్చు. అయితే ఇతరుల మత భావనలను దెబ్బతీయకూడదనేది షరతుగా వుండాలి. కానీ ఆర్ఎస్ఎస్-బీజేపీ, వాళ్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాళ్ల అనుబంధ సంస్థల ద్వారా మత మైనారిటీలను, దళితులను, ఆదివాసులను హిందుత్వ ఫాసిజానికీ, దేశ-విదేశ కార్పొరేట్ సంస్థల దోపిడీకి గురిచేస్తున్నాయి. అంతే కాదు, బీజేపీ తన లక్ష్యాన్ని సాధించుకోవడం కొరకు సైనికీకరణ దారిలో వేగంగా ముందుకు సాగుతున్నది.

కేంద్రంలోనూ, పలు రాష్ట్రాల్లోనూ అధికారంలో వుండి ప్రభుత్వాన్నీ, అధికార యంత్రాంగాన్నీ, పోలీసులను అక్రమంగా ఉపయోగించుకుంటూ 2047 వరకు హిందూ దేశంగా మార్చాలనే తమ లక్ష్యాన్ని సాధించడం కొరకు బీజేపీ దూకుడుగా ముందుకు సాగుతున్నది. ఆ లక్ష్య సాధన కోసమే తయారు చేసిన విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడి పథకాన్ని అది ఇప్పుడు తన శాయశక్తులా ఉపయోగిస్తున్నది.

అన్ని ప్రభుత్వ సంస్థలనూ, అధికార, పోలీసు, న్యాయ వ్యవస్థలను కాషాయీకరిస్తున్నది. ఈడీ, ఎస్ఐఏ, సీబీఐ, ఐబీ వంటి సంస్థలను దుర్వినియోగపరుస్తూ సంఘ్ పరివార్, దాని ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకూ, దాని హిందూ రాజ్య నిర్మాణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా మాట్లాడే గొంతులను నొక్కివేస్తున్నాయి. బీజేపీ తనతో పొత్తు పెట్టుకునే పార్టీలను వదిలి మిగతా ప్రతిపక్ష పార్టీలను కూడా లక్ష్యం చేసుకుంటున్నది.

ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, ఝార?ండ్, పశ్చిమ బంగ్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వగైరా రాష్ట్రాల్లో ప్రజాస్వామిక, ప్రగతిశీల, మానవ హక్కుల/పౌర హక్కుల, రైతాంగ, సామాజిక సంఘాలకు చెందిన వందలాది కార్యకర్తల, నాయకుల, న్యాయవాదుల, రచయితల, విద్యార్థుల, యువతీ-యువకుల, ప్రొఫెసర్ల ఇండ్ల పైనా, ఆఫీసుల పైనా ఎన్ఐఏ దాడులు చేసింది. వాళ్ల మొబైల్ ఫోన్లూ, కంప్యూటర్లూ, హార్డ్ డిస్కులూ, పెన్ డ్రైవ్ లూ మొదలైన వాటిని అక్రమంగా జప్తు చేసుకుంది. అనేక మందిని యూఏపీఏ ప్రకారం బూటకపు కేసులు మోపి అరెస్టు చేసింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం వుంది.

దేశంలో వర్గ పోరాటాన్నీ, ప్రజా యుద్ధాన్నీ నడుపుతున్న భాకపా (మావోయిస్టు), దాని సేన పి.ఎల్.జి.ఎ., ప్రజా సంఘాలూ, ప్రజా రాజ్యాధికార సంస్థలను వీలయినంత త్వరగా నిర్మూలించి, కార్పొరేట్ కంపెనీలు పాల్పడుతున్న ప్రాకృతిక సంపదల, వనరుల దోపిడీని అడ్డూ అదుపూ లేకుండా కొనసాగించడమూ, మరింత వేగవంతం చేయడానికి మోదీ ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తున్నది. దోపిడీ పాలక వర్గాల ఈ ప్రయత్నాలను విఫలం చేయడానికి మా పార్టీ, పి.ఎల్.జి.ఎ., ప్రజా సంఘాలూ, ప్రజా ప్రభుత్వాలూ, ప్రజలూ సర్వస్వమూ ఒడ్డి పోరాడుతున్నారు.

ఇటీవల రాజస్థాన్ లోని జయపూర్ లో అన్ని రాష్ట్రాల డీజీపీలూ, ఐజీలతో జరిగిన మూడు రోజుల సదస్సు ఇందులో భాగమే. సైబర్ నేరాలూ, ఉగ్రవాదం, ప్రభుత్వం 'వామపక్ష ఉగ్రవాదం' అని పిలిచే మావోయిజంలపై కఠిన చర్యలు తీసుకోవాలనే నిర్ణయాలు జరిగిన ఈ సమావేశం లాంఛన ప్రాయమైనది కాదు. అది వాస్తవానికి రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ గెలుపును ఖాయం చేసే దిశలో పోలీసు, అర్ధ సైనిక బలగాలూ, కమాండో బలగాల పాత్రను బలోపేతం చేయడానికీ, మావోయిస్టు పార్టీ నాయకత్వంలో జరిగే విప్లవోద్యమాన్ని అంతం చేయడం కోసం దాడులను ముమ్మరం చేయడానికి ఉద్దేశించినది.

నామమాత్రపు సమాఖ్య విధానాలను చెత్త బుట్టలో విసిరికొట్టి, నిరంకుశ కేంద్రకృత రాజ్యాధికారం - హిందుత్వ ఫాసిస్టు భారత్ (హిందూ దేశం)ను స్థాపించాలనే తమ లక్ష్యాన్ని సాధించే దిశలో బీజేపీ ప్రభుత్వం గత పార్లమెంట్ రెండు సెషన్లలో బీజేపీ పార్లమెంటు సభ్యుల మందబలంతో పదుల సంఖ్యలో ప్రజా వ్యతిరేక, నిర్బంధ, కార్పరేట్ అనుకూల చట్టాలు చేసింది. మరోవైపు మోదీ వికసిత్ భారత్, ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అంటూ, 2047 కల్లా భారత్ విశ్వ గురువుగా మారుతుందంటూ అనర్గళంగా ప్రచారం చేస్తున్నాడు. కానీ నిజానికి మోదీ గుడ్డి దేశభక్తిని వ్యాపింపజేస్తూ దేశాన్ని కార్పొరేట్ దోపిడీకి అడ్డూ అదుపూ లేని అడ్డాగా తయారు చేస్తున్నాడు. దీన్ని బహిర్గతం చేయాల్సిన అవసరమెంతో వుంది. మోదీ ప్రభుత్వ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాస్తవానికి లక్షల కోట్ల ప్రజా ధనంతో అమలవుతున్న అంతులేని కార్పొరేట్ దోపిడీ పథకాలూ, చాలా పరిమితమైన ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించిన మాటల మూటలూ, ఉత్త గప్పాలూ తప్ప మరేం కాదు. దీనినే దేశాభివృద్ధి నమూనాగా అతిశయోక్తులతో ప్రచారం చేసుకుంటున్నారు.

ఆర్ఎస్ఎస్-బీజేపీ దేశానికీ, దేశ ప్రజలకూ ప్రపథమ శత్రువుగా వున్న నేటి సమయంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ శక్తుల దోపిడీ, నిర్బంధ, పీడక, ప్రజా వ్యతిరేక రాజకీయాలకూ, సిద్ధాంతాలకూ, భావజాలానికీ, ఆచరణకూ, కార్యకలాపాలకూ, స్వభావానికీ వ్యతిరేకంగా విశాల రాజకీయ ప్రచార కేంపెయిన్ నడపాలనీ, సంఘటిత, సమరశీల పోరాటాలనూ, ప్రజా ప్రతిఘటనను నిర్మించాలనీ, ఈ దిశలో మా పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమంలో భాగం కావాలనీ మా పార్టీ దేశంలోని ప్రగతిశీల, ప్రజాస్వామ్య, దేశభక్త, లౌకికవాదులకూ, రచయితలకూ, కళాకారులకూ, న్యాయవాదులకూ, విద్యార్థులకూ, యువతకూ, మానవ హక్కుల, పౌర హక్కుల సంఘాలకూ, కార్మికులకూ, రైతులకూ, చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారులకూ, దళితులకూ, ఆదివాసులకూ, మహిళలకూ, మత మైనారిటీలకూ, ప్రత్యేకించి ముస్లింలకూ, వామపక్ష పార్టీలకూ, శక్తులకూ పిలుపునిస్తున్నది.

- అభయ్, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి

సమస్తం సమాజం

పల్లెలన్నీ తిరిగి పలుగురాళ్ల
పదాలను ఏరుకొచ్చి
గుండె ఊపిరితో కలిపి
మనుసు బిగువుతో
కంటి నీటి జిగురుతో
కాలంతో ముడివేసి వడిపెట్టి
బలమైన భావమనెడి
వడిసెలతో విసిరి కొట్టితే
సమాజం పై ముసిరిన
అన్ని రకాల చీడ పీడ స్వార్థ
దోపిడీ
సమూలంగా కొట్టుకుపోవాలి
అందుకే అరికట్టడానికి
ఆయుధాలతో
సమాజం మధ్యన
మంచె వేసుకొని కూర్చున్నా
కంచె దాటివచ్చే
మానవచీడను కనిపెట్టి
సరికొత్త ఆయుధంతో నిర్మూలిస్తా
అప్పుడప్పుడు
ఎదురు దెబ్బలు తగులుతాయి..
అపవాదాలు అపార్థాలు
అడ్డుపడతాయి
ఓ విప్లవాత్మక
మార్పుకోసం నిత్యం పోరాటమే
సమాజం గుండెపై
సాహిత్యపు జెండా పాతుతా
మానవత్వపు
మనుగడకు ఊపిరిపోస్తా
ఓ సామూహిక
సాహిత్యపుశక్తి స్వరూపంతో
రణానికి సిద్ధంగా మంచెపై
నిలబడి
వంచించే శక్తులను కంచె దాటిస్తా
సాహిత్యాన్ని నిర్వచిస్తూ
సమాజానికి
మకుటమై నిలబడుతా
సమాజానికి ఊతమై
పరిపూర్ణపు జీవితమై నిలబడతా
సమాజానికి సహాయపడని
సాహిత్యం ఎందుకు
మనిషికి మనుగడచూపని
పదాల పరుగెందుకు
ఇది ఎడతెగని వెతుకులాటనే
సమాజం ఓ లోకం
అతివిశాలమైన మహా
గొప్పనగరం
ఇదో మహా అద్భుత పద్మవ్యూహం
కలలు కనాలన్నా
కవితలు రాయాలన్నా
ఈ సమాజాన్ని
దృష్టిలో పెట్టుకోవాలి
ఉద్వేగం ఉప్పొంగినప్పుడు
ఉద్రేకం ఉరకలేసినప్పుడు
నిండైన నిట్టూర్పులతో
సమాజంపైకి నెట్టేస్తాం
సమాజం ఓ మహా ప్రస్థానం...
సమస్తాన్ని తనలో
దాచుకుంటుంది
అన్ని పార్శ్వాలూ తనలోనే
సర్వహృదయ సమాలోచనం
ఇదో కొత్తలోకం మహా
వింతలోకం
క్రాంతి లోకం ఓ శాంతిలోకం
సమస్తానికి మూలాధారం...
సమస్త సమాజంలోనే
కనబడుతుంది!!

అంబటి నారాయణ
నిర్మల్
9849326801

వ్యాయామ విద్య, ఆటలతోనే దృఢత్వం

పాఠశాలకు వెళ్లే పిల్లల్లో అత్యధికులు శారీరక దృఢత్వం లేకుండా బలహీనంగా ఉన్నారని ఓ నివేదిక వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే దీన్ని పరిగణలోకి తీసుకుంటే పాఠశాలల్లో వ్యాయామ విద్య కుంటుపడుతోందని చెప్పాలి. ఇందులో బాలుర కంటే బాలికల పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని పేర్కొనడం శుభసూచికమే. అయినప్పటికీ ఇందులో వ్యత్యాసం ఉండడం వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. వారానికి రెండుసార్లు వ్యాయామ విద్యలో పాల్గొనేవారు మెరుగ్గా ఉంటున్నారని తెలిపిన నివేదికను పరిగణలోకి తీసుకుంటే.. పిల్లల్లు ఆటలతో శారీరక దృఢత్వా(ఫిజికల్ ఫిట్ నెస్)న్ని పొందుతున్నట్లు స్పష్టమవుతుంది. ఇందులో బాలికల స్థితి కొంతమేర మెరుగ్గా ఉండడానికి కారణం ముఖ్యంగా ఇదే. అంతేకాకుండా వారు ఇళ్లల్లో తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా పనిచేయడం, ఆసరాగా నిలవడంతో ఇది సాధ్యపడుతుంది.

బాలురు ఇలాంటి వాటిల్లో అంతగా సమూకత చూపకపోవడం అనేది వారి దృఢత్వ లోపంకు ఓ కారణంగా చెప్పవచ్చు. ఏదేమైనప్పటికీ పాఠశాల పిల్లల శారీరక దృఢత్వం విషయంలో బాలబాలికల్లో ఏమాత్రం వ్యత్యాసం లేకుండా ఉండాలంటే.. క్రమం తప్పకుండా వ్యాయామ బోధన జరగాలి. గతంలో అన్ని పాఠశాలల్లో ప్రతిరోజు ఆటల పిరియడ్ నిర్వహించేవారు. కాలానుగుణంగా అది పూర్తిగా మారింది. ఇక ప్రైవేటు పాఠశాలల్లో ధనార్జనే ధ్యేయంగా బలవంతపు చదువులు కొనసాగిస్తున్నారు. ఆట స్థలాలు లేకుంటే బడులు నడిపిస్తున్నారు. దేశం, తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వ్యాయామ విద్య, ఆటల పీరియడ్ లు ప్రతిరోజు కొనసాగేలా చర్యలు తీసుకోవాలి. తద్వారా పిల్లల్లో దృఢత్వం లోపాలు లేకుండా.. శారీరక, మానసిక దృఢత్వం మెరు

దొంగతనాల నియంత్రణపై పటిష్ఠ నిఘా

- మీ ఇంటి పరిసరాల్లో,కాలనీల్లో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యం
- సిసి కెమెరాల ద్వారా దొంగలను పట్టుకునుటకు అనేక కేసులను త్వరితగతిన చేదించడంలో దోహదపడ్డాయి
- జిల్లా ప్రజలు అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి
- వెంటనే తగు సమచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి:జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, జనవరి 19(జనంసాక్షి): జిల్లాలో దొంగతనాల నియంత్రణ కొరకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబ%శీ%ధనలు తూ.చ తప్పక పాటించవలెను.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి.మీ యొక్క ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి.సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు.మీ యొక్క ఇంటికి,షాపులు, కాలనీలు, పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.పనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్దించుకోవాలి. వాటికిసుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి.నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి.మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి. మీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి.మీ కాలనీల వాసులు" గస్తీ" తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి,ఎప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి.మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించ గలరు.

సమస్య లేని నగరంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే మర్రి

అల్వాల్, జనవరి 19 (జనంసాక్షి): నియోజకవర్గాన్ని సమస్యలు లేకుండా అభివృద్ధి పరుస్తామని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రశాంత్ నగర్ లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తో కలిసి వివిధ కాలనీలను పర్యటించడం జరిగింది. ముఖ్యంగా పాతకాలం నాటి డ్రైనేజీ వ్యవస్థ ఉన్నందున మురుగునీరు రోడ్లపై నిలిచి కాలనీవాసులకు పాదచారులకు చాలాఇబ్బందిగామారుతుంది.అంచలంచెలుగా అభివృద్ధి పనులలో ముందు ఉంచాలనే తన కర్తవ్యం కొత్తచెరువు పూర్తిగా గుర్రపు డెక్క తో నిండి దోమలకు నివాసమై కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అక్కడనే ఉన్న అధికారులకు సమస్యలపై వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సాంబయ్య, మేనేజర్ మల్లికార్జున్, శేఖర్, కాలనీవాసులు అధ్యక్షులు రవీంద్రావు, నరసింహారెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, రాము, లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు డోలి రమేష్, వివిన్ రాజు, సంజీవరెడ్డి, గిరి, హనుమంతు, సురేష్, రాజేందర్, మాధవి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతి కోసమే ఆదానీతో ఒప్పందం

- అభివృద్ధిపైనా బిఆర్ఎస్ నేతల వక్రభాష్యాలు
- బిజెపితో అంటకాగిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమే
- కెటిఆర్,హరీష్ రావులకు నిద్ర పట్టడం లేదు
- ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి స్పష్టీకరణ



హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి): తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగానే పారిశ్రామికవేత్త అదానీని సీఎం రేవంత్ రెడ్డి కలిశారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులు పెట్టేవారు వస్తానంటే వద్దని అంటామా అని ప్రశ్నించారు. దీనికి బిఆర్ఎస్ నేతలు వక్రభాష్యాలు పలుకరుతున్నారని మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస ప్రభుత్వం ఎన్నో చీకటి జీవోలు ఇచ్చింది. రాష్ట్రం బంగారుప్లళెం కాదు.. అప్పుల కుప్పగా మార్చారు. రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారు. రూ.40 వేల కోట్లు వడ్డీలకే పోతోంది. భాజపా తెచ్చిన ప్రతి బిల్లుకు పార్లమెంటులో భారాస మద్దతు ఇచ్చింది. వారి బంధం ఎలాంటిదో మొన్నటి ఎన్నికల్లో కూడా బయటపడిందన్నారు. బిజెపితో బిఆర్ఎస్ అంటకాగిందే తప్ప కాంగ్రెస్ ఎప్పుడూ బిజెపిని దగ్గరకు రానీయలేదన్నారు. ఇరుపార్టీల స్నేహాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారు. అందువల్లే రూ.వేల కోట్లు కుమ్మరించినా.. శాసనసభ ఎన్నికల్లో గులాబీ పార్టీ గెలవలేదన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం అదానిని కలిస్తే తప్పేంటని జూపల్లి న్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్యన్న మైత్రి ప్రజలందరికీ తెలుసునన్నారు. 2018 ఎన్నికలప్పుడు భారాస చాలా హామీలు ఇచ్చి అమలు చేయలేదు. గతంలో విపక్షాలు తెరాసను రెండేళ్ల తర్వాత విమర్శిస్తే.. పసికందును విమర్శిస్తున్నారా అని వాపోయారు. మరి భారాస నేతలు 2 నెలలు కూడా ఎందుకు ఆగలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. అప్పుడే విమర్శలు చేస్తూ..ప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెడుతున్నది ఎవరని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేసింది. మిగతా గ్యారంటీల అమలు కోసమే 'ప్రజా పాలన' నిర్వహించాం. దరఖాస్తుల పరిశీలన పూర్తి కాగానే మిగతావి అమలు చేస్తాం. లోక్‌సభ ఎన్నికల్లో భారాస తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు భయపడుతున్నారు. భారాసను వీడటానికి ఇప్పటికే చాలా మంది సిద్ధంగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీ ప్రతినిధులే అవిశ్వాసాలు పెడుతున్నారు. గత రెండేళ్లలో కృష్ణా బేసిన్‌లో నిండుగా నీరు ఉన్నప్పటికీ సాగుకు నీళ్లివ్వలేదు. ఈ ఏడాది వర్షాలు లేక నాగార్జునసాగర్‌లో జలాలు అడుగంటి పోయాయి. కృష్ణా బేసిన్‌లో నీరు లేనప్పుడు రెండో పంటకు ఇవ్వడం ఎలా సాధ్యం?' అని జూపల్లి అన్నారు. తాము ఎన్ని కల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారు. తమ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చిందని అంటున్నారని బీఆర్ఎస్ తమతో పోటీపడి మరి హామీలు ఇచ్చిందని మరి వాటిని ఎలా అమలు చేసేవారిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పి 2 నెలలు కూడా కాలేదు.. అప్పుడే కేటీఆర్, హరీష్ రావు లు పోటీపడి సమావేశాలు పెడుతున్నారని మంత్రి జూపల్లి విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీ లోకి రావడానికి సిద్ధంగా ఉన్నా.. తాము వద్దనుకుంటున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. దశాబ్దాల పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది సమస్యలు, కష్టాలు తీరుతాయని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ప్రజల సమస్యలను తీర్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించిందని అన్నారు.

కార్మికులు కర్షకులు ఐక్యం కావాలి

మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): కార్మిక,కర్షక వర్గం ఐక్యమై కేంద్రంలో బిజెపిని గద్దెదించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్ లో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక ఐక్యత జిల్లా సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేట్ మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందన్నారు. కనీస వేతనా లను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్టే తీసుకొని మరలా వాటి అమలుకు ప్రయత్నం కొనసాగిస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించ కుండా రైతులను మోసం చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారాలు మోపుతూ, అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేటు కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టిందన్నారు.జనవరి 26న జిల్లా కేంద్రాల్లో టాక్టర్, మోటార్ సైకిల్, ఆటోల ర్యాలీ, ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ ఏకలక్ష్మి, కొప్పుల రజిత,వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ,మందడి రాంరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, ఉప్పలయ్య, సత్యం, శ్రీను, హుస్సేన్,వెంకటేశ్వర్లు, జానయ్య, సైదులు,ముత్యాలు, సాయికుమార్, స్వరాజ్యం, కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 19 (జనంసాక్షి): కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం కృతజ్ఞతయాత్ర లో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీ, రాం రెడ్డి నగర్, డిపి. కాలనీ, ఎస్.ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ సాయి నెస్ట్ అపార్ట్మెంట్స్ లలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అభివృద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానన్నారు. ఇంతటి అఖండ విజయంతో నాపై మరింత భాధ్యత పెరిగిందని, మీరు అందించిన గెలుపుతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ ఛైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందులో మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్..

ఇల్లందు జనవరి 19 (జనంసాక్షి): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఇల్లందు పోలీస్ వారు తనిఖీలు నిర్వహిస్తుండగా7గురు మావోయిస్టు సానుభూతిపరులను అరెస్టు చేసిన ఇల్లందు పోలీస్ సిబ్బంది. కొత్త బస్టాండు వద్ద అనుమానాస్పదంగా ఉన్న 7 గురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 400 జిలిటిన్ స్టిక్స్, 1000 డీటోనేటర్లు, 3 బండిల్ల కార్డెక్స్ వైర్ 25 మీటర్ల సేఫ్టీ ఫ్యూజ్ వైర్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జగిగింది. వారి వివరములు ఇల్లందు మండలానికి చెందిన జాడిపేటి రమేష్, మల్కాన్ గిరి జిల్లా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సున్నం కన్నా, సున్నం గంగా, మదకం లచ్చా, ఖమ్మం జిల్లా సింగరేణి మండలం విశ్వనాథపల్లికి చెందిన బోడస నర్సింహా, మహబూబాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషా, ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామానికి చెందిన ఆలకుంట వెంకన్న వీరిని అరెస్టు చేయడం జరిగిందని ఇల్లందు సిఐటి కర్ణాకర్ వెల్లడించారు.

జీవో నెంబర్ 59ను దుర్వినిచేసిన వ్యక్తిపై చర్యలు చేపట్టండి

రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే అరటిపూడి ఆదేశం

శేరిలింగంపల్లి, జనవరి 19 (జనంసాక్షి) : రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన వ్యవహరించిన ఓ వ్యక్తిపై కఠిన చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ పరిధి నానక్ రాంగూడాలోని సర్వే నెంబర్ 149లో జీవో నెంబర్ 59 ని లెసుగుగా ఉపయోగించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని దిగమింగేసాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. నానక్ రామ్ గూడాలో 59 జీవో దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని స్థానికులనుండి తెలుసుకున్న ఎమ్మెల్యే ఇందులో భాగంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ఇతర నాయకులతోకలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే జీఓ నెంబర్ 59ను పూర్తిగా దుర్వినియోగం చేసిన విషయాన్ని గ్రహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడాలో గల సర్వే నెంబర్ 149లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని జీఓ నెంబర్ 59ను ఆసరాగా చేసుకుని ఓ వ్యక్తి ఒక్కోరికి వేలాదిగజాల స్థలాన్ని రాసిచ్చేశారని, ఇందులో ప్రధాన పాత్ర సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకుడు ప్రధాన సూత్రధారి పి. సురేందర్ మరియు అతని కుటుంబ సభ్యులు ఉన్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బినామిల పేర్లమీదుగా వందలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేసుకున్నాడని, ఆ తరువాత కొన్ని గంటలలోపే కొన్ని ప్రైవేటు భవననిర్మాణ సంస్థలకు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తదితరులు ఆరోపించారు. ప్రభుత్వ జిఓ 59 కి విరుద్ధంగా భారీ స్థాయిలో ప్రభుత్వ భూమిని సదరు వ్యక్తులు రెగ్యులరైజ్ చేసుకోవడం జరిగిందని, ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఈ తతంగం జరిగినట్టు తెలుస్తుందని వారు పేర్కొన్నారు. అక్రమంగా ప్రభుత్వ జీవో కు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేసిన స్థలాన్ని వెంటనే రద్దు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిస్థితులను సరిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న కోట్లాది రూపాయల విలువచేసే వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జారాయుళ్లు ఇష్టానుసారంగా కబ్జాచేసి జీఓ 59 కింద రెగ్యులరైజ్ చేయించుకోవడం జరిగిందని, కనీసం స్థల పరిశీలనకూడా లేకుండానే రెవెన్యూ అధికారులు కన్వినియెన్స్ డీడ్ చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జీవో నెంబర్ 59 క్రింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను పునః సమీక్షించి దోషులుగా ఎవ్వరు తేలినా కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని, స్థానిక ప్రజా ప్రతినిధిగా ఈ విషయంలో తిథి వరకు పోరాటం కొనసాగించి గజం భూమిని కూడా అన్యాక్రాంతం కాకుండా కాపాడుతానని ఈ సందర్భంగా హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అనుమానంతో మహిళ హత్య

కేసును చేదించిన వికారాబాద్ పోలీసులు

వికారాబాద్ రూరల్ జనవరి 19 జనంసాక్షి: అక్రమ సంబంధం అనుమానంతో మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి శుక్రవారం తెలిపారు. చేవెళ్ల గ్రామానికి చెందిన అనసూయ కి ధరూర్ మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన తలారి బాబుకి మూడు సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉండేదని.గత ఆరు నెలల క్రితం అనసూయ కి నిందితుడు బాబుకి మధ్య మృతురాలు అనసూయ ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో గొడవ జరగడంతో అనసూయని మట్టు పెట్టాలని పథకం ప్రకారం వికారాబాద్ మండలం పులిమద్ది గ్రామంలో తలారి రాజు అక్క ఉండడంతో అక్కడికి వెళ్దామని చెప్పి మార్గమధ్యలో అనసూయ కి మద్యం తాగించి చీరతో గొంతు బిగించి చంపి..మృతురాలిని గుర్తుపట్టకుండా ఉండేందుకు పెట్రోల్ పోసి తగలబెట్టాడు నిందితుడు. బాబు గతంలో కూడా హత్య కేసులో నిందితుడుగా ఉన్నాడు.మూడు బృందాలకు ఏర్పడి కేసును చేదించిన పోలీసులను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అభినందించారు.

20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈ నెల 20, 21వ తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ దిశగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ 18 సంవత్స రాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రత్యేక క్యాంపెయిన్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని,18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు కానివారు ఓటరు జాబితాలో తమ పేరు నమోదుకు, చిరునామా తదితర సవరణల గురించి జిల్లాలో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఓటరు జాబితా సవరణ గురించి చేసిన షెడ్యూల్లో ఈ స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితా సంబందిత ఫారం (6, 8) లతో ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ నమోదుకు, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పు, సవరణలు ఇతర అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గౌతమ్ కోరారు.

గురుకుల పాఠశాల అభివృద్ధికీ కృషి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు జనవరి 19 (జనంసాక్షి): గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాండూర్ మున్సిపల్‌పరిదిలోని రాజీవ్ కాలనీలో మస్జిద్ ప్రాంగణంలో ముస్లిం పెద్దలతో కలసి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆన్లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ కోసం చేపట్టిన ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని తాండూర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని గురుకులను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అలాగే మండల కేంద్రాల్లో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసే విధంగా మా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని రాష్ట్రంలో నే బడి లేని ఊరు ఉండకూడదు అని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి తాండూర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మైనారిటీ పాఠశాల ప్రిన్సిపాల్ గంగయ్య, పాఠశాల సిబ్బంది, కొడంగల్ మైనారిటీ కళాశాల సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కె.శశాంక

ఇబ్రహీంపట్నం, జనవరి 19 (జనంసాక్షి) ఈ నెలాఖరు వరకు సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనంలోని సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ మిల్లింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కె.శశాంక పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం మేర సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ

ఆరెకటికెల అభివృద్ధికి కృషి చేస్తా..

ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఆరెకటికెల అభివృద్ధికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆరెకటికెల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ జీ, కృష్ణ జీ, శ్రీనివాసులు జీ, నరేష్ జీ, నారంజీ, అశోక్ జి తదితరులు పాల్గొన్నారు. ఏకలవ్య ఎరుకల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహబూబ్ నగర్ జిల్లా ఏకలవ్య ఎరుకల సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం అధ్యక్షుడు రాగిరి నర్సింహులు, కుమార్, ఎ. శ్రీనివాస్, నర్సింహులు, డాక్టర్ ప్రవీణ్, సుక్కన, రవి తదితరులు పాల్గొన్నారు. యోగాలో విజయం సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే అనుకున్నది సాధించాలన్న తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యోగలో జాతీయ స్థాయి లో రాణించి అవార్డు పొందిన చిన్నారులు స్వప్న , సుప్రజ లను ఆయన సన్మానించి , అభినందించారు. చిన్న వయసులోనే పెద్ద విజయం సాధించి జిల్లా కీర్తిని చాటారని ఆయన అన్నారు. భవిష్యత్తు లో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, వెంకట్రాములు, గంగాధర్, దత్తురావు, బాల నర్సింహులు, చంద్రశేఖర్, సాయి కుమార్, సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో శ్రీశ్రీశ్రీ చింతలపూరి మఠం ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని , వారి హయాంలో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ల్యాండ్ , శాండ్ మాఫియాలుగా మారారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ చింతలపూరి మఠం ముఖద్వారం ప్రారంభోత్సవం, షష్టిపూర్తి మహోత్సవం, 216 హోమ హోమగుండాలచే రుద్రయాగం మరియు ధర్మజాగృతి సభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే 6 గ్యారంటీల్లోని రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసి చూపించామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని, మా కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, త్వరలోనే మిగతా నాలుగు గ్యారెంటీ పథకాలను కూడా ప్రజలకు అందజేస్తామన్నారు. దేవాలయాలు, మఠాలు ప్రశాంతతకు నిలయాలని ప్రజలు వాటి పట్ల దైవభక్తి కలిగి ఉండాలని మంత్రి సూచించారు. అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలకు, మఠాలకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమం అనంతరం స్వామి వారు మంత్రినీ, ఎమ్మెల్యేలను ఆశీర్వదించారు. అనంతరం మంత్రి , ఎమ్మెల్యేలతో కలిసి గ్రామంలోనీ శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ధర్మజాగృతి సభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి , వీర్లపల్లి శంకర్, జి. మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మొదటిసారిగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహబూబ్ నగర్ జిల్లాకు విచ్చేయడం వల్ల ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి జి మధుసూదన్ రెడ్డి రాజేష్ రెడ్డి వీర్లపల్లి శంకర్ లు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జనవరి19 (జనంసాక్షి)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇవాళ కలుసుకున్నారు. భట్టి నివాసం ప్రజాభవన్ లో ఇవాళ మధ్యాహ్నం ఉపముఖ్యమంత్రిని కలుసుకుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వడంలో సహకరించాలని కోరారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు.

నారాయణపేట జిల్లా అధ్యక్షుడుగా జలంధర్ రెడ్డి

ధన్యవాదాలు తెలిపిన మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడుగా మాడిరెడ్డి జలంధర్ రెడ్డి నీ నియమిస్తూ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.సుధీర్ఘ కాలంగా జిల్లా అధ్యక్షుడుగా పని చేసిన పి.శ్రీనివాస్ ను తొలగించి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిని పార్టీ నియమించింది. పార్టీనీ మరింత బలోపేతం చేయడంలో భాగంగా కొత్త అధ్యక్షుడిని నియమించడం పట్ల మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాస్ స్వాగతిస్తూ పార్టీకి సహకరించిన కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తను 2020లో అధ్యక్షునిగా అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నియమించారని కరోనా సమయంలో పార్టీ ఆదేశాలు పాటిస్తూ ప్రజలకు అండగా ఉంటూ పార్టీనీ బలోపేతం చేశానని ఆతరువాత బండి సంజయ్ నేతృత్వంలో పాదయాత్రను దిగ్విజయం చేశామని తెలిపారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ప్రతిభ కనబరిచామని అన్నారు.తనను జిల్లా అధ్యక్షుడుగా కొనసాగించిన రాష్ట్ర పార్టీకి, సహకరించిన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీని మరింత బలోపేతం చేస్తా బిజలంధర్ రెడ్డి

నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు గా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ తన పై ఉంచిన బాధ్యతను వమ్ము చేయకుండా పార్టీని మరింత బలోపేతం చేస్తానని జిల్లా నూతన అధ్యక్షుడు మాడిరెడ్డి జలంధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ఆభ్యర్థి గెలుపు కోసం పోరాడతానని అందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

బాల్య వివాహాలు నిర్మూలించి బాలిక అభివృద్ధి చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశువు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలిక దినోత్సవం భేటీ బచావో బేటి పడావో కార్యక్రమానికి ఎస్పి యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 18 ఏళ్లు దాటాక వివాహం జరిపించేలా అవగాహన కల్పించాలన్నారు. తరచూ ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని తెలిపారు. నారాయణపేట మక్తల్ మద్దూర్ లలో ఓపెన్ స్కూల్స్ నడుస్తున్నాయని తెలిపారు. సఖి లో 30 కేసులు నమోదు కాగా వాటినీ పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే పూజారిపై కేసులు తప్పవు అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలన్నారు షీ టీమ్‌లు బాగానే పనిచేస్తున్నాయని బాలిక మండలి పై అవగాహనా చేయాలన్నారు. ప్రతి పెళ్లి మీ సేవలో రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. సైక్రియాటిస్ట్ సైకాలజీ అవగాహన కల్పించాలన్నారు. కేసులను ఫాలో అప్ చేయాలి అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ఆర్‌డిఓ, రామచందర్, పోలీస్ అధికారులు, డిడబ్ల్యుఓ వేణుగోపాల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కలెక్టరు రాజర్షి షా

మెదక్ బ్యూరో జనవరి 19 జనంసాక్షి

పదవతరగతి, ఇంర్‌లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా అధ్యాపకులు , తల్లితండ్రులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచవరంలో పదవ తరగతి విద్యార్థుల తల్లి తండ్రులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మాచవరంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది. ఈ రెండు నెలల కాలం మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్యమాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్-ప్రణాళిక గురించి వారితో ముచ్చటించాడు జరిగింది. జిల్లా విద్యాశాఖ రాధా కిషన్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నీలకంఠం, మాచవరం సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయ బృందం పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం మెదక్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సత్యనారాయణ తో సందర్శించారు. కళాశాలలో అధ్యాపకులతో సిలబస్,విద్యార్థుల హాజరు, %బా.దీ.జ.ణ% గ్రూపు గా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయి నీ తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి, అధ్యాపకులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించడం దైవసంకల్పం

గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు టీ నాగరాజు గౌడ్

కల్వకుర్తి జనవరి 19(జనం సాక్షి)

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవసంకల్పంగా భావించాలని గౌడ సంక్షేమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు తిరుమన్ దాసు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గట్టు తిరుపతయ్య గౌడ్ రూ.10 వేలు, బాదేపల్లి బాలరాజు గౌడ్ రూ.5 వేల చొప్పున నగదు ను అందజేశారు. ఆలయానికి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉడుతాల వెంకటయ్య గౌడ్, అయిల నాగేష్ గౌడ్, చిల్వెరు వెంకటయ్య గౌడ్, తిరుమన్ దాసు అశోక్ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు చిట్టి లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

స్నేహమంటే ఇదే !

అనారోగ్యంతో ఉన్న స్నేహితునికి ఆర్థిక సాయం అందించిన పదవ తరగతి స్నేహితులు

వీపనగండ్ల, జనవరి 20 (జనం సాక్షి).

వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన విగ్నేష్ అనే (దివ్యాంగుడు)యువకుడు కొన్ని సంవత్సరాల నుండి ఇంటర్నెట్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఇంటర్నెట్ కేంద్రం నుండి ఇంటికి వెళ్తూ కింద పడిపోయి అనారోగ్యం పాలయ్యారు. దీనితో వికలాంగుడైన విగ్నేష్ మంచానికి పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న 1999 - 2000 సంవత్సర పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి తమ స్నేహితునికి అండగా నిలవాలని ఉద్దేశంతో శుక్రవారం 53000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మేము తోడుగా ఉంటామని స్నేహితునికి మనోధైర్యం ఇచ్చారు. తనకు ఆర్థిక సహాయం అందించిన పదవ తరగతి స్నేహితులకు విగ్నేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సువర్ణ, సురేందర్ గౌడ్, నరేందర్, రాజు, కురుమయ్య, రంజిత్, గంగులు, నారాయణ, ప్రవీణ్, రాముడు, చిన్న రాముడు, గణపతి, మీసాల వీరస్వామి, నరసింహ తదితరులు ఉన్నారు.

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి నివాసానికి విచ్చేసిన హర్యానా డిప్యూటీ సీఎం దుష్యంత్ చౌతల

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

హర్యానా డిప్యూటీ సీఎం దుష్యంత్ చౌతల శుక్రవారం హైదరాబాదులోని నందగిరి హిల్స్ లో ఉన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి నివాసానికి మర్యాదపూర్వకంగా విచ్చేశారు . హర్యానా డిప్యూటీ సీఎంను జితేందర్ రెడ్డి , ఆయన కుమారుడు ఏపీ మిథున్ రెడ్డి , మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి లు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు . ఈ సందర్భంగా వారితో వివిధ కార్యక్రమాల గురించి చర్చించినట్లు సమాచారం.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం, స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ,జాతీయ ఓటరు దినోత్సవం ఏర్పాట్ల పై టెలి కాన్ఫరెన్స్

మెదక్ బ్యూరో జనవరి 19 జనంసాక్షి

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా అధికారులకు , తహశీల్దార్లు ,మున్సిపల్ అధికారులలతో, ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం,స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024,జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం పై శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ నెల 20, 21 శని, అది వారాలలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాలు, తహశీల్దార్ కార్యాలయలు, ఆర్డీఓ, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరంలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి జిల్లాలో బాగా ప్రచారం చేయాలని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని, గ్రామ స్థాయిలో చాటింపు వేయాలన్నారు. నూతన ఓటరు నమోదు కోసం తయారుచేసిన కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఫర్నిచర్,త్రాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోగ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారినీ నిరంతరం పర్యవేక్షణ కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. 1జనవరి ,2024 వరకు 18 సం: నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి అని,సరైన గుర్తింపు కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రాల్లో హాజరుకావాలని, థర్డ్ జెండర్, మహిళలు క్రీడాకారులను ఓటరు నమోదు లో భాగస్వామ్యం చేయాలన్నారు. చిరునామా మార్పు, డబుల్ ఎంట్రీ,ఫోటో మార్పులు చేర్పులు ఉంటే సరిచేయలన్నరు. మరణించిన వారి వివరాలు రికార్డ్ చేయాలని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం లో ఫామ్ 6,7,8 లు ఉంటాయన్నారు. నూతన ఓటరుగా నమోదు చేసుకున్న వారి వివరాలు 22 వ తేదీ లోపు ఆన్లైన్ పూర్తి చేయాలన్నారు. ఇది చివరి అవకాశం కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలని ,జిల్లా ,మండల పరిధిలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని విద్య సంస్థల్లో వ్యాస రచన,చిత్ర లేఖనం,పోటీలు నిర్వహించలని ,జాతీయ ఓటరు దినోత్సవంను నూతన ఓటరుగా నమోదు చేసుకున్న వారితో పండగల జరుపుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డ్‌లు అందచేయలన్నరు. జాతీయ ఓటరు దినోత్సవం రోజు భుత్,గ్రామ , స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

దోమ్మాటలో టోర్నమెంట్ ముగింపు

- ఆటలలో గెలుపు, ఓటములు సహజం

దౌల్తాబాద్ జనవరి 19(జనం సాక్షి)

మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఎంపీటీసీ గన్నమనేని లక్ష్మీ మోహన్ రావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభించిన గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం గురువారం జరిగింది. గెలుపొందిన జట్టులకు జ్ఞాపికలతో పాటు నగదు బహుమతి అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని యువకులను ప్రోత్సహించడం కోసం ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొన్నారని మోహన్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్ర సత్యం, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్,దొమ్మాట మాజీ సర్పంచ్ కరికే శంకర్,ఖలీక్, సాజిత్,పురుషోత్తం,నర్ర శ్రీకాంత్,నక్క సురేష్,పంజ ప్రశాంత్,చిన్నముత్తి రాజు, జ్ఞానేష్, కరుణాకర్,అభీ,పర్షి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతర లో ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ సమ్మేళం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మేడారం లో పర్యటించిన టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ డెవలప్మెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్

ములుగు ప్రతినిధి, జనవరి19 (జనంసాక్షి):
మేడారం జాతర లో ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ సమ్మేళం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం కేంద్ర పర్యాటక, సంస్కృతి అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ డెవలప్మెంట్ అరుణ్ కుమార్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మేడారం లోని ట్రైబల్ మ్యూజియం, హరిత హోటల్ ను సందర్శించారు.మేడారం లో జరగబోయే శ్రీ సమ్మక్క సారమ్మ జాతరలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్,హ్యాండీక్రాఫ్స్ సమ్మేళం చేసి వాటి ప్రదర్శన చేయడం జరుగుతుందని టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అరుణ్ తెలిపారు. జాతర సమయంలో దేశవ్యాప్తం గా 20 మంది ట్రైబల్ కళాకారులు సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి వాటిని అమ్మకాలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు.సెంట్రల్ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో థీమ్ ఫెవిలియం ఏర్పాటు చేయడం జరుగుతుందని,దీనిలో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన సాంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరలో ఏర్పాటు చేయబోయే గిరిజన కళాకృత సమ్మేళనానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గిరిజన కళాకారుల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అనంతరం టెక్స్టైల్స్ మంత్రి శాఖ డైరెక్టర్ అరుణ్ వనదేవతలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎండోమెంట్ నిర్వహణ అధికారి రాజేందర్,ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు,డిపిఓ వెంకయ్య, ఐటిడిఏ ఎస్ఓ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర

అడ్డుకోకుంటే అసులకే మోసం వస్తుంది
తెలంగాణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే ప్రమాదం
ప్రాజెక్టులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదే
తెలంగాణ ఉద్యమం జరిగిందే నీటి కోసం
మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి):
తెలంగాణ ఉద్యమం జరిగింది నీటి కోసమని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించే కుట్ర జరుగు తోందని దుయ్యబట్టారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగిస్తే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. జాతీయ ప్రాజెక్టు తెస్తామని ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఉన్న ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు.నీళ్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని సూచించారు. కెఆర్ఎంబికి అప్పగించాలన్న నిర్ణయాన్ని గతంలో తాము వ్యతిరేకించామన్నారు. కెఆర్ఎంబితో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని తాము వాదించామని, అపెక్స్ కమిటీకి అప్పగించాలని తాము గట్టిగా చెప్పామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేసే సమయంలోనే ప్రణాళిక సంఘం కొన్ని షరతులు పెట్టిందని, శ్రీశైలంలో 830 అడుగుల నీటిమట్టం నిర్వహించాలని సూచించింద న్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై గతంలో తమ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టిందని హరీష్ రావు వివరించారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. నెలలోగా ఉమ్మడి ప్రాజెక్టులు కృష్ణా రివర్ మేనెజ్ మెంట్ బోర్డు పరిధిలోకి వెళతాయనే వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. లేదంటే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడాల్సి వస్తోందని అభిప్రాయ పడ్డారు.తెలంగాణ ఉద్యమం చేసిందే నీళ్ల కోసం అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. కేఆర్ఎంబీకి సంబంధించి గతంలో తమపై కూడా ఒత్తిడి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. 264 మెగా వాట్స్ విద్యుత్ శ్రీశైలంలో ఉత్పత్తి చేసి సాగర్‌కు నీటిని విడుదల చేయాలని తాము కోరామని వివరించారు. ఆ సూచనలు పాటించకుంటే ప్రాజెక్టులు విలీనం చేయమని తేల్చి చెప్పామని వివరించారు. కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగిస్తే రాష్ట్రానికి భారీ నష్టం జరుగుతుందని హరీశ్ రావు అంటున్నారు. హైడల్ పవర్ జనరేషన్‌లో

ఏడు మండలాలు ఏపీలో కలిపి సీలేరు ప్రాజెక్టును పక్క రాష్ట్రానికి అప్పగించారని ధ్వజమెత్తారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాయని విరుచుకుపడ్డారు. పోతిరెడ్డిపాడు ద్వారా గోదావరి డెల్టాకు నీటిని తరలిస్తే సాగర్ ఆయకట్టు దెబ్బ తింటుందని తెలిపారు. ప్రాజెక్టులు ఐఖీఓః చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. కాళేశ్వరంలో మేడిగడ్డ నుంచి ఇప్పుడు కూడా నీరు తెచ్చుకోవచ్చని హరీశ్ రావు సూచించారు. గోదావరిలో 5 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని వివరించారు. ఆ నీటిని లిఫ్ట్ చేసి రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. కాళేశ్వరం పంప్ హౌజుల్లో మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో నడుపుతున్నారని తెలిపారు. దీని వల్ల మోటార్లు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహాలు తీసుకుని మోటార్లు నడపాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ ప్రాజెక్ట్ తీసుకొస్తామని ఢిల్లీ వెళ్లి, ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

మీడియా సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

ములుగు ప్రతినిధి, జనవరి19 (జనంసాక్షి):
శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టి.టి. డి. కళ్యాణ మండపంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మీడియా కవరేజీ నిమిత్తం ఏర్పాటు చేయనున్న మీడియా సెంటర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర కీర్తి ప్రతిష్టలు నలుమూలలా తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, కవరేజ్ కు వచ్చే జర్నలిస్టులకు ఎప్పటి కప్పుడు వార్తలు పంపుట లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాల తో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని, భవనంలో చేయవలసిన మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫీక్,ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు,ఐటీడీఏ ఎస్ఓ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు ప్రతినిధి, జనవరి 19 (జనంసాక్షి):
మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ మేడారం లోని జంపన్న వాగు ప్రాంతాలలోని పారిశుద్ధ్య పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో మేడారం జాతరకు ముందస్తుగా మొక్కులు చెల్లించే భక్తుల సంఖ్య పెరుగుతుందని జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో భక్తులు పుణ్య స్నానాలను ఆచరిస్తారు,కాబట్టి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.జాతర కు వచ్చే భక్తులకు నిరంతరం మరుగుదొడ్లు,మూత్ర శాలలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,ఐటిడిఏ ఎస్ఓ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

కేస్లాపూర్‌లో సందడే సందడి

నాగోబా జాతరకు సర్వం సిద్ధం

ఆదిలాబాద్, జనవరి 19 **(జనంసాక్షి):**
నాగోబా జాతర ప్రాంతంలో సందడి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధుల రాకపోకలు, పనులతో ఇక్కడంతా పండగ వాతావరణం నెలకొంది. కేస్లాపూర్‌లో ఈ నెల మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో ప్రారంభం అయ్యాయి. నాగోబా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు హాజరవుతున్నారు. ప్రధానంగా గోండులు అత్యంత పవిత్రంగా భవించే జాతర కావడంతో ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తోంది. నాగోబా దర్శనం కోసం వచ్చే ప్రముఖులకు భక్తుల నుంచి ఇబ్బందులు ఎదురు కాకుండా చూస్తున్నారు. గిరిజనుల సంప్రదాయ సంస్కృతికి సంబంధించిన ఆటలపోటీల నిర్వహణపై శ్రద్ధ తీసుకున్నారు.నాగోబా ఆలయంతోపాటు అవసరం ఉన్న చోట్లల్లో ప్రత్యేక బ్యారికేడ్లను ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతొ జాతర సందడిగా మారింది. ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని స్థానిక నేతలు అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంద న్నారు. నాగోబా జాతర ఉత్సవాలు నిర్వహణతోపాటు చేపట్టే అభివృద్ధికి నిధులు మంజురు చేసిందన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా పండుగలను జరుపుకో వాలన్నారు. మెస్రం వంశీయులు నిర్వహించే ప్రత్యేక పూజలతోపాటు వారి సంప్రదాయాలు చాలా బాగున్నాయన్నారు. ఆదివాసీ గిరిజనులు తమ సంస్కృతిని ఇలాగే ముందుకు తీసుకుపోవాలన్నారు. నాగోబా జాతరలో

పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

మూడు దశబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాటం

ఎస్సీ వర్గకరణకు మందకృష్ణ అలుపెరగని పోరు
కమిటీ ఏర్పాటుతో సమస్యకు దక్కనున్న పరిష్కారం

హైదరాబాద్,జనవరి 19(జనంసాక్షి):
ఎస్సీ వర్గీకరణపై కేంద్రంలో కదలిక వచ్చింది. దీనిపై అధ్యయనంతో పాటు వివిధ వర్గాల అభిప్రాయాలు తీసుకునేందుకు కేంద్రం ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో ఐదుగురు సభ్యులు ఉంటారు. దీనికి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నాయకత్వంలో కమిటీ పనిచేయ నుంది. దీంతో దశాబ్దాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని మందకృష్ణ మాదిగా అన్నారు. ఈ మేరకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో జరిగిన సభలో ప్రధాని మోదీ దీనిపై హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం కమిటీ నియమిస్తున్నట్లుగా ప్రధాని మోదీ అదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లకు ఇప్పుడు కమిటీ ఏర్పాటు అయింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గత 30 ఏళ్లుగా ఈ వర్గీకరణ కోసం పోరాడుతోంది. దీన్ని మందకృష్ణ మాదిగ ప్రారంభించారు. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందని హైదరాబాద్ సభలో మోదీ హామీ ఇచ్చారు. ఈ పక్రియను వీలైనంత త్వరగా పరిష్కరించ డానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగలకు సాధికారత కల్పించడానికి ఓ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. మాదిగలు తెలుగు రాష్ట్రాలైన్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని షెడ్యూల్డ్ కులాలలో (ఎస్సీ) ఎక్కువ భాగం ఉన్నారు. దీనివల్ల ఉద్యోగాలు సహా ఇతర విషయాల్లో రిజర్వేషన్లు, ఇతర బెనిఫిట్స్ తమకు అందడం లేదని వాదన వారిలో ఉంది. అందుకే ఎమ్మార్పీఎస్ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతోంది.రాజీవ్ గౌబా నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం అందులో పలు కీలకమైన శాఖలకు స్థానం కల్పించింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, న్యాయశాఖ, గిరిజన శాఖ కార్యదర్శులను భాగం చేసింది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించింది. కేంద్ర ఆదేశాల మేరకు త్వరగా రిపోర్టు ఇవ్వడానికి సమాయత్తమైన కమిటీ.. ఈ నెల 22న తొలిసారిగా సమావేశం కానుంది. ప్రభుత్వానికి త్వరగా రిపోర్ట్ ఇవ్వడానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో సబ్-కేటగిరైజేషన్ పక్రియలో భాగంగా ఒక కమిటీని త్వరగా ఏర్పాటు చేయాలని నవంబరు 24నే కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఇతర సీనియర్ అధికారులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించారు.

ఎన్ఐటిలో ప్రారంభమైన టెక్నో జియాన్

పలు ఈవెంట్లతో పాల్గొన్న విద్యార్థులు

వరంగల్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి):
వరంగల్ నగరంలోని ఎన్ ఐ టి లో మూడు రోజులపాటు నిర్వహించే టెక్నో జియాన్ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఈవెంట్‌లు ప్రారంభమయ్యాయి. 8 ఈవెంట్‌లలో మొదటి రౌండ్ టెక్నో జియాన్ ప్రారంభోత్సవానికి ముందు నిర్వహించారు:కొన్ని ఉత్తేజకరమైన ఈవెంట్‌ల సారాంశం ఈ విధంగా ఉంది.ట్రేడింగ్ పిట్: స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ యొక్క డైనమిక్ ప్రపంచంలో విద్యార్థులకు అనుభవాన్ని అందించడానికి ట్రేడింగ్ పిట్ నిర్వహించబడుతుంది. ఇందులో పాల్గొనేవారు నిజ-సమయ స్టాక్ ట్రేడింగ్ దృశ్యాలలో పాల్గొంటారు. పాల్గొనేవారు స్టాక్ మార్కెట్లలో నిజ సమయంలో పెట్టుబడి పెట్టే అనుభూతిని పొందుతారు మరియు ఎక్కువ డబ్బు సంపాదించిన విద్యార్థులు విజేతలుగా ప్రకటించబడతారు.ఆర్బిక్స్: ఉపగ్రహ ప్రయోగాలు మరియు అంతరిక్ష వికిరణాల ద్వారా ఉత్పన్నమయ్యే ఇ-వ్యర్థాల వల్ పెరుగుతున్న సవాళ్లను నిర్వహించడానికి కొన్ని గ్రౌండ్ బ్రేకింగ్ ఆలోచనలను ప్రదర్శించడంలో విద్యార్థుల నుండి పాల్గొనడాన్ని ఆర్బిక్స్ ప్రోత్సహిస్తుంది. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై తమ ఆలోచనలను వివరించారు.

క్రాక్ ది క్వెరీ: క్రాక్ ది క్వెరీ అనేది ఎస్ క్యూ ఎల్ కోడింగ్ పోటీ, ఇందులో పాల్గొనేవారు ఎస్ క్యూ ఎల్ ఉపయోగించి సవాళ్లను ఎదుర్కొంటారు.

ఇన్నోచెమ్: సస్టైనబిలిటీ మరియు పర్యావరణాన్ని ప్రోత్సహించడానికి,

విద్యార్థులు పరిశోధన కథనాలను ప్రదర్శించారు. వారు సుస్థిరత అంశాలలో వివిధ అంశాలను ప్రదర్శించారు.

క్రియేటివ్ రోబోటిక్స్: కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సిఎంసి) మెషిన్ ఉపయోగించి అనుకూల డిజిటల్ ఇమేజ్‌లు రూపొందించబడ్డాయి.
వివిధ పాఠశాలల విద్యార్థులు తమ నమూనాలను పాల్గొనేవారికి అందించడం మొదటి రోజు ఆకర్షణ. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొంటున్నారని, రేపు ఎక్కువ మంది విద్యార్థులు వస్తారని అంచనా వేస్తున్నారు .రేపు, అనేక కార్యక్రమాలతో పాటు, ఎన్ ఐ టి వరంగల్‌లోని మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన వాహన ప్రదర్శన, అతిథి ఉపన్యాసాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించబడతాయి.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి):
ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకై పనిచేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నెల 15వ తేదిన నుండి వచ్చే నెల ఫిబ్రవరి 14వ తారీఖు నిర్వహింబడే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయబడిరది. రాష్ట్ర రోడ్డు రవాణా విభాగం, పోలీసు అధికారులు, స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్, బులియన్ మర్కెట్, ఇతర వ్యాపార సముదాలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశం వ్యాప్తంగా గంటకు యాబ్కెకి పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే ఇందులో 19మంది మరణిస్తున్నారని. రోజు రోజుకి వాహనాల సంఖ్య ఘననీయంగా పెరుగడంతో అదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. ఈ ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రమవుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజలు సైతం భాగస్వాములు కావాలని. ఇందుకోసం ముందుస్తూ ప్రణాళిక రూపోందించుకోవాల్సిన అవసరం వుందని, ఇందుకోసం హై స్పీడ్ వాహనాల వినియోగంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదాలపై అవగాన కల్పించాలని, అలాగే అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రిమించడం లాంటి చర్యలకు వాహనదారులు పాల్పడకుండా కళాశాల విధ్యార్థులతో పాటు, ప్రజలకు అవగాహన తరగతులను నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై జాతీయ, స్టేట్ ప్రధాన రోడ్డు మార్గాలను కలిపే రోడ్లకు అనుసంధానమైన గ్రామాల్లో రోడ్డ సేఫ్టీ కమీటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాలను శాతాన్ని తగ్గించగలమని. ప్యాసింజర్ వాహనాలదారుల్లో మార్పు వచ్చే సంబంధిత అధికారులు తగు చర్యలుతీసుకోవాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్ సెఫ్టీ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్

రవి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులు పలుసూచనలు చేసారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై రవాణా శాఖ రూపోందించిన వాల్‌పోస్టర్లు కరప్రతాలను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పురుషోత్తం, ఆర్టీఓ రంగరావు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, యం.వి.ఐలు రమేష్ రాథోడ్,రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, బిలియన్ మార్కెట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌తో ఇతర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

వివిధ రకాల మొక్కలతో హరిత ప్రాంగణంగా కలెక్టరేట్

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

వరంగల్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి):
శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల పూల మొక్కలతో పాటు, ఆకర్షణీయ మైన మొక్కలను ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో నాటారు.ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణం లో మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ పదివేల మొక్కలను నాటి హరిత ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకం మైన వాతావరణం ఉండే విధంగా వివిధ రకాల మొ క్కలను నాటడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణ మొత్తం పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉట్టిపడే విధంగా

వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని నాటిన మొక్కల సంరక్షణకు ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఎప్పుడు పచ్చదనంతో కళకళలాడే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి.గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 జనవరి 2024

త్యాగాల కోసం పుట్టిన పార్టీ

కమ్యూనిస్టు పార్టీ

చిలుకూరు, జనవరి 19 (జనంసాక్షి):
త్యాగాల కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కొత్తగూడెం సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్డ నరసయ్య 25వ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఎలాంటి అవకతవకలకు బెదిరిపోవద్దన్నారు. రానున్న రోజులు కమ్యూనిస్టు పార్టీ రోజులని ఎప్పటికీ మర్చిపోవద్దు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల అధికార కాలంలో కమ్యూనిస్టులు ఉనికిని కోల్పోయారని ఇక కమ్యూనిస్టులకు భవిష్యత్తు లేదని కమ్యూనిస్టులు ఒకరికొకరు కలుసుకునే అవకాశం లేదని అన్న వారందరికీ కొత్తగూడెం నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి గెలుపు వారందరికీ వర్తిస్తుందన్నారు. కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్న సమయంలో సిపిఎం పార్టీ, ఎంఎల్ పార్టీ, అనేక రకాల కమ్యూనిస్టు పార్టీలు తనకు సహాయ సహకారంగా గెలవడానికి కృషి చేశాయని తెలిపారు. కొత్తగూడెంలో ఒక చిన్న పొరపాటు వలన మెజార్టీ తగ్గింది తప్ప లేకపోతే 45 వేల మెజార్టీ వచ్చేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఒకటవడానికి ఇది నిదర్శనమని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపాలిటీ డైరెక్టర్లు ఎక్కువ స్థానాల్లో పోటీ చేసి గెలవాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలో పార్టీ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారికి ఇవే మన ఇచ్చే ఘనమైన నివాళులు అని ఆయన తెలిపారు. ఈ భాగంలోనే దొడ్డ నర్సయ్య 25వ వర్ధంతి సందర్భంగా ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషిచేసి ఘనమైన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

ఖమ్మం అర్బన్, జనవరి 19 (జనంసాక్షి):
గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అదనపు కలెక్టరు డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల తో ఈ నెల 26న పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అమలవుచున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టరే సందేశం తయారుకు నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, స్టేజి ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖలు నిర్వహించే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మీద స్టాల్స్ ఏర్పాటు, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీకి కార్యాచరణ చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను ప్రతిపాదనలు సమర్పించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి శ్రీనివాసు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుమ, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, జిల్లా సాంఖ్యిక సంక్షేమ శాఖ అధికారి కె.సత్యనారాయణ, ఎస్సీకార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డ్రైరెక్టర్ నవీన్, జిల్లా ఉపాధికల్పనాధికారి కె.శ్రీరామ్ మత్సశాఖ ఏడి అంజనేయ స్వామి, పశుసంవర్ధక శాఖ జె.డి వేణుమనోహర్‌రావు, జిల్లా రవాణా శాఖ అధికారి గౌస్‌పాషా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జి.అనసూయ, కార్మిక శాఖ అధికారి వెంగమాంబ, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, ఏసిపి గణేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అయోధ్య కోసం 22న సెలవు ఇవ్వాలి

అక్షింతల్లో రకాలు ఉండవని బండి వ్యాఖ్య

కరీంనగర్, జనవరి 19 (జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సూచించారు. అయోధ్య రామాలయ ప్రతిష్ట కోసం సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రామ మందిర నిర్మాణ నిధి సేకరణలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. అక్షింతల్లో రకాలు వుండవని, రేషన్ బియ్యం అని వక్రీకరించడం తగదని హితవుపలికారు. దైవ కార్యాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కోరితే బాసుమతి బియ్యం పంపుతామని బండి సంజయ్ అన్నారు.

మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలి : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి):
ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, మెరుగైన సేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, నేల కొండపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి లను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బంది హాజ రును పరిశీలించారు. రోగులకు అందు తున్న సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ లో సౌకర్యాల కల్పనతో పాటు, స్పెషాలిటీ వైద్యుల కేటాయింపు చేసినట్లు తెలిపారు. గైనిక్, అనేస్తేషియా, చైల్డ్ ప్రత్యేక వైద్యులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఆసుపత్రిలో 24%ఇ%7 వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని, బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. వైద్యుల పేర్లతో బోర్డులు ప్రదర్శించా లన్నారు. నైట్ డ్యూటీ చార్ట్ పేర్లు, ఫోన్ నెంబర్లతో సహా ప్రదర్శించాల న్నారు. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పా టు జరుగుతున్నట్లు, నెల రోజుల్లో ఆపరేషన్లు చేపట్ట నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించుటకు అన్ని చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. మంగళ, డా. రాజశేఖర్, డా.రాజేష్, డా. శ్రావణ్, నేల కొండపల్లి ఎంపిడివో జమునా రెడ్డి, తహసీల్దార్ అనురాధబాయి, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆడిటోరియం పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 19(జనంసాక్షి) :
అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో పర్యటించి, బౌద్ధ స్థూపం వద్ద రూ. కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రం, శ్రీ భక్త రామదాసు ధ్యాన మందిరం వద్ద రూ. 2 కోట్లతో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. విడిది కేంద్రం వద్ద పనులు పూర్తి కాకపోవడంపై అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పనులకు సంబంధించి సామాగ్రి రావాలని, కూలీలతో పనుల పురోగతిపై ఫోటోలు పోస్ట్ చేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆయన తెలిపారు.
రోజువారి కార్యా చరణ ప్రణాళిక, పనుల పూర్తికి షెడ్యూల్ సమర్పించాలన్నారు. రెండు నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తిచేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఆడిటో రియం పనులు ముమ్మరంగా జరుగు తున్నట్లు, డోర్స్, కిటికీలు, ఫ్లోరింగ్ పనులు ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. 5 ఫిబ్రవరి కల్లా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

నేలకొండపలి, జనవరి 19(జనంసాక్షి)
ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. రెగ్యులర్ గా కళాశాలకు వస్తున్నది, తరగతులు జరుగుతున్న తీరు, లెక్చరర్లు అన్ని సబ్జెక్ట్ లకు ఉన్నది అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు ఇచ్చారా, పరీక్షలకు సన్నద్ధం అయ్యారా, ఐఐటి, జెఇఇ బుక్స్ ఇస్తున్నారా, ఇంటర్ తదుపరి ఏ కోర్స్ చేయదలచింది, ఏ కళాశాలలో చేరదలచింది అడిగి తెలుసుకున్నారు. ముందే భవిష్యత్ లక్ష్యం పై పూర్తి అవగాహనకు రావాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్, ఎంసెట్ ఓరియెంట్ గా తరగతుల నిర్వహణ ఉండాలన్నారు. లైబ్రరీలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులతో నీట్, ఎంసెట్ కి అప్లై చేయించాలన్నారు. ఇంటర్ కెరీర్ ఎంపికకు వారధి అని, విద్యార్థులకు భవిష్యత్ కెరీర్ పై అవగాహన కల్పించాలన్నారు. డ్రాప్ అవుట్ లు లేకుండా చూడాలన్నారు. సౌకర్యాల పరంగా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఆయన అన్నారు.

అధ్యాపకులు తమ స్వంత పిల్లలపై ఎలాగైతే శ్రద్ధ తీసుకుంటారో, అలాగే కళాశాల పిల్లలపై శ్రద్ధ పెట్టాలని, వారి భవిష్యత్ తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, సంరక్షించాలన్నారు. పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. పరంజ్యోతి, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, నేలకొండపల్లి ఎంపిడివో జమునా రెడ్డి, తహసీల్దార్ అనురాధ బాయి, అధికారులు తదితరులు ఉన్నారు.

మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులు నిర్వర్తించగలం: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మంజిల్లా బ్యూరో,జనవరి 19 (జనంసాక్షి):
15 రోజుల పాటు జరిగే సిటీ ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది మొబిలైజేషన్ కార్యక్రమం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం ప్రారంభిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమి షనర్ ముందుగా సెర్మోనియల్ పరేడ్ గౌరవ వందనం స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ..పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ పని చేస్తారని ఆశిస్తున్నమన్నారు .రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబిలైజేషన్ ఆర్మూర్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు ఫిజికల్ గా ఫిట్నెస్ కలిగి మానసిక ఉల్లాసం ఉంటుందని తద్వారా జవాబుదారిగా విధులు నిర్వహించేం దుకు సాధ్యమవుతుందనిఅన్నారు. పది హేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణ పొందిన మెళుకువలను నివృత్తి చేసు కుంటూ ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ,కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలు పరిష్కరించేందుకు విధిగా సమస్యలు తెలుసుకుంటామని వివరించారు. శిక్షణ కాలం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అందులో భాగంగానే సెర్మోనియల్ పరేడ్ లో అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ఉ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు ,శ్రీశైలం, తిరుపతి, సురేష్ పాల్గొన్నారు.

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

స్పెషల్ క్లాసులు నిర్వహించాలి

ఇమాంపేట కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పదవ తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శుక్రవారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట కేజీబీవీని సందర్శించారు.పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. బోధిస్తున్న విధానాన్ని, సబ్జెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యతో పాటుగా ఇతర అంశాలలో వారికి ఉన్న ఆసక్తిని ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని అన్ని కేజీబీవీలలో వాటర్, టాయిలెట్స్ అన్ని చోట్ల రిపేరు చేసి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ పనుల నిమిత్తం కేజీబీవీలలోని ఎస్ఓ లకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని కేజీబీవీలలో ఆటలు,నాటక రంగాలలో నైపుణ్యత సాధించేందుకు పిఈటి , మాస్టర్లను తాత్కాలిక పద్ధతిలో నియమించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటుగా అన్ని రంగాలలో నైపుణ్యత సాధించాలని అన్నారు.మార్చి14 నుండి జరిగే 10వ తరగతి పరీక్షలకు గాను స్పెషల్ క్లాసులు నిర్వహించాలని, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గమనించి వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని, స్కూల్ హెచ్ఎంలు వారిని నిరంతరం గమనిస్తూ బాగా చదివించి ప్రతి రెండు రోజులకు ఒకసారి ప్రత్యేక పరీక్ష నిర్వహించాలన్నారు. 23 మండలాలలో మానిటరింగ్ చేయుటకు మానిటరింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేయాలని డిఈఓ అశోక్ కు తెలిపారు. టీమ్స్ మండలంలో పర్యటించినప్పుడు స్పెషల్ ఆఫీసర్స్ తో పాటుగా టీం అధికారులు కూడా పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి స్పెషల్ క్లాసులు జరుగుతున్న తీరును పరిశీలించాలని అన్నారు.మైనార్టీ విద్యార్థులు అరబిక్ టీచర్ కావాలని కోరుగా వెంటనే తాత్కాలిక అరబిక్ టీచర్ నియామకం చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ అనితకు తెలిపారు. చదువుతో పాటుగా ఇతర అంశాలలో వారి ఆసక్తిని అడిగి తెలుసుకున్నారు. అన్ని రంగాల్లో ముందుండాలని కలెక్టర్ సూచించారు. బాగా చదివి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.ఈ కార్య క్రమంలో డిఈఓ అశోక్, ఎస్ఓ అనిత, కేజీబీవీ సెక్టోరియల్ ఆఫీసర్ వై.రాంబాబు,టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓల్వో బస్సు టైరు ఊడి మంటలు

డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు

మహబూబ్ నగర్, జనవరి 19 (జనంసాక్షి):
జిల్లాలోని అడ్డాకుల 44వ జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. అడ్డాకుల సబ్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి 44 పై కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న వోల్వో బస్సువేగంగా వెళ్తున్న క్రమంలో టైరు ఊడిపోయి మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తతో బస్సును రోడ్డు పక్కన ఆపి మంటలార్పడంతో ప్రమాదం తప్పింది. బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. తృటిలో భారీ ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వేములవాడకు పెరిగిన భక్తుల రద్దీ

వేములవాడ,జనవరి19 (జనంసాక్షి):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తుండటంతో భక్తులు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. మేడారం వెళ్లే భక్తులు ముందుగా రాజన్నకు మొక్కులు సమర్పిస్తారు. ఇక్కడ మొక్కులు తీర్చుకుని మేడారం బయలుదేరుతారు. ఈ క్రమంలో వేములవాడకు భక్తుల రాక పెరిగింది. వేకువజామునే భక్తులు స్నానాలు చేసి, రాజన్నకు ప్రీతికరమైన కోడెమొక్కును చెల్లించారు. పలువురు భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. కాగా, గర్భాలయంలో ఆర్జిత సేవలు, అన్నపూజలను అధికారులు రద్దు చేశారు. స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది.

మదర్సాలో ఘర్షణ..ఓ బాలుడు మృతి

రంగారెడ్డి, జనవరి 19 (జనంసాక్షి):
రంగారెడ్డి జిల్లా నార్సింగిలో విషాదం చోటుచేసుకున్నది. నార్సింగి అల్కాపురి కాలనీలో ఉన్న మదర్సాలో విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. దీంతో బాలుడు మృతిచెందాడు. బీహార్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మదర్సాలో ఉంటున్నారు. గురువారం రాత్రి చిన్న వివాదంలో పన్నెండ్ల మహ్మద్ రకీమ్‌పై తోటి విద్యార్థులు దాడిచేశారు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో మదర్సా సిబ్బంది రకీమ్‌ను హుటాహుటిన గోల్కొండలోని దవాఖానకు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలి పారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమించాలంటూ మైనర్ బాలుడి దాడి

కత్తిదాడిలో గాయపడ్డ ఇద్దరు అమ్మాయిలు

భయంతో రైలుపట్టాలపై పడి బాలుడు ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి): ప్రేమించాలంటూ అమ్మాయిలను యువకులు వేధింపులకు గురిచేసిన ఘటనలు ఇంకా చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కొందరు తాము ప్రేమించామని చెప్పుకుంటూ.. అందుకు నిరాక రించిన అమ్మాయిలపై దాడి చేయడమే కాకుండా.. ఆపై తమ ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే నగరంలో చోటు చేసుకుంది. అంబర్‌పేటలో దారుణం జరిగింది. మైనర్ అమ్మాయిపై ఓ బాలుడు కత్తితో దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. అంతేకాకుండా బాలుడు కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమించాలని మైనర్ అమ్మాయిపై బాలుడు కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన మరొక అమ్మాయిపై కూడా బాలుడు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. మైనర్ అమ్మాయిలపై దాడి తర్వాత తీవ్ర భయాందోళనకు గురైన సదరు బాలుడు ఆపై బలవన్మరణానికి పాల్పడ్డాడు. విద్యానగర్ రైల్వే ట్రాక్‌పై పడుకుని బాలుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వా స్పత్రికి తరలించారు. అలాగే గాయపడిన అమ్మాయిలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కొత్త పథకాల జోరు..!

కొత్త పథకాలతో మ్యూచువల్ ఫండ్ సంస్థలు మదుపరులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో పలు వైవిధ్యమైన పథకాలు ఉంటున్నాయి. కొన్ని సూచీ ఫండ్లను ఆవిష్కరిస్తే..మరికొన్ని థీమ్యాటిక్ పథకాలను తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అందుబాటులోకి వచ్చిన పలు ఫండ్లను పరిశీలిద్దాం..

వైట్‌వోక్ క్యాపిటల్.. రెండు పథకాలు

వైట్‌వోక్ క్యాపిటల్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒకేసారి రెండు కొత్త పథకాలు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో ఒకటి వైట్‌వోక్ క్యాపిటల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్, మరోటి వైట్‌వోక్ క్యాపిటల్ ఫార్మా అండ్ హెల్త్ కేర్ ఫండ్. ఈ రెండూ థీమ్యాటిక్ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకాలు కావటం ప్రత్యేకత. ఈ రెండు పథకాల ఎన్ఎఫ్ఓ (న్యూ ఫండ్ ఆఫర్) ముగింపు తేదీ ఈ నెల 30. బ్యాంకింగ్ ఫండ్‌లో కనీస పెట్టుబడి రూ.100. హెల్త్‌కేర్ ఫండ్‌లో కనీస పెట్టుబడి రూ.500. బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగానికి చెందిన కంపెనీల్లో మదుపు చేసి లాభాలు ఆర్జించడం వైట్‌వోక్ క్యాపిటల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ ప్రధాన వ్యూహం. అదే విధంగా ఫార్మా, హెల్త్‌కేర్ రంగాలకు చెందిన కంపెనీలపై వైట్‌వోక్ క్యాపిటల్ ఫార్మా అండ్ హెల్త్‌కేర్ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్..

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ ఒక ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ నిఫ్టీ 50 వాల్యూ ఇండెక్స్ ఫండ్ అనే ఈ పథకం ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 29. కనీస పెట్టుబడి రూ.100. నిఫ్టీ 50 వాల్యూ 20 ఇండెక్స్‌తో ఈ పథకం పనితీరును పోల్చి చూస్తారు. ఈ సూచీలోని కంపెనీలపైనే ప్రధానంగా ఈ పథకం పెట్టుబడి పెడుతుంది. ఇవన్నీ బ్లూచిప్ కంపెనీలే కావటం ప్రత్యేకత. రిటర్న్ ఆన్ క్యాపిటల్ ఎంప్లాయ్డ్ (ఆర్ఓసీఈ), పీఈ నిష్పత్తి, ప్రైస్ టు బుక్ వ్యాల్యూ నిష్పత్తి, డివిడెండ్ ఈల్డ్.. తదితర వివిధ ప్రమాణాలను విశ్లేషించి పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోను సిద్ధం చేస్తారు. గత ఏడాది, మూడేళ్లు, అయిదేళ్ల కాలంలో నిఫ్టీ 50 సూచీ కంటే నిఫ్టీ 20 టీఆర్ఐ సూచీ అధిక వృద్ధిని నమోదు చేసిన విషయం ఈ సందర్భంగా గమనార్హం. అందువల్ల ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ ఈ కొత్త పథకాన్ని తీసుకొచ్చింది.

ప్రభుత్వ బ్యాంకుల్లో...

హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ నుంచి ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్) ఒకటి కొత్తగా అందుబాటులోకి వస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఈటీఎఫ్ అనే ఈ పథకం ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 23. ఎన్ఎఫ్ఓలో కనీస పెట్టుబడి రూ.500. దీర్ఘకాలం పాటు మదుపు చేయాలనుకునే వారికి ఇది అనువుగా ఉంటుంది. హెచ్‌డీఎఫ్‌సీ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్‌తో ఈ పథకం పనితీరును పోల్చి చూస్తారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకులపై ఈ పథకం పెట్టుబడులు ఉంటాయి.

మిరే అసెట్ నుంచి..

మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ ఒక నూతన మల్టీ అసెట్ ఫండ్‌ను ఆవిష్కరించింది. మిరే అసెట్ మల్టీ అసెట్ అలకేషన్ అనే ఈ పథకం ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 24. ఇది హైబ్రిడ్ తరగతికి చెందిన పథకం. ఈక్విటీ షేర్లతోపాటు, రుణ పత్రాలు, బంగారం-వెండి ఈటీఎఫ్‌లు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ కమొడిటీ డెరివేటివ్స్‌లలో పెట్టుబడులు పెట్టి, లాభాలు ఆర్జించే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఎన్ఎఫ్ఓలో కనీసం రూ.5,000 పెట్టుబడి పెట్టాలి. విభిన్నమైన పెట్టుబడి పత్రాలపై పెట్టుబడులు ఉండాలనుకునే మదుపరులకు ఇది అనుకూలం.

ఎస్‌బీఐ నిఫ్టీ 50..

ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ నిఫ్టీ 50లోని షేర్లపై పెట్టుబడి పెట్టి, లాభాలు ఆర్జించే ఇండెక్స్ ఫండ్‌ను రూపొందించింది. ఎస్‌బీఐ నిఫ్టీ 50 ఈక్వల్ వెయిట్ ఇండెక్స్ ఫండ్ అనే ఈ పథకం ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 29. కనీస పెట్టుబడి రూ.5,000. ఇది ఇండెక్స్ తరగతికి చెందిన ఓపెన్ ఎండెడ్ పథకం. లార్జ్ క్యాప్ షేర్లతో పోర్ట్‌ఫోలియో ఉంటుంది. కాబట్టి, దీర్ఘకాలంలో నష్టభయం తక్కువగా ఉంటుంది.

మోతీలాల్ ఓస్వాల్ లార్జ్ క్యాప్ ఫండ్

ఒక లార్జ్ క్యాప్ ఫండ్ కొత్తగా మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ నుంచి అందుబాటులోకి వస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ లార్జ్ క్యాప్ ఫండ్ అనే ఈ పథకం ప్రధానంగా పెద్ద కంపెనీలపైన మాత్రమే పెట్టుబడి పెట్టే ఓపెన్ ఎండెడ్ పథకం కావటం ప్రత్యేకత. ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 31. ఈ మ్యూచువల్ ఫండ్ పథకం పోర్ట్‌ఫోలియోలో 80 శాతం వరకూ 'నిఫ్టీ 100 లార్జ్ క్యాప్' కంపెనీలే ఉంటాయి. మిగిలిన 20 శాతం కోసం, మిడ్/స్మాల్ క్యాప్ తరగతులకు చెందిన కంపెనీలను పరిగణనలోకి తీసుకుంటారు. దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పనితీరు కనబరుస్తున్న నేపథ్యంలో వివిధ రంగాల్లో అగ్రగామిగా ఉన్న కంపెనీలు (ప్రధానంగా లార్జ్ క్యాప్ తరగతికి చెందినవి...) మెరుగైన పనితీరు ప్రదర్శించే అవకాశం ఉంటుంది. అందువల్ల లార్జ్ క్యాప్ పథకాల్లో మదుపరులకు లాభాలు వచ్చే వీలు కనిపిస్తోంది.

బంధన్ మ్యూచువల్..

బంధన్ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ అనే కొత్త పథకాన్ని బంధన్ మ్యూచువల్ ఫండ్ (%వీబ్ఖుశ్రీ ఖీబఅం%) తీసుకొచ్చింది. ఎన్ఎఫ్ఓ ముగింపు తేదీ ఈ నెల 24. కనీస పెట్టుబడి రూ.1,000. అన్ని తరగతులకు చెందిన పెట్టుబడి పత్రాలపై (ఈక్విటీ, రుణ పత్రాలు, బంగారం, వెండి తదితరాలు...) ఇది పెట్టుబడులు పెడుతుంది. తద్వారా తక్కువ రిస్కుతో స్థిరమైన లాభాలు ఆర్జించాలనేది ఈ పథకం లక్ష్యం.

అమెరికా వెలుపల బోయింగ్ అతిపెద్ద క్యాంపస్..

బెంగళూరులో ప్రారంభించిన మోదీ

బెంగళూరు జనం సాక్షి:

ప్రపంచ విమానయాన మార్కెట్‌కు భారత్ నూతన శక్తిని అందించనుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ (%వీ వీశీఎఅ%) అన్నారు. శుక్రవారం ఆయన కర్ణాటక రాజధాని బెంగళూరులో పర్యటించారు. దేవనహల్లిలోని బోయింగ్ ఇండియా, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్ క్యాంపస్‌ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "దేశంలో విమానయానానికి డిమాండ్ పెరిగింది. దీంతో ఎయిర్‌లైన్లు వందల విమానాల కోసం ఆర్డర్లు చేయాల్సి వస్తోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా భారత్ అవతరించింది. రాబోయే దశాబ్ద కాలంలో ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అవుతుంది. ప్రపంచ విమానయాన మార్కెట్‌కు మన దేశం నూతన శక్తిని అందించనుంది" అని మోదీ అన్నారు. వైమానిక రంగంలో మహిళ పాత్ర గురించి ప్రధాని ప్రస్తావించారు. "మహిళా నేతృత్వంలో అభివృద్ధికి సమయం వచ్చింది. ప్రస్తుతం దేశంలో ఉన్న పైలట్లలో 15 శాతం మహిళలే. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది మూడు రెట్లు ఎక్కువ" అని ప్రధాని తెలిపారు. స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) విద్యకు మన దేశం హబ్‌గా మారిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3 విజయం భారతీయుల శాస్త్రీయ దృక్పథాన్ని పెంచిందన్నారు. రూ.1600కోట్ల వ్యయంతో బోయింగ్ ఇండియా, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్ క్యాంపస్‌ను దేవనహల్లిలో 43 ఎకరాల్లో నిర్మించారు. భారత్‌లో అంతరిక్ష, వాణిజ్య, రక్షణరంగాలకు అవసరమైన ఉత్పత్తులను ఇందులో తయారు చేయనున్నారు. ఈ సెంటర్‌తో దాదాపు ఐదు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.

వరుస నష్టాలకు బ్రేక్.. లాభాలతో ముగిసిన సూచీలు

ముంబయి జనం సాక్షి:

మూడు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ మార్కెట్లు కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా వెల్లువెత్తిన కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఫలితంగా శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు 500 పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ 21,600 మార్క్ దాటింది. క్రితం సెషన్‌లో 71,186 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్ ఈ ఉదయం 600 పాయింట్లకు పైగా లాభంతో 71,786.74 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఒక దశలో 71,895.64 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. మధ్యలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో కాస్త ఒత్తిడికి గురైన సూచీ చివరకు 496.37 పాయింట్లు లాభపడి 71,683.23 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 160.15 పాయింట్లు పెరిగి 21,622.40 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి 83.06గా ముగిసింది. నేటి ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు రాణించాయి. నిఫ్టీలో ఓఎన్జీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్ షేర్లు లాభపడగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, దివిస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టపోయాయి. ఆటో, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, లోహ, చమురు రంగ సూచీలు 1-2శాతం మేర పెరిగాయి.

ఐఐటీ, ఐఐఎం విద్యార్థులను అందుకే నియమించుకోలేదు

జెరోదా సీఈఓ

స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జెరోదాలో పనిచేసే వారిలో ఐఐటీ, ఐఐఎం విద్యార్థులు లేకపోవడానికి గల కారణాన్ని కంపెనీ సీఈఓ నితిన్ కామత్ తెలిపారు. ఐఐటీ, ఐఐఎం విద్యార్థుల ప్రాధాన్యతల మేరకు సంస్థ ఆర్థిక పరిస్థితి సరితూగలేదన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎకనామిక్స్ అండ్ పబ్లిక్ పాలసీ శేఖర్ తోమర్‌తో జరిపిన సంభాషణలో కామత్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'మా కంపెనీలో ఐఐటీ, ఐఐఎంలో చదివిన వారిని నియమించుకోకూడదనే విధానమేమీ లేదు. సంస్థను ప్రారంభించిన మొదటి కొన్ని సంవత్సరాల వరకు మా దగ్గర సరిపడా నిధులు లేవు. ఇక వారంతా భారీ వేతనం ఆశించి వస్తారు. ఈ కారణంగానే ఐఐటీ, ఐఐఎం విద్యార్థులను నియమించుకోలేదు' అని కామత్ అన్నారు. ఎంబీఏ (%వీదీూ%) స్కూల్స్ పని చేసే విధానం గురించి మాట్లాడారు. 'ఎంబీఏ పూర్తి చేసిన వెంటనే ఏం చేయాలో విద్యార్థులు ముందే నిర్ణయించుకుంటారు. రాబోయే మూడేళ్లలో నేను ఇలా ఉండాలి, ఐదేళ్లలో ఇంత మొత్తంలో డబ్బు సంపాదించాలి అని వారు ఆలోచిస్తుంటారు. ఇలాంటి కోర్సులు చేయడానికి చాలా డబ్బు ఖర్చు చేస్తున్నారు. వారి ఆర్థిక భారాన్ని అర్థం చేసుకోగలను' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. డే ట్రేడింగ్ గురించి కామత్ మాట్లాడారు. తాను కెరియర్ ప్రారంభంలో డే ట్రేడింగ్ చేసేవాడినని తెలిపారు. 'డే ట్రేడింగ్ అనేది డబ్బు సంపాదించటానికి అత్యంత కష్టతరమైన ప్రదేశమైనా, చాలా సులువైనది అనే భ్రమను కలిగిస్తుంది. కానీ డే ట్రేడింగ్ ఖాతా తెరవడం మాత్రమే సులభమైన విషయం అని అనుకుంటున్నాను' అని ఆయన అన్నారు.

'లొకేషన్ మార్కర్'గా విక్రమ్ ల్యాండర్.. నిద్రాణ స్థితిలోనూ సేవలు..!

బెంగళూరు జనం సాక్షి:

జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టి.. సరికొత్త చరిత్ర సృష్టించిన భారత్.. ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోంది. నిర్దేశించిన లక్ష్యాలకు మించి పని చేసిన చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్..నిద్రాణ స్థితిలోనూ సేవలందిస్తున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తాజాగా వెల్లడించింది. ల్యాండర్‌లోని 'ది లేజర్ రెస్ట్రో రిఫ్లెక్టర్ ఎరే' (ఎల్ఆర్ఏ) పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంపై 'లొకేషన్ మార్కర్'గా పని చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ఎల్ఆర్ఏ నుంచి గతేడాది డిసెంబర్ 12న అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కి చెందిన లూనార్ రికనైసెన్స్ ఆర్బిటర్ (ఎల్ఆర్ఓ) సంకేతాలను గుర్తించినట్లు ఇస్రో పేర్కొంది. అంతర్జాతీయ సహకార ఒప్పందంలో భాగంగా నాసాకి చెందిన ఎల్ఆర్ఏను విక్రమ్ ల్యాండర్‌లో పొందుపరిచారు. ఇందులో అర్ధగోళాకార ఆకృతిలో 8 కార్నర్ క్యూబ్ రిఫ్లెక్టర్లు ఉంటాయి. ఏదైనా అంతరిక్ష నౌక ద్వారా విడుదలైన లేజర్ కిరణాలను రిఫ్లెక్ట్ (వికిరణం) చేయడం ద్వారా ఉనికిని తెలియజేసేందుకు ఇవి సహకరిస్తాయి. దీని బరువు 20 గ్రాములు. దశాబ్దాల పాటు సేవలు అందించేలా దీనిని రూపొందించారు. చంద్రయాన్-3 ప్రాజెక్టులో భాగంగా ఇస్రో రూపొందించిన విక్రమ్ ల్యాండర్ ఆగస్టు 23, 2023న చంద్రుడి దక్షిణధ్రువంపై విజయవంతంగా దిగిన సంగతి తెలిసిందే. ప్రజ్ఞాన్ రోవర్‌తో కలిసి 14 రోజుల పాటు విస్తృత పరిశోధనలు చేసిన విక్రమ్.. కీలక సమాచారాన్ని భూమికి చేరవేసింది. అంతరిక్ష రంగంలో ప్రబల శక్తులుగా పేరున్న అమెరికా, రష్యా, చైనా సైతం అసాధ్యమని భావించిన దాన్ని సుసాధ్యం చేసి చూపించింది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా అవతరించింది. చంద్రయాన్ -3 అన్వేషణ ప్రారంభమైనప్పటి నుంచి అనేక ఎల్ఆర్ఏలు పని చేయడం మొదలుపెట్టినప్పటికీ.. ప్రస్తుతానికి ఒక్కటి మాత్రమే అందుబాటులో ఉందని ఇస్రో పేర్కొంది. చంద్రుడి ఉపరితలంపై 'లొకేషన్ మార్కర్'గా పని చేస్తూ.. భవిష్యత్ పరిశోధనలకు ఇది మార్గనిర్దేశం చేస్తుందని తెలిపింది.

ప్రపంచ సుందరి పోటీలకు భారత్ ఆతిథ్యం

(2017లో భారత్ నుంచి 'మిస్ వరల్డ్' కిరీటం దక్కించుకున్న మానుషి చిల్లర్)

దిల్లీ జనం సాక్షి:

భారత్‌కు అరుదైన అవకాశం లభించింది. 71వ ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మేరకు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్‌పర్సన్, సీఈఓ జూలియా మోర్లే అధికారిక 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "మిస్ వరల్డ్ ఆతిథ్య దేశంగా భారత్‌ను ప్రకటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. అందం, వైవిధ్యం, సాధికారత కలగలిపిన ఈ అద్భుత వేడుకను ఆస్వాదించేందుకు సిద్ధమవ్వండి" అని రాసుకొచ్చారు. తాజా నిర్ణయంతో 28 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచ సుందరి పోటీలకు భారత్ వేదికగా నిలుస్తోంది. చివరిసారిగా 1996లో బెంగళూరులో ఈ పోటీలు నిర్వహించారు. 1966లో భారత్‌కు చెందిన రీటా ఫారియా తొలిసారి ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత 1994లో ఐశ్వర్యరాయ్ బచ్చన్, 1997లో దయానా హేడెన్, 1999లో యుక్తా ముఖీ, 2000లో ప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్ 'మిస్ వరల్డ్'గా ఎంపికయ్యారు. 2022లో చివరిసారిగా నిర్వహించిన పోటీల్లో పోలెండ్‌కు చెందిన కరోలినా బిలాస్కా విజేతగా నిలిచారు. ఈ ఏడాది గెలుపొందిన వారికి ఆమె ప్రపంచ సుందరి కిరీటాన్ని బహూకరించనున్నారు. ఈ ఈవెంట్‌లో 130కి పైగా దేశాల నుంచి పోటీదారులు పాల్గొని తమ అందాలతో పాటు ప్రతిభను ప్రదర్శించేందుకు పోటీ పడనున్నారు. ఫిబ్రవరి 18 నుంచి మార్చి 9 వరకు దిల్లీలోని భారత్ మండపం, ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనున్నారు. ఫైనల్స్ ముంబయిలో జరగనున్నాయి. భారత్‌లోని విలువలు, భిన్నత్వంలో ఏకత్వం, గౌరవం, ప్రేమ, దయ, ఇవన్నీ ఈ ఈవెంట్ ద్వారా ప్రపంచానికి చూపించాలనుకుంటున్నట్లు మోర్లే తెలిపారు. సంప్రదాయ అందాల పోటీలకు అతీతంగా తొలిసారిగా మిస్ వరల్డ్ ఈవెంట్‌ను 1951లో నిర్వహించారు. కేవలం అందం మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పును తీసుకొచ్చే సామర్థ్యం, తెలివితేటలు ఉన్నవారిని గుర్తించి సత్కరించడం దీని ముఖ్య ఉద్దేశం. మార్చి 9న నిర్వహించే ఫైనల్ పోటీలను రాత్రి 7.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చు.

లాలూ, తేజస్వీ యాదవ్‌లకు మరోసారి ఈడీ సమన్లు

పట్నా జనం సాక్షి:

బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్, ఆయన తండ్రి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి సమన్లు జారీచేశారు. భూములు తీసుకుని.. బదులుగా రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టారన్న ఆరోపణలతో నమోదైన మనీ లాండరింగ్ కేసులో తండ్రీ కొడుకులను విచారించనున్నారు. ఇందుకోసం పాట్నాలోని ఈడీ కార్యాలయానికి రావాలని సమన్లలో పేర్కొన్నారు. జనవరి 29న లాలూ ప్రసాద్‌యాదవ్, ఆ మరుసటి రోజు (జనవరి 30న) తేజస్వీ యాదవ్ తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈడీ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ సమన్లను లాలూ సతీమణి, మాజీ సీఎం రబ్రీ దేవి నివాసంలో ఈడీ అధికారుల బృందం అందజేసింది. ఇదే కేసులో వీరిద్దరి వాంగ్మూలాలు నమోదు చేసేందుకు గత నెల డిసెంబర్‌లో సమన్లు జారీ చేసినా ఇద్దరూ విచారణకు హాజరు కాలేదు. యూపీఏ-1 ప్రభుత్వంలో లాలూ కేంద్ర రైల్వేమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి తాజాగా మరోసారి ఈడీ సమన్లు జారీ చేసింది.

కాగితపు జెండాల్ని ఇష్టానుసారం పడేయొద్దు.. రాష్ట్రాలకు కేంద్రం లేఖ

కాగితపు జెండాల్ని ఇష్టానుసారం పడేయొద్దు.. రాష్ట్రాలకు కేంద్రం లేఖ

దిల్లీ జనం సాక్షి:

భారత గణతంత్ర వేడుకల వేళ జాతీయ జెండాల వినియోగానికి సంబంధించి కేంద్ర హోంశాఖ కొన్ని కీలక సూచనలు చేసింది. ఈ మేరకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ఓ సర్క్యులర్ జారీ చేసింది. ప్రముఖ జాతీయ దినోత్సవాలు, సాంస్కృతిక, క్రీడా సంబంధిత కార్యక్రమాల్లో వినియోగించే కాగితపు జెండాలను ఈవెంట్లు పూర్తయ్యాక నేలపై ఇష్టానుసారం విసిరేయడం వంటి చర్యల్ని నిరోధించాలని కోరింది. వాటిని గౌరవ ప్రదంగా డిస్పోజ్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. త్రివర్ణపతాకం దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొంది. దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరింది. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియాలోని పార్ట్-%××% పేరా 2.2లోని క్లాజ్ ప్రకారం.. జాతీయ, సాంస్కృతిక, క్రీడా సంబంధిత కార్యక్రమాల్లో కాగితంతో తయారుచేసిన జాతీయ పతాకాలను ఈవెంట్ పూర్తయ్యాక నేలపై పడేయకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి. మువ్వన్నెల పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా వాటిని డిస్పోజ్ చేసేలా చూడాలని కేంద్రం ఆ లేఖలో పేర్కొంది. మరోవైపు, ఈ ఏడాది జనవరి 26న భారత్ 75వ రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించుకుంటోంది. ఈ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు. ఈ ఏడాది దిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించనున్న వేడుకలు ప్రత్యేకంగా నిలవనున్నాయి. తొలిసారిగా సరిహద్దు భద్రతా దళం మహిళా సైనిక బృందం కవాతు చేయనుంది. మొత్తం 144 మంది బీఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ కమాండెంట్ ర్యాంక్ అధికారిణి నేతృత్వం వహిస్తారు. గణతంత్ర వేడుకల నేపథ్యంలో ఇప్పటికే దేశ రాజధానిలో దిల్లీ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20.01.2024

జనవరి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలు నిర్వహణ

జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

పెద్దపల్లి(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లాలో జనవరి 19 నుంచి జనవరి 24 వరకు జాతీయ బాలికలవారోత్స వాలను నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 24 వరకు జాతీయ బాలికల వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ సమన్వయంతో జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలు, గురుకుల బాలికల విద్యాలయాలు, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లోని విద్యార్థులకు వ్యాస రచన, క్రీడా పోటీలు, డ్రాయింగ్, స్పీచ్, పేరెంట్స్ మీటింగ్, బేటి బచావో,బేటి పడావో జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తా

– బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా రాజ నర్సయ్య

పెద్దపల్లి,జనవరి 19(జనంసాక్షి) : బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఇరికిల్ల రాజ నర్సయ్య నియాకమయ్యారు. తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి, నియోజక వర్గ ఇంచార్జులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బీఎస్పీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొట్టే రాజు, మొలుమూరి చంద్రశేఖర్, తోట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

పెద్దపల్లి (జనంసాక్షి) : జనవరి 20, జనవరి 21న పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం 2024 లో భాగంగా జనవరి 20 , 21 తేదీలలో రెండు రోజులు పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

గ్రానైట్ యజమానుల ఇష్టారాజ్యం

ఇబ్బందుల్లో సాగు రైతులు ● మామూళ్ల మత్తులో ఎస్సారెస్పీ అధికారులు.
ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వేడుక



కరీంనగర్ బ్యూరో జనవరి 19 (జనంసాక్షి) : గ్రానైట్ యజమానుల ఇష్టారాజ్యం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ రైతులను సాగునీటి కోసం ఇబ్బందులు పెడుతున్న మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోని ఎస్సారెస్పీ అధికారులని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా సమీప రైతులు , దిగువ రైతులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం మొ లంగూర్ పరిధిలోని డిబిఎం 13 మొలంగూర్ నుండి ముత్తారం, కన్నాపూర్, అర్కుండ్ల, ఎరడపల్లి, గ్రామా లకు వెళ్లే సిక్స్ ఎస్సారెస్పీ, ఉపకాల్వ మీదుగా నీరు వెళ్తుంది. మక్త శివారులోని గుట్టకు గ్రానైట్ క్వారీ పనులు నిర్వహిస్తున్న మహమ్మద్ అబ్దుల్ కఫూర్ పేరు మీద ఉన్న క్వారీనీ ఫినిక్స్ ఎక్స్పోర్ట్ అనే కం పెనీ పేరుతో లీజుకు ప్లీజ్ కు తీసుకున్న యజమానులు ఈ గుట్టను ఆను కొని 6ఎల్ ఎస్సారెస్పీ ఉపకాల్వ ఉన్నది. గుట్టకు క్వారీ పనులు నిర్వహించడానికి వినియో గిస్తున్న అక్రమ బ్లాస్టింగ్ చేస్తూ, పనికిరాని పెద్ద పెద్ద బండ రాలను ఎస్సారెస్పీ కాలువలో ప్రక్క న యజ మాను లు ఇష్ట రాజ్యాంగా వెయ్యడంతో, ఎస్సారెస్పీకి సం బంధించిన రో డ్డుపై రైతులు ప్రయాణం, కాల్వలో నీటిని తీసుకు పోవాలంటే, రైతులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వేస్టేజ్ బండలు పడవేసి కాలువలో సైతం పడుతున్నట్లు బండలు వేయవద్దని సమీప రైతు దండు సాయిలు, ఇతర రైతులు ఎన్నిసార్లు చెప్పిన వినిపించు కోవడంలేదని దండు సాయిలు, రైతులు ఆరోపించారు. ఇలాగే కొనసాగితే కింద ఉన్న రైతులకు నీళ్లు అందడం కష్టమని పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎస్సారెస్పీ అధికా రులు కెనాల్ ను సందర్శించి క్వారీ యజమానులపై శాఖ పరంగా, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రైతులందరం సంఘటితమై ఆందోళనలు చేస్తామని కాల్వ ప్రక్కన, సమీపంలో ఉన్న రైతులు, మొలంగూర్ మాజీ సర్పంచ్ దండు సాయిలు హెచ్చరించారు.

పదోన్నతులకు ప్రాక్టికల్ పరీక్షలు..

గోదావరిఖని, జనవరి 19, (జనంసాక్షి) :
సింగరేణి రామగుండం ఏరియా–1లోని ఏరియా వర్క్‌షాప్‌లో టెండాల్ సూపర్‌వైజర్ (అండర్ గ్రౌండ్), టెండాల్ (అండర్‌గ్రౌండ్),టెండాల్ (ఉపరితల), రోప్ స్లైసర్, కార్పెంటర్‌ల పదోన్నతులకు ప్రాక్టికల్ పరీక్షలను కమిటీ అధికారులు ఎస్.ఓ.టు జీఎం రాంమోహన్, ఏజీఎం (పర్సనల్) లక్ష్మి నారాయణ, ఏరియా ఇంజనీరు రాంమూర్తి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం మాట్లాడుతూ పరీక్షలను పూర్తి పారదర్శకంతో అధికారుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షలకు 13 మంది ఉద్యోగులు హాజరవటం జరిగింది. వీరికి కమిటీ అధికారుల సమక్షంలో పరీక్షలను నిర్వహించామన్నారు.కార్యక్రమంలో డీజీఎం (ఈ అండ్ ఎం) ఏరియా వర్క్‌షాప్ జితేందర్ సింగ్, డీవైఎస్సీ రాజ్‌కుమార్, డీవైపీఎం అని నరియన్‌చక్రవర్తి, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికలపై ఏఐటీయుసి సమీక్ష..

గోదావరిఖని(జనంసాక్షి): సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) గెలుపుపై శుక్రవారం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో జరిగిన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో సమీక్షించారు.యూనియన్ అధ్యక్షులు వి.సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరు తదితర ప్రాంతాల్లో కాంగ్రేసు మంత్రులు,ఎమ్మెల్యేలు ఐఎన్టీయుసి గెలుపుకోసం డబ్బులు, మద్యం, విలువైన కానుకలు పంచి ఏఐటీయుసిని ఓడించాలని ఎంతో ప్రయత్నించారని, ఐనప్పటికీ కార్మికులు నమ్మకంతో ఏఐటీయుసిని గెలిపించారని అన్నారు.ఆయా ఏరియాల నాయకులు కార్మికుల నమ్మకాన్ని వమ్ముచేయకుండ పనిచేయాలని అన్నారు. యూనియన్‌లోకి పాత నాయకులు తగ్గి కమిటీల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని అన్నారు.ప్రధాన కార్యదర్శి కె.రాజకుమార్, ఆయా బ్రాంచీల నిర్మాణపరమైన విషయాలపై మాట్లాడారు.అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య,కేంద్ర నాయకులు సారయ్య, ఎల్.ప్రకాశ్, వెంకటస్వామి, వీరభద్రయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లయ్య, ముస్కె సమ్మయ్యలతో పాటు 11 ఏరియాల బ్రాంచి కార్యదర్శులు, తదితరులు మాట్లాడారు.అన్ని ప్రాంతాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి విజ్ఞప్తి

కరీంనగర్ (జనంసాక్షి):టీపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 11,12 తేదీలలో ఖమ్మం లో విద్యామహా సభలు ఉన్నందున వీటిని విజయవంతం చేయాలని శుక్రవారం టీపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ తరుపున విద్యామహా సభల పోస్టర్లను, కరపత్రాలను టీపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... టీపీటీఎఫ్ తరుపున జరిగే ఈ సభలకు ప్రో.హరగోపాల్, ఇతర వక్తలు వస్తున్నారని జిల్లా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జె.రామచంద్ర రెడ్డి, ఎ.సుజాత, వి.కాత్యాయని, ఎన్.దేవ లక్ష్మి, ల్లిలి, సరోజన, విజయ కుమారి, కె.రవీందర్, ఎ.రామచంద్రం, డి.శ్రీనివాస రెడ్డి, సత్యం, ఆంజనేయులు, సిఅర్పి శ్రీనివాస్, టీపీటీఎఫ్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

డిహెచ్ పిఎస్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

దళితుల సమస్యలపై నిరంతరం పోరాటం
డిహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):దళిత హక్కుల పోరాట సమితి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు మంద సుదర్శన్, సీనియర్ జర్నలిస్ట్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మొగురం రమేష్ ల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు. దళిత పీడిత వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిపల్లి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్ల తిరుపతి, డిహెచ్ పిఎస్ జగిత్యాల జిల్లా నాయకులు ఇరుగురాల భూమేశ్వర్, చొప్పదండి నాయకులు జుట్టు శేఖర్, జిల్లా నాయకులు ఎల్. సుమన్ , సావల్ల మల్లయ్యలు పాల్గొన్నారు.

'ఖని'లో లయన్స్ క్లబ్ కార్యక్రమాలు

గోదావరిఖని, జనవరి 19, (జనంసాక్షి) :
లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్, శతాబ్ది ఆధ్వర్యంలో కంకణాల శ్రీదేవి–ముకుందరెడ్డి అల్లుడు కొణతం హార్దిప్ రెడ్డి జన్మదిన సందర్భంగా గోదావరిఖనిలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్, శతాబ్ది లయన్స్ సభ్యులు శుక్రవారం ఉదయం ఏడు గంటలకు స్థానిక గంగానగర్‌లో ఫ్రీ–డయాబెటిక్, బీపీ పరీక్షలు చేయించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్ అధ్యక్షులు బాలసాని పద్మాగౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ శతాబ్ది అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఉమెన్ కోశాధికారి లయన్ కంకణాల శ్రీదేవి–ముకుందరెడ్డి అల్లుడు కొణతం హార్దిప్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మధ్యాహ్నం బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని వివిధ సెంటర్లలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్ అధ్యక్షులు లయన్ బాలసాని పద్మాగౌడ్,ప్రధాన కార్యదర్శి లయన్ ఏలేశ్వరం శ్రీలత, కోశాధికారి లయన్ కంకణాల శ్రీదేవి, కర్కా పద్మజా, మందల రమాదేవి, లయన్ మూల విజయ రెడ్డి, లయన్ తూముల రమాదేవి లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరి ఖని శతాబ్ది అధ్యక్షుడు లయన్ కంకణాల ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ బాలసాని స్వామిగౌడ్, కోశాధికారి లయన్ శ్రీనివాస్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ తూముల రాజేశ్వర్‌రావు, లయన్ కానర్ల సురేందర్‌రెడ్డి, చిర్రా సంజీవ్‌రెడ్డి, రాజేష్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

22న సెలవు ప్రకటించండి

- **రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తోంది**
- **దైవ కార్యాన్ని రాజకీయం చేయకండి**
- **రాష్ట్ర ప్రభుత్వానికి బండి సంజయ్ వినతి**

కరీంనగర్ బ్యూరో, జనవరి 19 (జనంసాక్షి)
ఈనెల 22న అయోధ్యలో జరగబోయే రామ మందిర పున:ప్రతిష్ట కార్యక్రమం కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో ఆరోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా పవిత్రమైన దైవ కార్యాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యేలా చూడాలని కోరారు.శుక్రవారం రోజు మధ్యాహ్నం హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంటకు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ప్రసిద్ధిగాంచిన సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ పండితులు బండి సంజయ్ కు ఆశీస్సులు అందించారు. అనంతరం బండి సంజయ్ చీపురు, పార బట్టి సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డిసహా పార్టీ కార్యకర్తలంతా చీపురు పట్టి ఆలయ పరిసరాల్లో మొలిచిన పిచ్చి మొక్కలను ఏరిపారేశారు. చెత్త చెదారాన్ని ఊడ్చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ? ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపు మేరకు దేవాలయాల శుద్ధి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం రోజు ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసరాలను శుద్ధి చేయడం సంతోషంగా వుందన్నారు. అయోధ్యలో ఈనెల 22న జరగబోయే అందాల రాముడు, అయోధ్య రాముడు, ఆదర్శ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కోసం యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సిద్ధమైన నేపథ్యంలో 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు దేవుడి అక్షింతల కార్యక్రమంలో స్వచ్ఛందంగ పాల్గొంటున్నారని రామ మందిర నిర్మాణ నిధి సేకరణ లో తెలంగాణ అగ్రభాగాన వుందన్నారు.అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా? అక్షింతల్లో రేషన్ బియ్యం, బాసుమతి బియ్యం, జై శ్రీరాం బియ్యం అనే రకాలు వుండవని పవిత్రమైన దేవుడి అక్షింతలను రేషన్ బియ్యం అంటూ కాంగ్రెస్ నేతలు వక్రీకరించడం తగదని కాంగ్రెస్ నేతలు కోరితే బాసుమతి బియ్యాన్ని పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

జనవరి 20లోపు గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు సమర్పించాలి

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్

పెద్దపల్లి,జనవరి 19(జనంసాక్షి) : స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు జనవరి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్–1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణనిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు బీసీస్టడీ సర్కిల్ .సీగ్ .గోవ్ .ఇన్ వెబ్ సైట్ నందు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షలకు మించరాదని, దరఖాస్తుతో పాటు ఎస్.ఎస్.ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధ్రువపత్రాలు ఆధార్ కార్డ్, ఫొటోలను ఆన్లైన్ ఆప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :0878 – 2268686 లో, బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనం,కరీంనగర్ కార్యాలయం ఆఫీసు వెళ్లల్లో సంప్రదించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఆ ప్రకటనలో కోరారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే -ఎమ్మెల్సీ

పెద్దపల్లి,జనవరి 19(జనంసాక్షి) :
కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల, ప్రైమరీ పాఠశాల లో మన ఊరు మన బడి(ఎం ఒ ఎం బి) 21.86 ం 6.82 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డించి అనంతరం అరెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన (ఎం జి ఎన్ ఆర్ ఇ జీ ఎస్)20 లక్షల రూపాయల నిధులతో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు,ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్, జడ్పీటీసీ మంగళ తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ,సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలంటే ప్రధానికి చిన్నచూపు

కోరుకుంటోందని దుయ్యబట్టారు."అటవీ హక్కులపై పూర్తి అధికారం మీకే ఉందని కాంగ్రెస్ అంటోంది. అందుకే మిమ్మల్ని మేం ఆదివాసీలుగా పిలుస్తున్నాం. కానీ, భాజపా మాత్రం మిమ్మల్ని వనవాసులుగా పరిగణిస్తోంది. మిమ్మల్ని అడవులకే పరిమితం చేయాలని, విద్య–వ్యాపార అవకాశాలకు దూరం చేయాలని కాషాయ పార్టీ భావిస్తోంది" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఆదివాసీల నీరు, భూమి, అడవిపై వారికే పూర్తి హక్కులు కల్పించాలని తమ పార్టీ కోరుకుంటున్నట్లు తెలిపారు.జనవరి 14న మణిపుర్‌లో ప్రారంభమైన భారత్ జోడో న్యాయ్ యాత్ర మార్చి 20 లేదా 21న ముంబైలో ముగియనుంది. 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా 6,713 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగనుంది. అస్సాంలోని 17 జిల్లాల మీదుగా 833 కి.మీ. మేర జనవరి 25 వరకు యాత్ర కొనసాగనుంది.

చిన్నతనంలో నాకూ సొంతింటి కల ఉండేది

ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం మహారాష్ట్రలో పర్యటించారు. షోలాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన–అర్బన్ పథకం కింద పేద ప్రజలకు ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన దేశంలోనే అతిపెద్ద సొసైటీని ప్రారంభించాం. దీనిపై 2014లో నేను హామీ ఇచ్చా. ఆ వాగ్దానం నెరవేరడం, దాన్ని చూడటానికి రావడం.. ఇవన్నీ పరిపూర్ణ క్షణాలు. ఈ ఇళ్లను చూడగానే బాల్యం గుర్తొచ్చింది. చిన్నతనంలో నాక్కూడా ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తే ఎలా ఉండేదో అని ఆలోచించా అంటూ గద్గద స్వరంతో మాట్లాడారు. కన్నీళ్లను దిగమింగుకుని తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం గురించి ఆయన ప్రస్తావించారు. ఆ మహోన్నత ఘట్టాన్ని పురస్కరించుకుని 22వ తేదీన ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో రామజ్యోతి వెలిగించాలని మరోసారి పిలుపునిచ్చారు. శ్రీరాముడి నిజాయతీని మా ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుంది. మన విలువలు, కట్టుబాట్లను గౌరవించాలని ఆ భగవంతుడు బోధించాడు. అదే బాటలో నడుస్తూ పేదల సంక్షేమం, వారి సాధికారత కోసం మేం పనిచేస్తున్నాం అని ప్రధాని తెలిపారు. ప్రజల కలలే తమ ప్రభుత్వ హామీలని మోదీ అన్నారు.

విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఆదర్శ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,జనవరి 19(జనంసాక్షి) :
జిల్లాలో ఎం పిక చేసిన ఐదు ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సమ గ్ర అభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తొలిమెట్టు,ఉన్నతి, 10వ తరగతి పరీక్షలు వంటి అంశాలపై సంబంధిత ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా ట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఐదు పాఠశాలలను ఆద ర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి, వాటిలో విద్యార్థులు సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుం టున్నామని అన్నారు.ఆదర్శ పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్, కిటికీలకు మెష్ , ఫ్యాన్, లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పాఠశాలలకు రెగ్యులర్ గా గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసుకోవాలని, పాఠశాలలకు పిల్ల లను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు.వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తులచే పిల్లలను ప్రేరేపించేలా తరగతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు చెడు మార్గాల వైపు మర్లకుండా జాగ్రత్త వహించాలని, వారి కుటుంబంలో, సమాజంలో ఉండే దుష్ప్రభావం విద్యార్థులపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఇతర సౌకర్యాలు అందరికీ తెలిసేలా చేయాలని కలెక్టర్ అన్నారు.తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగాగమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో చదవడం, రాయడంలో ఇబ్బందులు ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్య

ఆట

ఉస్మాన్ ఖవాజాకు తప్పిన ప్రమాదం!

ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు పెను ప్రమాదం తప్పింది. అడిలైడ్ టెస్ట్‌లో మూడో రోజు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఖవాజా గాయపడ్డాడు. వెస్టిండీస్ పేసర్ షమర్ జోసెఫ్ వేసిన షార్ట్ పిచ్ బంతి అతడి హెల్మెట్‌కు బలంగా తాకింది. బంతి తాకగానే బ్యాట్ కింద పడేసిన ఖవాజా.. నొప్పితో విలవిలలాడాడు. మైదానంలోకి పరుగెత్తుకొచ్చిన ఫిజియో.. ఖవాజాకు కంకషన్ టెస్ట్ చేశాడు. అంతా బాగుండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ రెండో బంతికే జరిగింది.బ్యాటింగ్ చేసేందుకు తాను సిద్ధంగా లేనని చెప్పడంతో ఉస్మాన్ ఖవాజాను రిటైర్డ్ హర్ట్‌గా ప్రకటించారు. మైదానం వీడుతున్న సమయంలో అతడి నోట్లోంచి రక్తం వచ్చింది. ఆస్ట్రేలియా వైద్య బృందం వెంటనే స్కానింగ్ చేయగా.. దవడ ఎముక విరిగిన ఆనవాళ్లు ఏమీ కనిపించలేదు. దాంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అయితే కంకషన్ లక్షణాలు ఏమైనా కనిపిస్తాయేమో అనే ఉద్దేశంతో ఖవాజాను వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. జనవరి 25 నుంచి బ్రిస్బేన్‌లోని గబ్బాలో రెండో టెస్టు ఆరంభంకానుంది. ఆలోపు ఖవాజా కోలుకుంటాడా? లేదా? చూడాలి.

హేజిల్‌వుడ్ విధ్వంసం

9 వికెట్లతో విండీస్ వెన్నువిరిచిన ఆసీస్ బౌలర్

డిలైడ్‌లో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆస్ట్రేలియా చేతితో 10 వికెట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. కేవలం 26 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన ఆస్ట్రేలియా జట్టు వికెట్ నష్టపోకుండా సులువుగా సాధించింది. జోష్ హేజిల్‌వుడ్ తన అద్భుతమైన బౌలింగ్ (9 వికెట్లు)తో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. దీంతో ఈ సిరీస్‌లో కంగారూ జట్టు 1-0 ఆధిక్యంలో నిలిచింది. సిరీస్‌లోని రెండో టెస్ట్ మ్యాచ్ డే-నైట్, జనవరి 25 నుంచి బ్రిస్బేన్‌లో జరగనుంది. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 188 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముగ్గురు ఆటగాళ్లు అరంగేట్రం చేశాడు. అందులో షమర్ జోసెఫ్ 36 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా, అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మెన్ కిర్క్ మెకెంజీ కూడా 50 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరపున కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ తలో 4 వికెట్లు తీశారు. దీనికి సమాధా నంగా ఆస్ట్రేలియా జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 283 పరుగులు చేసి 95 పరుగుల మంచి ఆధిక్యం సాధించింది. ఒకానొక సమయంలో జట్టు కష్టాల్లో కూరుకుపోయినా.. మిడిలార్డర్‌లో ట్రావిస్ హెడ్ 119 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడి జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. వెస్టిండీస్ తరపున అరంగేట్రం చేసిన యువ ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్ అరంగేట్రం మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టి భారీ రికార్డు సృష్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన కరీబియన్ జట్టు పెద్దగా పోటీ ఇవ్వలేక 120 పరుగులకే పరిమితమైంది. కిర్క్ మెకెంజీ మరోసారి జట్టు తరపున అత్యధికంగా 26 పరుగులు చేసినప్పటికీ మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు వెనుదిరిగారు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో జోష్ హేజిల్‌వుడ్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఐదు వికెట్లు పడగొట్టాడు. దీంతో ఆతిథ్య జట్టు 26 పరుగుల విజయ లక్ష్యాన్ని సులువుగా అందుకుంది. స్టీవ్ స్మిత్ 11 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, మార్నస్ లాబుస్చాగ్నే 1 పరుగుతో నాటౌట్‌గా నిలిచారు. ఉస్మాన్ ఖవాజా 9 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్ అయ్యాడు.

ఉప్పల్ టెస్ట్‌కు చీఫ్ గెస్ట్‌గా తెలంగాణ సీఎం

అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్.. కీలక సమరానికి సిద్ధమవుతోంది. డబ్ల్యూటీసీ 2023-25లో భాగంగా సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. హైదరాబాద్ ఉప్పల్‌ని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జనవరి 25 నుంచి తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే ఉప్పల్ టెస్ట్‌కు చీఫ్ గెస్ట్‌గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. అంతేకాదు భారత క్రికెట్ దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ%ా% 'భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నాం. అంతర్జాతీయ మ్యాచ్ చూడాలనుకునే సామాన్య ప్రజల కోసం టికెట్ ధరలు తగ్గించాం. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు కాంప్లిమెంటరీ పాస్‌లు ఇవ్వడంతో పాటు భోజన వసతి కూడా కల్పిస్తాం. రిపబ్లిక్ డే సందర్భంగా సైనికులకు ఉచిత ప్రవేశం ఉంటుంది' అని తెలిపారు. ఈ మ్యాచ్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు హెచ్‌సీఏ అధ్యక్షుడు చెప్పారు. సీఎం లండన్ నుంచి రాగానే నేరుగా కలిసి మ్యాచ్‌కు హాజరవ్వాలని కోరుతామన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో బీసీసీఐ అవార్డ్స్ కార్యక్రమం జనవరి 23న జరుగుతుందని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ సహా మరికొందరు హాజరవుతారని చెప్పారు. హెచ్‌సీఏ తరఫున వారిని కలిసి తొలి టెస్ట్‌కు హాజరుకావాలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని జగన్ మోహన్ రావు చెప్పారు. ఈ టెస్ట్ కోసం భారత్, ఇంగ్లండ్ జట్లు త్వరలో హైదరాబాద్‌కు రానున్నాయి.

విల్ జాక్వెస్ తుఫాను సెంచరీ

ఐపీఎల్ 2024లో ఆర్సీబీ తరఫున విల్ జాక్వెస్ ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌కు ముందు ఈ బ్యాట్స్‌మెన్ కేవలం 42 బంతుల్లో 101 పరుగులు చేయడం ద్వారా తన వైఖరిని ప్రదర్శించాడు. సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లోని పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేకపోయినా విల్ జాక్వెస్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఈ ఆటగాడు జట్టుకు తనదైన శైలిలో దూకుడు ఆరంభించాడు. జాక్వెస్ బ్యాట్ వరుసగా సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు. అతను మూడవ ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టడం ద్వారా తన బౌండరీ కౌంట్‌ను తెరిచాడు.

బ్యాట్ రఫ్ఫాడిస్తున్న షమీ..

వన్డే ప్రపంచకప్ 2023 తర్వాత రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ టీమ్ ఇండియా తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. టోర్నీ సందర్భంగా షమీ చీలమండ గాయానికి గురయ్యాడు. అయినప్పటికీ, ఆడిన ఏడు మ్యాచ్‌లలో అతను పటిష్ట ప్రదర్శన చేసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రపంచ కప్ తర్వాత, భారత జట్టు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్‌లతో సిరీస్‌లు ఆడింది. ఇందులో షమీ ఎంపిక కాలేదు. ఇంగ్లండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌లో మొదటి రెండు మ్యాచ్‌ల కోసం అతనికి జట్టులో చోటు దక్కలేదు. 33 ఏళ్ల షమీ ప్రస్తుతం నేషనల్ క్రికెట్ అకాడమీలో తన ఫిట్‌నెస్‌పై పనిచేస్తున్నాడు. ఇదిలా ఉంటే, తాజాగా ఓ వీడియో ఒకటి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యక్షమైంది. ఈ వీడియోలో షమీ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, అతను అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మెన్‌లా కొన్ని అద్భుతమైన షాట్లు ఆడాడు. దీంతో ఫ్యాన్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. మనం కష్టపడి చేసే ఏ పని అయినా.. ఎల్లప్పుడూ మనకు ప్రతిఫలాన్ని ఇస్తుందంటూ ఆ వీడియోకి షమీ క్యాప్షన్ కూడా అందించాడు. ఈ వీడియోను తన సోషల్ మీడియాలో పంచుకున్నాడు. జనవరి 25న హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌తో ఇంగ్లండ్ భారత పర్యటన ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల కోసం టీమిండియా జట్టును ఇప్పటికే ప్రకటించారు. షమీ గైర్హాజరీలో అవేశ్ ఖాన్‌కు అవకాశం దక్కింది. వీరితో పాటు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్ ఫాస్ట్ బౌలర్లుగా జట్టులో ఉన్నారు.

ఓటిటిలోకి వచ్చేసిన సలార్

నెట్‌ఫ్లిక్స్‌లో నేటినుంచి స్ట్రీమింగ్

చాలా కాలం తర్వాత ప్రభాస్ ఖాతాలో మాస్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా సలార్. ఎన్నో అంచనాల మధ్య గతేడాది డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ఊహించని స్థాయిలో సెన్సేషన్ సృష్టించింది. బాహుబలి తర్వాత ఆ రేంజ్ హిట్ అందించిన మూవీ ఇదే కావడం విశేషం. ఈ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తీసుకువస్తున్నారు మేకర్స్. ఫస్ట్ పార్ట్ విజయంతో.. ఇప్పుడు సెకండ్ పార్ట్ పై మరింత హైప్ పెరిగింది. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు థియేటర్లలో సంచలనం సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్ ఫాంలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని గతంలోనే అనౌన్స్ చేశారు మేకర్స్. కానీ రిలీజ్ డేట్ మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇక ఇప్పుడు స్ట్రీమింగ్ డేట్ ప్రకటించి ప్రేక్షకులకు సర్ ప్రైజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ఈ సినిమా జనవరి 20 నుంచే స్ట్రీమింగ్ కాబోతుందని తెలిపారు. అంటే మరికొన్ని గంటల్లో ఓటీటీలోకి రాబోతుంది. ఇప్పుడు అభిమానులు, ప్రేక్షకులు ఆనందపడుతున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఆ తర్వాత హిందీలో ఈ మూవీ రిలీజ్ అవుతుందని తెలుస్తోంది.

హన్సిక హీరోయిన్‌గా ..105 మినిట్స్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా '105 మినిట్స్'. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడులైన మోషన్ పోస్టర్, థీమ్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో చేసిన పాత్ర గెటప్‌లోనే హన్సిక స్టేజ్ పైకి వచ్చి ఈ ట్రైలర్‌ని విడుదల చేయడం విశేషం. ఒకే పాత్రతో ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ప్రయోగాత్మక చిత్రంగా '105 మినిట్స్' సినిమా తెరకెక్కింది. జనవరి 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా హీరోయిన్ హన్సిక మాట్లాడుతూ.. 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది పూర్తిగా ప్రయోగాత్మక చిత్రం. 34 నిమిషాల షాట్‌ని సింగిల్ టేక్‌లో చేయడం అనేది నాకు ఒక కొత్త అనుభవంలా అనిపించింది. 8 రోజులు రిహార్సల్స్ చేసిన షార్ట్ అది. ఇలాంటి ప్రయోగాలు సినిమాలో ఎన్నో ఉన్నాయి. ఈ మూవీకి నన్ను సెలెక్ట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. జనవరి 26న రిలీజ్ అవుతున్న మా సినిమాను ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. కో ప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ.. నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎంతో గట్స్ ఉంటే గాని ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయడం కష్టం. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్ సినిమా. ప్రస్తుతం ఈ సినిమాని తెలుగులోనే వరల్డ్ వైడ్ రిలీజ్ చేసి తర్వాత డిఫరెంట్ లాంగ్వేజస్‌లో పాన్ ఇండియా లెవెల్‌లో తీసుకొస్తామని అన్నారు. దర్శకుడు రాజు దుస్సా మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్న నన్ను నమ్మి, కంటెంట్‌ని నమ్మి ఈ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

తగ్గేదేలే..

పుష్ప-2 కూడా అదుర్స్ .. ఎక్కడా తగ్గేది లేదన్న రష్మిక

పుష్ప-2 కూడా తగ్గేదే అన్న లెవల్లో ఉంటుందని హీరియన్ రష్మిక మందన్నా అంటుననారు. ఇండియన్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప2' కూడా ఒకటి. ఈ సినిమా కోసం వరల్డ్ వైడ్ సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి హీరోయిన్ రష్మిక మందన్న అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. రష్మిక 'పుష్ప 2' షూటింగ్ తో బిజీ అయ్యింది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన 'పుష్ప: ది రైజ్' ఏ రేంజ్ లో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ సక్సెస్ అవ్వడంతో దానికి సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప 2'పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మూవీ టీం కూడా అందుకు తగ్గట్లే ఎ÷-లాన్ చేస్తున్నారు. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెడెట్ తో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. రీసెంట్ గానే జాతర సాంగ్ ని షూట్ చేశారు. ప్రస్తుతం అల్లు అర్జున్ రష్మికలపై పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ...పుష్ప2' విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. ఇది చాలా పెద్ద సినిమా.

జనంసాక్షి సినిమా

గుంటూరుకారంపై పనిచేయని నెటెటివ్ ప్రచారం

మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన 'గుంటూరు కారం' భారీ విజయం అందుకుందని సినిమా నిర్మాత నాగవంశి మీడియా సమావేశంలో వివరించారు. 'ఈ సినిమా మీద కొంతమంది కావాలని నెగటివ్ ప్రచారం చేశారు, పనికట్టుకొని మరీ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు, అయినా కూడా సినిమా పెద్ద విజయం సాధించని చెప్పారు. కొంతమంది మీడియా తప్పుడు ప్రచారం చేశారని, ఆ ప్రభావం మొదటి రోజు వుండింది అని, కానీ తరువాత కుటుంబ ప్రేక్షకులు చూసి, సినిమా బాగుంది అని చెప్పడంతో ప్రేక్షకులు ఆదరించారని చెప్పారు వంశీ. ఈ సినిమా ఎలా ఉండబోతోందో అనే విషయాన్ని మేము ముందుగా ఇంకా బాగా ప్రచారం చేసి ఉంటే బాగుండేది అని, ప్రేక్షకుడిని ఈ సినిమాకి తగిన విధంగా తయారు చెయ్యలేకపోయాయేమో అని అనిపిస్తూ ఉంటుంది అని చెప్పారు. రివ్యూస్ వలన సినిమా మీద ఎటువంటి ప్రభావం లేదని, ప్రేక్షకులకి సినిమా నచ్చి సినిమాని విజయవంతం చేసారని చెప్పారు నాగవంశీ. ఈ సినిమాని కొనుక్కున్నవాళ్ళు అందరూ సేఫ్ అని, వాళ్ళందరూ హ్యాపీగా వున్నారని వంశీ చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఈ సినిమా గురించి మొదటి రోజు బాగా నెగటివ్ ప్రచారం చేసారని, అందుకని మొదటి రోజు ప్రేక్షకులు కొంచెం గందరగోళానికి గురయ్యారని, కానీ రెండో రోజు నుండి కలెక్షన్స్ మళ్ళీ అదిరిపోయాయని నిర్మాత నాగవంశీ చెప్పారు.

అన్నపూరణి చిత్ర వివాదం

క్షమాపణలు చెప్పిన నటి నయనతార

లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన 'అన్నపూరణి' సినిమాపై కొద్దిరోజులుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీపై రాముడిని కించపరిచే విధంగా కొన్ని డైలాగ్స్ ఉన్నాయంటూ.. అలాగే లవ్ జిహాద్ ప్రోత్సహించేలా సినిమా ఉందంటూ దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చిత్రం హిందూవుల మనోభావాలను దెబ్బతీసిందని.. తక్షణమే ఈ చిత్రాన్ని ఓటీటీ నుంచి తొలగించి చిత్రయూనిట్ పై చర్యలు తీసుకోవాలంటూ శివసేన మాజీ నేత రమేష్ సోలంకి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ అన్నపూరణి చిత్రాన్ని తొలగించింది. ఈ క్రమంలో అన్నపూరణి వివాదం పై నటి నయనతార సపందిస్తూ... తాను.. తన టీమ్ ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోవడం లేదని..వివాదంపై క్షమాపణలు తెలిపింది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 జనవరి 2024

కబ్జాకోరులపై చర్యలేవీ? అరెస్టులేవీ?

- భూముల పరిరక్షణ సరే.. కబ్జాకోరులపై
- ఎవరిని మందలించినా ఆ ముగ్గురి కార్పొరేటర్ల పేర్లే
- నాటి మంత్రి అండతో ఎక్కడ చూసినా కబ్జాలు, దౌర్జన్యాలే..
- నిగ్గు తేల్చినవి కొన్ని.. తేల్చాల్సినవి ఇంకెన్నో?

ఉమ్మడి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : ఖమ్మంలో సర్కారు భూముల పరిరక్షణకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది.. ఇది నిజమే! మంత్రులు తుమ్మల, పొంగులేటి ఘాటు హెచ్చరికలతో నిన్న మొన్నటిదాకా నిద్రపోతున్న అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచింది.. 415 గజాల ఎన్నెస్పీ భూమిని పగడాల పడగ నుంచి అధికారులు విడిపించారు.. ఇంతవరకూ బాగానే ఉంది.. మరి సదరు కబ్జాకోరుపై కేసులేవి? చర్యలేవి? జేబులో పర్సు దొంగిలిస్తేనే భూతద్దం పెట్టి వెతికి దొంగను చితకబాదే పోలీసులు కోటాను కోట్ల భూములను చెర పడుతుంటే కేసులు పెట్టరేం? బంగారం దొంగలను అరెస్టు చేసి రిమాండ్ చేసే మన యంత్రాంగం బంగారం కంటే విలువైన భూములను దొంగిలిస్తుంటే అరెస్టు చూపరేం? అంటే ఈ దొంగ ఖద్దరు చొక్కా వేసుకున్న దొంగ కాబట్టి వదిలేస్తారా? ఇప్పుడు ఖమ్మంలో టాక్ ఆఫ్ ది టౌన్ అవుతున్న ప్రశ్నలివి? దీనికి జిల్లా కలెక్టర్ సారు ఏం సమాధానం చెబుతారు?

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటానుకోట్ల విలువైన భూములను ఖద్దరు దొంగలు అన్యాక్రాంతం చేసిన విషయం పెద్ద ఎత్తున చర్చకు వచ్చింది. 58, 59 జీవోను ఆసరాగా చేసుకుని ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే అడ్డగోలుగా ఆక్రమణలకు బరితెగించిన వైనం తాజాగా వెలుగుజూస్తోంది. ఖమ్మం నియోజకవర్గంలో ఇటీవల పగడాల శ్రీవిద్య, భర్త నాగరాజు అనే కార్పొరేటర్ 415 గజాల ప్రభుత్వ స్థలానికి దరఖాస్తు చేసి అధికారులను మభ్యపెట్టి, మాయచేసి మరీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనం వెలుగు చూసింది. అలాగే నియోజకవర్గంలో ఎంతో విలువైన అనేక భూములు ఇలా బీఆర్ఎస్ ఖద్దరు పెద్దలు కబ్జా చేసి పాగా వేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కబ్జాలపైనే ప్రధానంగా దృష్టి సారించింది. 'తప్పు చేసిన వారే సరిదిద్దండి. జరిగిన తప్పు నా దృష్టికి వచ్చే వరకూ చేసుకోకండి' అంటూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన స్వీట్ వార్నింగ్‌తో అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచింది. దీంతో 58, 59 జీవో కింద అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంపై అధికారులు పోస్టుమార్టం మొదలు పెట్టారు. వాస్తవానికి ఈ జీవో నిబంధనల ప్రకారం గతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టి ఉండాలి. సదరు నిర్మాణంలో యజమానిగా చెప్పుకునే వ్యక్తులు నివాసం ఏర్పాటు చేసుకుని ఉండాలి. ఇలాంటి నిర్మాణాలను మాత్రమే ఈ జీవో కింద క్రమబద్ధీకరిస్తారు. ఎలాంటి నిర్మాణాలు లేకపోయినా ఖాళీ స్థలాల్లోనే అక్రమంగా ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటరు కనెక్షన్ నెంబర్లను రూపొందించి 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్న వైనం వెలుగు చూస్తోంది. అధికారుల్లో కొందరు లంచాలకు మరిగి ఇలాంటి భూములకు చూసీచూడనట్లు రిజిస్ట్రేషన్ చేస్తున్న పరిస్థితితో ఖమ్మంలో కోటానుకోట్ల విలువైన ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయి.

రూ.4.35 కోట్ల స్థలానికి ఫెన్సింగ్..

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించడంతో ప్రభుత్వ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు జారీ చేసిన జీవో నెం. 59 జీవో క్రింద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టారు. ఖమ్మం అర్బన్ పరిధిలోని ఖానాపురం సర్వే నెం. 272 లో 300 గజాల ప్లాట్, ఖానాపురం డొంకలో 200 గజాల రెండు ప్లాట్లు, 150 గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300 గజాల ఒక ప్లాట్‌లలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59 కింద దరఖాస్తు చేశారని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ స్పష్టం చేస్తున్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ చెబుతున్నారు. సుమారు రూ. 4.35 కోట్ల విలువైన ఈ స్థలాలను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని వివరించారు. భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రజాప్రతినిధులే కబ్జాకోరులు..

ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులే కబ్జాకోరులుగా అవతారమెత్తారు. తమ సమస్యలు తీరుస్తారని ఆదరించిన ప్రజల కళ్ళుగప్పి ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములను కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ క్రమబద్ధీకరణ జీవో 58, 59 జీవోను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను చెర పట్టేందుకు బరితెగించిన తీరు విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ అభ్యంతరంలేని ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించడానికి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులనే అస్త్రంగా మలచుకున్న సదరు కార్పొరేటర్ ఎంచక్కా కోట్ల విలువైన భూమిని కొట్టేద్దామని పన్నాగం పన్నారు. ప్రయత్నం పకడ్బందీగానే చేసినప్పటికీ ప్రభుత్వం మారిన ఫలితంగా ఆ గులాబీ కార్పొరేటర్ బండారం బయట పడింది.

అప్పనంగా కొట్టేద్దామనే..

ఖమ్మం నగర కార్పొరేటర్ పగడాల శ్రీ విద్య ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంప్ లో రామాలయానికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 92లోని (ఇంటి. నెం. 11-11-20/6 లో) 415 చదరపు గజాల స్థలం క్రమబద్ధీకరించడం కోసం మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కాగా క్షేత్ర స్థాయి విచారణలో భాగంగా విచారణ అధికారి ఆ స్థలాన్ని సందర్శించి ఎంక్వయిరీ పూర్తి చేశారు. విచారణ సమయంలో దరఖాస్తుదారు 2013లో జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు, 2012 జారీ అయిన రేషన్ కార్డు, 2012లో పొందిన పాస్‌పోర్టును ఆధారాలుగా చూపించారు. ఇవన్నీ ఆ ఇంటి చిరునామాలో అంటే 11-11-20/6లోనే జారీ చేసినట్లు ఉండటం విస్తుగొలిపే విషయం. ఈ స్థలంలో రెండు గదులు, ఒక హాలుతో పాటు టిన్ షెడ్ ను నిర్మించారు. కాగా ఆమె చూపించిన రుజువులు, విచారణ ఆధారంగా ప్రభుత్వ జీవో 59 కింద అభ్యంతరం లేని స్థలాన్ని క్రమబద్ధీకరించడానికి కోట్ల విలువ చేసే ఈ భూమిని అధికారులు సిఫారసు చేశారు. ఇందుకు అనుగుణంగా మార్కెట్ విలువను దరఖాస్తుదారు నుంచి వసూలు చేసి ఆ స్థలాన్ని ఎంచక్కా క్రమబద్ధీకరించేశారు.

ఒక్క ఫిర్యాదుతో బండారం బట్టబయలు..

ఎంతో విలువైన సదరు స్థలం ఖమ్మం నగర నివాసి, కార్పొరేటర్ అయిన పగడాల శ్రీవిద్య, భర్త నాగరాజుకు సంబంధించినది కాదని ఇటీవల అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై మున్సిపల్, రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో నిజాలు నిగ్గుతేలాయి. సదరు ఇంటి నెంబర్ 11-11-20/6 వాస్తవానికి సర్వే నెంబర్ 93లో ఉందని, సర్వే నెంబర్ 92లో కాదని అధికారులు నిగ్గు తేల్చారు. ఆ ఇంటి నెంబర్‌తో ఉన్న ఇంటిని పదేళ్ల క్రితమే కూల్చి వేశారన్న విషయం స్పష్టమైంది. విచిత్రం ఏమిటంటే రామాలయానికి ఆనుకుని ఉన్న షెడ్‌కు, ఆ ఇంటి నెంబర్ 11-11-20/6ను పెయింట్ వేశారు. వాస్తవానికి వారు అందులో నివాసం ఉండరని, ఆ ఇంటిని వేరే వారికి అద్దెకు ఇచ్చారని తెలిపిన విషయంలో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించారని తేటతెల్లమైంది. వేరే ఆస్తిని చూపి సదరు ఇంటి నంబర్‌తో ఆమె పేర రిజిస్టర్ చేయించుకుని అక్రమముగా క్రమబద్ధీకరణ చేయించుకున్నారని ఎట్టకేలకు అధికారులు తేల్చారు. దీంతో ఆ నిర్మాణంలో తన అద్దెదారులని చెబుతూ కొంతమంది నకిలీ వ్యక్తులను అక్కడ నివాసం ఉంచడం గమనార్హం. ఈ విషయాలన్నీ తాజా విచారణలో తేలడంతో కార్పొరేటర్ శ్రీవిద్య బండారం బట్టబయలైంది. అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో 59 జీవో కింద చేసిన

రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసిన అధికారులు సాక్షాత్తు రామాలయం పక్కనే దేవుని సాక్షిగా అక్రమంగా నిర్మించిన టిన్‌షెడ్‌ను కూల్చివేశారు. కోట్ల విలువ చేసే 415 గజాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రక్షణ చర్యలు చేపట్టారు.

అధికారం ముసుగులో బోలెడన్నీ అక్రమాలు..

నిన్నా మొన్నటి వరకు కొలువై ఉన్న గులాబీ పార్టీ నేతలు అధికారం ముసుగులో బోలెడన్ని అక్రమాలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఖమ్మం నగరంలోని కార్పొరేటర్లే నగరంలోని ఎంతో విలువైన భూములను చెర పట్టారని తెలుస్తోంది. 58, 59 జీవోను అస్త్రంగా మలచుకుని ఎన్నో అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టమవుతోంది. కేవలం అధికార పార్టీ అండ చూసుకొని నగరంలో ప్రభుత్వ భూములతో పాటు వివాదంలో ఉన్న ప్రైవేటు భూములను సైతం లాక్కుని ఎంచక్కా వాటిలో పాగా వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా పగడాల నాగరాజుతోపాటు నాగండ్ల కోటేశ్వరరావు, బిక్కసాని జశ్వంత్ సైతం అధికారం ముసుగులో భారీగా భూ కబ్జాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. నాడు మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్ సైతం వారి ఆగడాలకు ఊతంగా నిలిచినట్లు ఆరోపణలున్నాయి. కొన్ని భూముల ఆక్రమణ విషయంలో ఆయనే స్వయంగా రంగంలోకి దిగినట్లు కూడా చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో ఖమ్మం నగరంలో ప్రజా ప్రతినిధుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇటీవల ఒక సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం ఇదే అంశంపై అధికారులకు హెచ్చరిక జారీ చేయడం గమనార్హం. చేసిన అక్రమాలన్నింటినీ అధికారులే చక్కదిద్దాలని, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన గట్టిగానే చురక వేశారు. ఖమ్మంలో గెలుపొందిన ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఐదేళ్లలో ఖమ్మంలో జరిగిన భూకబ్జాలు, అక్రమాలను చక్కదిద్దుతానన్న ఎజెండాతోనే ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఆయన ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ నమోదుకాని 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం బీఆర్ఎస్ నేతల ఆగడాలకు ప్రతీకారమే అన్నట్లు కనిపిస్తోంది.

ఖద్దరు దొంగ అరెస్టు ఎప్పుడో?

బయటపడితే దొంగలేకపోతే దొర అన్నట్లు కార్పొరేటర్ల శైలి కనిపిస్తోంది. పగడాల నాగరాజు ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయబోయిన తీరును అధికార యంత్రాంగం బట్టబయలు చేసింది. సదరు భూమిని స్వాధీనం కూడా చేసుకున్నారు. అయితే ఖద్దర్ ముసుగులో కబ్జాకు పాల్పడిన ఆ దొంగ నేటికి అరెస్టు కాలేదు. పోలీసులు కేసులు నమోదు చేయలేదు. అధికారం ముసుగులో కార్పొరేటర్ ఆగడాలు ఖమ్మం అంతటా చర్చనీయాంశం. బరితెగించిన దొంగ మాత్రం అదే ఖద్దరు చొక్కాతో దర్జాగా నగరంలో తిరుగుతున్నాడు. కొద్ది రోజులు హైదరాబాదులో తలదాచుకొని మళ్లీ ఖమ్మం చేరిన ఆ దొంగ యధావిధిగా తన కార్యకలాపాలను సాగిస్తున్నాడు. జరిగిన ఉదంతంపై అధికార యంత్రాంగం చర్యలకు ఉపక్రమించి అరెస్టు చేయగలిగితే సామాన్య ప్రజలకు సైతం చట్టాలపై గౌరవం కలుగుతుంది.

విక్షిత్ భారత్ అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం

- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే

బిజినేపల్లి, జనవరి 19 (జనం సాక్షి) : విక్షిత్ భారత్ అభివృద్ధి ప్రధాని మోడీ తోనే సాధ్యమని విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేదల సంక్షేమం, ఆరోగ్యానికి ఒక వరం అని నిరూపిస్తోందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని సల్కరిపేట్ గ్రామంలోనిర్వహించిన వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా 'మోదీ కి గ్యారెంటీ'పై చర్చ జరుగుతోందన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరమైనా, నాగర్ కర్నూల్ లోని చిన్న గ్రామమైనా 'మోదీ కి గ్యారెంటీ వాలీ గాడి' దేశంలోని ప్రతి మూలకు చేరుతోందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైవే ల విస్తరణకై ఇప్పటివరకు 1.2 లక్షల కోట్ల రూపాయలను జాతీయ రహదారులను నెలకొల్పిన చరిత్ర మోడీ ప్రభుత్వానిదే అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 250 గ్రామ పంచాయతీల్లో వికసిత్ యాత్ర జరిగిందని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ యాత్ర జరగనున్నట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ రాజ్ కుమార్ మిశ్రా, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, బిజెపి రాష్ట్ర నాయ కులు దిలీప చార్య, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్ ఎన్ సుధాకర్ రావు, యూని యన్ బ్యాంక్ డీజీఎం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్‌లో అసభ్యకర పోస్టింగులు

- ఘర్షణలో విద్యార్థి మృతి

రాజేంద్రనగర్, జనవరి 19 (జనం సాక్షి) : గండిపేట మండలం పుప్పాలగూడలోని అల్కాపూర్ లో అనువర్-ఉల్-ఖురాన్ మదర్సాలో ఫేస్‌బుక్‌లో అసభ్యకర పోస్టింగ్ ఘర్షణకు దారి తీసింది. ఈ గొడవలో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఉపాధ్యాయుడు మహమ్మద్ నజీముల్ హక్ ఫిర్యాదు ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన 7 మంది విద్యార్థులు అరబిక్ విద్య కోసం మణికొండ అల్కాపూర్ లోని మదర్స్ లో వచ్చారు. ఈ నెల 18 న మదర్సా విద్యార్థి మొహమ్మద్ సిరాజ్ అతని తండ్రి మహమ్మద్ ముస్తాక్, కొంత మంది విద్యార్థులు కలిసి హిందీ పాటతో క్లిక్ చేసిన ఫోటోను తన ఫేస్‌బుక్ పేజీలో స్టేటస్‌గా పోస్ట్ చేసాడు. ఫోటోలో ఉన్న విద్యార్థి మహమ్మద్ రకీమ్ (17) ఏళ్లు మహ్మద్ సిరాజ్‌ను అసభ్యకరమైన అర్థంతో కూడిన పాటతో ఫోటోను ఎందుకు పోస్ట్ చేసారని అడిగాడు. దీంతో వారి వద్ద తీవ్ర వాగ్వివాదం చెలరేగింది. సిరాజ్ తన మణికట్టుతో రకీమ్‌ను కొట్టి, దాడి చేయడంతో రకీమ్ మెడ, ముఖంపై గాయాలై కిందపడిపోయాడు. వెంటనే గోల్కొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ మృతి చెందినట్లు ప్రకటించారు.

ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- దస్తావేజు లేఖరులకు లైసెన్సులు జారీ చేయండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి డాక్యుమెంట్ రైటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, దస్తావేజు లేఖరులకు లైసెన్సులు జారీ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు తేల్ల శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి రవీందర్‌రెడ్డి వినతిపత్రం అందించారు. ధరణి లోపాల వల్ల ఎంతో మంది రైతులు చనిపోయారని, పంచాయతీ, మున్సిపల్ చట్టంలో చేసిన మార్పుల వల్ల రియల్ ఎస్టేట్ రంగం, ఆస్తుల కొనుగోలు అమ్మకం దారులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయంపై సమీక్ష నిర్వహించి తగిన మార్పులు చేయగలరని విన్నవించారు. ధరణిని అవసరమైన సర్దుబాట్లు చేస్తూ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు లింక్ చేసి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు కూడా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలోనే చేయడం వల్ల రిజిస్ట్రేషన్ శాఖలోని సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చని తెలిపారు. దస్తావేజు లేఖరులకు లైసెన్సులు జారీ చేస్తే రాష్ట్రంలో ఏ విధమైన భారం పడకుండా వేలమందికి ఉపాధి కల్పించాలని వినతిపత్రంలో కోరారు. రెవెన్యూ సిబ్బంది ఏ విధమైన ఆటంకాలు లేకుండా వారి సామర్థ్యంతో సేవలను, ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి అందించేందుకు వీలవుతుందని తెలిపారు. దీంతో దస్తావేజు లేఖరులు బాధ్యాతాయుతంగా వ్యవహరిస్తారని, ఎవరికి వారు తప్పుచేస్తే పనిష్‌మెంట్‌కు గురికావొస్తుందనే భయంతో వ్యవహరిస్తారని తెలిపారు. దస్తావేజు లేఖరులు బాధ్యాతాయుతంగా వారి బాధ్యత వారు గుర్తెరిగి నిర్వహించడం వల్ల దస్తావేజుల్లో నాణ్యత పెరిగి ఆస్తితగాదాలు తగ్గుతాయని వివరించారు. అలాగే ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడకుండా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఖజానా నుంచి ఏవిధమైన ఆర్థిక కేటాయింపులు లేకుండా వేల మందికి జీవనాధారం చూపినట్లవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రద్దీకనుగుణంగా మరిన్ని బస్సులు

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మహాలక్ష్మీ మహిళల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకంపై సమీక్ష

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : రద్దీకనుగుణంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని మెరుగు పరిచేందుకు మరిన్ని బస్సులను అందుబాటులోకి తేవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. 'మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్య' పథకం అమలు తీరుపై హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో పథకం అమలవుతున్న తీరును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఉన్నతాధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ. .ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా.. ప్రశాంత వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీంను విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. సంక్రాంతి పర్వదినంలోనూ మహాలక్ష్మి స్కీంను అమలు చేస్తూ.. క్షేమంగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారని కొనియాడారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా త్వరలో మరిన్ని కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తరపున సహాయసహకారాలు సంస్థకు ఉంటాయని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు చేయడం వెనుక క్షేత్రస్థాయి సిబ్బంది డ్రైవర్, కండక్టర్ల కృషి ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా మంత్రి గారికి దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని ఆయనను కోరారు. సిబ్బంది పెండింగ్ సమస్యల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి.. త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, టిఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సేవలు భేష్

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) : విపత్తులు సంభవించినప్పుడు , ప్రజల ప్రాణాలను కాపాడటంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ 10వ బెటాలియన్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో శుక్రవారం మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని ఆవరణలో కూలిపోయిన కట్టడాల నుండి ప్రజలను రక్షించడంపై నిర్వహించిన మాదిరి డ్రిల్ కు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జనవరి 19 న జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవిర్భవించిన రోజు సందర్భంగా ముందుగా ఆయన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థకు అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ మాట్లాడుతూ విపత్తులు సంభవించినప్పుడు వారిని కాపాడటం ద్వారా ప్రజలలో ఆత్మవిశ్వాసం నెలకొల్పేందుకు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఇలాంటి మాదిరి డ్రిల్ ను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తారని తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ డిప్యూటీ కమాండర్ దామోదర్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడారు. డిఆర్డి ఓ యాదయ్య, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ కేవివి రవికుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ఇతర ప్రభుత్వ భూముల్లో హైకోర్టు నిర్మించాలి

హైదరాబాద్, జనవరి 19 (జనంసాక్షి) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ హార్టీకల్చర్ విశ్వవిద్యాలయానికి చెందిన వంద ఎకరాల భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 55 జీవోను గత నెల 23న జారీ చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని, వ్యవసాయ విశ్వవిద్యాలయ భూముల్లో కాకుండా ఇతర ప్రభుత్వ భూముల్లో హైకోర్టును నిర్మించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది. ప్రభుత్వ కేటాయించిన ఈ భూమిలో వ్యవసాయం దాని అనుబంధ రంగాలైన పశు సంవర్ధన, ఉద్యానవన, పట్టుపరిశ్రమ తదితరాలపై పరిశోధనలతో పాటు, "బయో డైవర్సిటీ ప్లాంటేషన్" కొనసాగుతున్నది. ఈ విశ్వవిద్యాలయ భూములను హైకోర్టు నిర్మాణం కోసం తీసుకోవడం సరైందికాదు. గతంలో ఉస్మానియా యూనివర్సిటీకి కేటాయించిన భూములు కూడా ఇతర సంస్థలకు కేటాయించడంతో లక్ష్యం దెబ్బతిన్నది. దీనివల్ల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. హైదరాబాదు చుట్టు ప్రక్కల వివిధ రకాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిని కొంతమంది ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా సర్వే చేయించి హైకోర్టుకు అవసరమైన భూమిని హైదరాబాదు చుట్టు ప్రక్కల కేటాయించాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) కోరుతున్నది.

ఖమ్మంలో 25 నుంచి రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

ఖమ్మం, డిసెంబర్ 19 (జనంసాక్షి) : క్రికెట్ క్రీడా విభాగంలోని బాలుర విభాగంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్ పేరుతో క్రికెట్ పోటీలు ఈనెల 25 నుంచి జనవరి 31 వరకు ఖమ్మంలో ప్రారంభం కానుందని క్రికెట్ కోచ్ మతీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆయా మండలాల్లోని క్రీడాకారులు ఈ టోర్నమెంట్స్‌లో హాజరుకానున్నారని తెలిపారు. 25న క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రారంభం కానుందని, ఆసక్తిగల క్రీడాకారులు 9346624241కు సంప్రదించగలరని సూచించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనదల్చే క్రీడాకారులు తమ వెంట గ్రేస్ బాల్, ఎవరి కిట్ వారే వెంట తెచ్చుకోవాలని, వైట్ డ్రెస్ తో రావాలని కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana